Truth of News

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మహ్మద్ షఫీ అహ్మద్

IRS PUBLICATIONS irspublications12@gmail.com

గురువారం, 08 ఆగస్టు 2024 | విజయవాడ | సంపుటి 1 | సంచిక 61 | పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

# వినేశ్ ఫోగత్‌పై అనర్హత

**100 గ్రాములు అదనంగా ఉన్నట్లు గుర్తింపు**

**నువ్వెప్పుడూ ఛాంపియన్‌వే**

**ఓదారుస్తూ ప్రధాని మోడీ ప్రకటన**

పిటి ఉషతో కారణాలపై ఆరా

వినేశ్‌కు పిటి ఉష పరామర్శ

దేశమంతా అండగా ఉందని వెల్లడి

అంతర్జాతీయ సమాజం దృష్టికి సమస్య

పార్లమెంటులో ప్రకటన చేసిన మాండవీయ

న్యూఢిల్లీ,ఆగస్ట్7(సూర్య వాస్తవం): పారిస్ ఒలింపిక్స్ రెజ్లింగ్ ఫైనల్‌కు చేరిన వినేశ్ ఫొగాట్ పతకం సాధిస్తుందని ఆశతో ఎదురుచూస్తున్న భారత అభిమానులకు షాక్ తగిలింది. 50 కేజీల విభాగంలో ఫైనల్‌లో వినేశ్ తలప డాల్సి ఉంది. ఈ క్రమంలో ఆమె బరువును చూసిన

మిగతా 2లో..



## నేడు బంగ్లాలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటు

**నోబెల్ గ్రహీత యూనస్ ఆధ్వర్యంలో ఏర్పాటు**

**ప్రధానిగా బాధ్యతలు చేపట్టే అవకాశం**

**బంగ్లాలో ఆగని హింసాకాండ**

**వేటాడివెంటాడి చంపుతున్న హసీనా వ్యతిరేకులు**

**ఊచకోతకు గురైన 29మంది మృతదేహాల గుర్తింపు**

**20మంది అవామీ లీగ్ నేతలుగా గుర్తింపు**

ఢాకా,ఆగస్ట్7(సూర్య వాస్తవం): తీవ్ర రాజకీయ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న బంగ్లాదేశ్‌లో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటుకు సిద్ధమైంది. నోబెల్ గ్రహీత మహమ్మద్ యూనస్ నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వం కొలువుదీరనున్నట్లు ఆర్మీ చీఫ్ జనరల్ వకార్ ఉజ్ జమాన్ వెల్లడించారు.

మిగతా 2లో..



# ట్రంప్ హత్యకు భారీ కుట్ర

**పాక్ జాతీయుడిని అరెస్ట్‌చేసిన అమెరికా**

వాషింగ్టన్,ఆగస్ట్7(సూర్య వాస్తవం): ఇరాన్‌తో లింకులు ఉన్న పాకిస్థానీ జాతీయుడిని .. అమెరికా అరెస్టు చేసింది. అమెరికా రాజకీయవేత్తలను హత్య చేసేందుకు ఆ పాక్ వ్యక్తి ప్లాన్ వేసినట్లు న్యూయార్క్ ఫెడరల్ కోర్టు పేర్కొన్నది. రిపబ్లికన్



అధ్యక్ష అభ్యర్థి డోనాల్డ్ ట్రంప్‌ను హత్య చేసేందుకు అతను ప్లాన్ వేసినట్లు అనుమానిస్తున్నారు. పాక్‌కు చెందిన అసిఫ్ రాజా మెర్చంట్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతనిపై అభియోగాలు నమోదు అయినట్లు అమెరికా అటార్నీ జనరల్ మెర్రిక్ గార్లాండ్ తెలిపారు. జనరల్ ఖాసిమ్ సోలేమాని హత్య తర్వాత అమెరికా ప్రభుత్వాధికారులపై ఇరాన్ టార్గెట్ చేసినట్లు తెలుస్తోందన్నారు . పాకిస్థాన్ జాతీయుడైన అసిఫ్ రాజా.. కిరాయి హత్యలకు పాల్పడేందుకు సిద్ధమైనట్లు ఎఫ్‌బీఐ చీఫ్ క్రిస్టోఫర్ వ్రే తెలిపారు.అసిఫ్ రాజాకు ఇద్దరు భార్యలు ఉన్నారు. ఒకరు పాకిస్థాన్‌లో, మరొకరు ఇరాన్‌లో ఉన్నారు. రెండు దేశాల్లోనూ అతనికి పిల్లలు కూడా ఉన్నారు. అసిఫ్ వేసిన ప్రణాళికలు స్పై థ్రిల్లర్‌ను తలపిస్తున్నట్లు కోర్టు తన తీర్పులో పేర్కొన్నది. డాక్యుమెంట్లను దొంగలించడం, యూఎస్బీ డ్రైవర్లను చోరీ చేయడం, నిరసనలు చేపట్టడం, ప్రభుత్వ అధికారులను చంపడం లాంటి ఎ÷-లాన్ వేశారు. అన్ని ప్రణాళికలకు కోడ్‌లు ఉన్నట్లు కోర్టు తెలిపింది. ఇటీవల పెన్సిల్వేనియాలో ట్రంప్‌పై జరిగిన హత్యాయత్నానికి అసిఫ్‌తో లింకు లేదు. కానీ ఆ తరహా అటాక్‌లక ఎ÷-లాన్ వేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అండర్‌కవర్ ఎఫ్‌బీఐ ఏజెంట్ల ద్వారా హత్యలకు ఎ÷-లాన్ వేసినట్లు న్యూయార్క్ ఎఫ్‌బీఐ ఫీల్డ్ ఆఫీస్ అసిస్టెంట్ డైరెక్టర్ క్రిస్టీ కర్టిస్ తెలిపారు.

# చేనేతకు అని విధాలుగా అండగా ఉంటా

**జిఎస్టీ రద్దు కోసం కేంద్రంతో పోరాడుతా**

**బిసిలకు 33శాతం రిజర్వేషన్లకు అసెంబ్లీలో తీర్మానిస్తా**

**చేనేత సభలో చంద్రబాబు ప్రకటన**

**స్టాళ్లను సందర్శించి.. భువనేశ్వరికోసం రెండు చీరల కొనుగోలు**

**చేనేతకు బ్రాండ్ అంబాసిడర్‌గా ఉంటా**

**యువత కూడా చేనేత వస్త్రాలు ధరిస్తే మంచిది**

**చేనేతకు జీవం పోయాల్సిన బాధ్యత అందరిదీ**

**డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ ప్రకటన**



విజయవాడ,ఆగస్ట్7(సూర్య వాస్తవం): చేనేత కార్మికులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఏపీ సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు. చేనేతకారులకు ఇచ్చిన అన్ని పథకాలనూ వైకాపా సర్కారు రద్దు చేసిందని మండిపడ్డారు. కార్మికుల ఆదాయం పెరిగేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. విజయవాడలో జాతీయ చేనేత దినోత్సవంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. స్టాళ్లలో ఉత్పత్తులు పరిశీలించి చేనేత కార్మికులతో మాట్లాడారు. ఈ సందర్భంగా తన సతీమణి భువనేశ్వరికి రెండు చీరలు కొనుగోలు చేశారు. చట్టసభల్లో వెనుకబడిన వర్గాలకు 33శాతం రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో తీర్మానం చేస్తామని ప్రకటించారు. ఇది పార్లమెంటులో చట్టరూపం దాల్చేలా పోరాటం చేస్తామన్నారు. వెనకబడిన వర్గాల్లో అనేక కులాలు ఉన్నాయని, వారి అభ్యున్నతికి కృషి చేస్తానని అన్నారు. నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు న్యాయం చేస్తాం. తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు, స్పీకర్ పదవులను బీసీలకే ఇచ్చాం. మంత్రివర్గంలోనూ అగ్రస్థానం కల్పించిన పార్టీ మాది. బీసీలు.. ఆది నుంచీ పార్టీకి

మిగతా 3లో..

## కక్షసాధింపు రాజకీయాలు పనికిరావు

**వైసిపి లాగా మనమూ చేయవద్దు**

**ఏదైనా చట్టపరంగానే ముందుకు వెళదాం**

**బాధితుల్లో తానూ ఉన్నానని గుర్తించండి**

**కేబినేట్‌లో మంత్రులకు సిఎం చంద్రబాబు సూచన**

అమరావతి,ఆగస్ట్7(సూర్య వాస్తవం):. గత ప్రభుత్వంలో వైసీపీ నేతలు చేసినట్లు చేయవద్దని పదే పదే చెప్తున్నాని.. వీలైనంత లో ప్రొఫైల్‌లో ఉండి ప్రజలకు అందుబాటులో ఉండాలని సిఎం చంద్ర బాబు నాయుడు మంత్రులకు సూచించారు. వైసీపీ చేసిన అరాచకాలపై కోపం

మిగతా 2లో..



## ప్రకాశం బ్యారేజీకి భారీగా వరదనీరు

**70 గేట్లు ఎత్తి నీటిని విడుదలచేసిన అధికారులు**

**కృష్ణమ్మ పరవళ్లు చూసి ఉప్పొంగిపోయిన సిఎం**

**ప్రజలతో కలసి బ్యారేజీ వద్ద సెల్ఫీలు దిగిన బాబు**

విజయవాడ,ఆగస్ట్7(సూర్య వాస్తవం): ప్రకాశం బ్యారేజీ వద్ద కృష్ణమ్మ పరవళ్లు చూసిన సిఎం చంద్రబాబు పలుకించి పోయారు. ఎన్నాళ్లకెన్నాళ్లకు మళ్లీ జలకళ వచ్చిందంటూ పొంగిపోయారు. కాసేపు అక్కడే ఆగి ఆ దృశ్యాలను చూస్తూ ఉండిపోయారు. విజయవాడలో చేనేత దినోత్సవ వేడుకలు ముగించుకుని ఉండవల్లి వెళ్తూ ప్రకాశం బ్యారేజీపై కాన్వాయ్ ఆపి సీఎం చంద్రబాబు నాయుడు కిందకు దిగారు. బ్యారేజీ వద్ద కృష్ణమ్మ పరవళ్లను ఆసక్తిగా తిలకించారు. వరద ప్రవాహాన్ని చూసేందుకు బ్యారేజీ వద్దకు వచ్చిన సందర్శకులను దగ్గరకు పిలిచి మరీ చంద్రబాబు మాట్లాడారు. సందర్శకులతో చంద్రబాబు సెల్ఫీలు దిగారు. కృష్ణమ్మ జలకళ ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

మిగతా 3లో..

# బీమాపాలసీలపై గతంలోనూ పన్నులు

**దీనిపై అనవసర రాద్ధాంతం తగదన్ననిర్మలమ్మ**

**ఫైనాన్స్ బిల్లుకు లోక్‌సభలో ఆమోదం**

న్యూఢిల్లీ,ఆగస్ట్7(సూర్య వాస్తవం): జీవిత, ఆరోగ్య బీమా పాలసీ ప్రీమియంలపై జీఎస్టీని రద్దు చేయాలంటూ డిమాండ్లు ఊపందుకున్న వేళ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పందించారు. ఈ అంశంపై కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆమెకు తొలుత లేఖ రాయగా.. తాజాగా ఇండియా కూటమి సభ్యులు లోక్‌సభ వేదికగా జీఎస్టీ తొలగించాలంటూ డిమాండ్ చేశారు. ఈ క్రమంలో

మిగతా 2లో..

## నేడే టిడిపి పోలిట్‌బ్యూరో సమావేశం

అమరావతి,ఆగస్ట్7(సూర్య వాస్తవం): ఏపీ సీఎం, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన గురువారం పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ పోలిట్బ్యూరో సమావేశం కానుంది. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ తరవాత ఇదే తొలి పోలిట్ బ్యూరో సమావేశం కావడం విశేషం. ఉదయం 11 గంటలకు జరగనున్న టీడీపీ పొలిట్ బ్యూరో సమావేశానికి ఆయన అధ్యక్షత వహించనున్నారు. కాగా సమావేశంలో ఆరు అంశాలు

మిగతా 2లో..

**ఎపిలో మూడు నెలలపాటు రిజిస్ట్రేషన్లు**

# నిలిపివేత

**క్యూఆర్ కోడ్‌తో కూడిన పాస్‌పుస్తకాలు పంపిణీ**

త్వరలోనే గ్రామాలవారీగా రెవెన్యూ సదస్సులు

భూముల రీ- సర్వే ప్రక్రియను పక్కనపెట్టాలని నిర్ణయం

జగన్ బొమ్మ, పేరు ఉన్న సర్వేరాళ్ల తొలగింపు

స్థానిక ఎన్నికల్లో ముగ్గురు పిల్లలు ఉన్న నిబంధనకు చెల్లు

మావోయిస్టులపై మరో ఏడాది నిషేధం విధింపు

అక్టోబర్‌నుంచి కొత్త మద్యంవిధానం.. అన్ని బ్రాండ్లకు అనుమతి

మత్స్యకారులకు విఘాతం కలిగించే 217 జీవో తొలగింపు

సున్నిపెంటలో 280 ఎకరాలు తిరిగి జలవనరులశాఖకు బదలాయింపు

వైద్య కళాశాల్లో అదనంగా మరో 380 పోస్టులు భర్తీ

ఎపి కేబినేట్ కీలక నిర్ణయాలు.. వెల్లడించిన మంత్రి పార్థసారథి

అమరావతి,ఆగస్ట్7(సూర్య వాస్తవం): రెవెన్యూశాఖలో మూడు నెలల పాటు రిజిస్ట్రేషన్లు నిలిపివేస్తామని, క్యూఆర్ కోడ్‌తో కూడిన పాస్‌పుస్తకాలు ఇవ్వాలని నిర్ణయించినట్లు మంత్రి పార్థసారథి వెల్లడించారు. రాష్ట్రంలో అక్టోబర్ 1 నుంచి నూతన మద్యం విధానం అమలు చేస్తామన్నారు. తక్కువ ధరకే నాణ్యమైన మద్యాన్ని అందిస్తామని తెలిపారు. జగన్ బొమ్మ, పేరు ఉన్న సర్వేరాళ్లను ఏం చేయాలనే అంశంపై చర్చించినట్లు తెలిపారు. దేశంలో ఫెర్టిలిటీ రేటు తగ్గుతోందని.. ఏపీలోనూ సంతానోత్పత్తి రేటు తగ్గుదల అంశంపై చర్చ జరిగిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశం ముగిసింది. ఈ భేటీలో పలు కీలక అంశాలపై

మిగతా 2లో..



## వైఎస్ జగన్ అక్రమాస్తుల కేసు విచారణ

నవంబర్ 11కు వాయిదా వేసిన సుప్రీం

న్యూఢిల్లీ,ఆగస్ట్7(సూర్య వాస్తవం): మాజీ సీఎం వైఎస్ జగన్ అక్రమాస్తుల కేసు విచారణ నవంబర్ 11కు వాయిదా పడింది. జగన్ అక్రమాస్తుల కేసులపై గతంలో ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు వేసిన పిటిషన్‌పై బుధవారం

మిగతా 2లో..



## జగన్‌కు భద్రత కుదింపుపై హైకోర్టులో విచారణ

బుల్లెట్‌ప్రూఫ్ వాహనం రీప్లేస్ చేస్తామన్న ప్రభుత్వం

తదుపరి విచారణ మూడు వారాలకు వాయిదా

అమరావతి,ఆగస్ట్7(సూర్య వాస్తవం): తనకు భద్రతను పునరుద్ధరించాలని కోరుతూ మాజీ సీఎం జగన్ వేసిన పిటిషన్‌పై ఏపీ హైకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా జగన్‌కు ఉన్న బుల్లెట్ ప్రూఫ్ వాహనం రీప్లేస్ చేస్తామని

మిగతా 2లో..

# దేశంలో ఆందోళన కలిగిస్తున్న కల్తీపాలు

యూపి, కేరళ, తమిళనాట అత్యధికంగా కల్తీ

పార్లమెంటుకు వెల్లడించిన నివేదిక



న్యూఢిల్లీ,ఆగస్ట్7(సూర్య వాస్తవం): దేశంలో కల్తీ పాల వ్యాపారం జోరుగా సాగుతున్నది. ఉత్తరాది నుంచి దక్షిణాది రాష్ట్రాల వరకు పలు రాష్ట్రాల్లో కల్తీ పాల వ్యాపారం యథేచ్ఛగా నడుస్తున్నది. గత మూడేళ్లలో ఉత్తరప్రదేశ్, కేరళ, తమిళనాడుల్లో కల్తీ పాల విక్రయాలపై అత్యధిక కేసులు నమోదయ్యాయి. ప్రస్తుతం ఇంకా దేశంలో కల్తీ పాల వ్యాపారం కొనసాగుతూనే ఉందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ మంత్రిత్వశాఖ పార్లమెంట్‌లో ఓ ప్రశ్నకు

మిగతా 2లో..

# వైసీపీ పార్టీకి భారీషాక్

**పిఠాపురం మాజీ ఎమ్మెల్యే దొరబాబు రాజీనామా**

**నియోజకవర్గ అభివృద్ధి కోసమేనని ప్రకటన**

కాకినాడ,ఆగస్ట్7(సూర్య వాస్తవం): పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు వైసీపీ పార్టీకి భారీ షాక్ ఇచ్చారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. వైసీపీలో తగిన ప్రాధాన్యత సరైన గుర్తింపు లేకపోవడం వల్లే

మిగతా 2లో..



## నేడే టిడిపి పోలిట్‌బ్యూరో సమావేశం

మొదటిపేజీ తరువాయి..

అజెండాగా ఉన్నాయి. నామినేటెడ్ పదవులు, శ్వేత పత్రాలు, సంస్థాగత వ్యవహారాలపై చర్చించనున్నారు. తెలంగాణా టీడీపీ అధ్యక్షుడి ఎంపికపై కూడా పొలిట్ బ్యూరోలో నేతలతో పార్టీ అధినేత చర్చించనున్నట్టు తెలుస్తోంది. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి నిధుల కేటాయింపుపై కేంద్రానికి కృతజ్ఞతలు తెలుపుతూ తీర్మానం చేయనున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇదే తొలి పొలిట్ బ్యూరో సమావేశం.

# దేశంలో ఆందోళన కలిగిస్తున్న కల్తీపాలు

మొదటిపేజీ తరువాయి..

సమాధానంగా చెప్పింది. గడిచిన మూడేళ్లలో యూపీ, కేరళ, తమిళనాడులో ఎక్కువగా కల్తీ పాల విక్రయం కేసులు నమోదైనట్లు పేర్కొంది. 2023-24లో యూపీలో 16వేలకుపైగా నమూనాలను పరిశీలించగా నమూనాలు పాజిటివ్‌గా వచ్చాయి. ఆయా నమూనాలు ప్రమాణాలకు అనుగుణంగా లేవు. తమిళనాడులో 2,200పైగా కేసులు నమోదయ్యాయి. ఇక కేరళలో 1,300 కేసులు రికార్డయ్యాయి. 2022-23, 2021-22 సంవత్సరాల్లోనూ ఈ మూడు రాష్ట్రాల్లోనే అత్యధికంగా కల్తీ పాల కేసులు నమోదయ్యాయి. వీటితో పాటు బిహార్, హర్యానా, మహారాష్ట్ర, రాజస్థాన్, పంజాబ్, మధ్యప్రదేశ్‌లోనూ కల్తీ పాలకు సంబంధించిన కేసులు నమోదవుతున్నాయి. దేశంలోని ఐదు రాష్ట్రాలు మాత్రమే 52 శాతం పాలను ఉత్పత్తి చేస్తున్నాయి. నాబార్డ్ డేటా ప్రకారం.. ఆ రాష్ట్రాల జాబితాలో రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, గుజరాత్, ఆంధ్రప్రదేశ్ ఉన్నాయి. పాల ఉత్పత్తిలో రాజస్థాన్ దేశంలోని ముందువరుసలో ఉన్నది. ఇక్కడ పశుపోషణ ఎక్కువగా ఉండడంతో పాల ఉత్పత్తి సైతం ఎక్కువగా జరుగుతున్నది. 2023 సంవత్సరానికి సంబంధించిన నాబార్డ్ డేటా ప్రకారం.. దేశంలో ఉత్పత్తి అయ్యే మొత్తం పాలలో 15.05శాతం రాజస్థాన్ ఉత్పత్తి చేస్తుంది. ఈ జాబితాలో ఉత్తరప్రదేశ్ రెండో స్థానంలో ఉన్నది. యూపీలో 14.93 శాతం పాల ఉత్పత్తి జరుగుతున్నది. 8.06 శాతం పాల ఉత్పత్తిలో మధ్యప్రదేశ్ మూడో స్థానంలో ఉంది. ఆ తర్వాత గుజరాత్, ఏపీ నాలుగు, ఐదో స్థానాల్లో నిలిచాయి.

## వైసీపీ పార్టీకి భారీషాక్

మొదటిపేజీ తరువాయి..

పార్టీని వీడుతున్నట్లు దొరబాబు తెలిపారు. రాజకీయ స్వలాభం కోసం కాదని, పిఠాపురం నియోజకవర్గ అభివృద్ధే తన లక్ష్యమని చెప్పుకొచ్చారు. ఎలాంటి పదవులు ఆశించడం లేదని, ప్రజలకు మంచి జరగాలన్నదే తన కోరిక అని స్పష్టం చేశారు. గత కొద్ది రోజులుగా ఆయన పార్టీ వీడుతున్నట్లు వార్తలు వచ్చాయి. కొంత మంది వాటిని కొట్టిపారేయగా మరికొంతమంది నిజమే అంటూ నియోజకవర్గంలో చర్చించుకున్నారు. అయితే తాజాగా పెండెం దొరబాబు ప్రకటనతో ఉత్కంఠకు తెరదించినట్లయ్యింది. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిలోని ఏదో ఒక పార్టీలో తాను చేరుతానని మాజీ ఎమ్మెల్యే దొరబాబు స్పష్టం చేశారు. అన్నీ పార్టీల నుంచి ఆహ్వానాలు ఉన్నాయని, అనుచరులతో చర్చించిన తర్వాతే భవిష్యత్తు నిర్ణయం ప్రకటిస్తానని చెప్పారు. పిఠాపురం నియోజకవర్గ ప్రజలతో 25ఏళ్లుగా మమేకమై ఉన్నట్లు ఆయన చెప్పుకొచ్చారు. తన వెంట ఇప్పటివరకూ నడిచిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. తనకు వెన్నుపోటు రాజకీయాలు తెలియవని చెప్పారు. పిఠాపురంలోనే ఉండి ప్రజలకు సేవ చేస్తానని చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి జగన్‌తో తనకు ఎలాంటి ఇబ్బందులు లేవని వెల్లడించారు. ఇటీవల జరిగిన ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ఘోర ఓటమి తర్వాత ముఖ్య నేతలు ఒక్కొక్కరుగా ఆ పార్టీని వీడుతున్నారు. ఇప్పటికే ముగ్గురు మాజీ ఎమ్మెల్యేలు పార్టీని వీడగా ఇప్పుడు ఆ లిస్టులో పెండెం దొరబాబు చేరారు. 2024ఎన్నికల్లో తనకు కాదని పిఠాపురం నియోజకవర్గం సీటు వంగా గీతకు ఇవ్వడంపై ఆయన అసంతృప్తిగా ఉన్నారు. వంగా గీతపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ 70వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందిన విషయం తెలిసిందే. అయితే పార్టీలో తనకు సరైన గుర్తింపు లేకపోవడంతోనే వైసీపీకి రాజీనామా చేసినట్లు దొరబాబు వెల్లడించారు. మరో వైసీపీ ముఖ్య నేత మాజీ మంత్రి శిద్దా రాఘవరావు ఇప్పటికే వైసీపీకి రాజీనామా చేశారు. చంద్రబాబు నేతృత్వంలోని టీడీపీలో ఆయన చేరే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. 2014లో టీడీపీ తరఫున పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచిన శిద్దా రాఘవరావు మంత్రి పదవి కూడా దక్కించుకున్నారు. తర్వాత 2019లో ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. అనంతరం వైసీపీలో చేరి 2024ఎన్నికల్లో ఎమ్మెల్యే సీటు ఆశించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ ఆయనకు మె?ండి చేయి చూపించడంతో ఇటీవల రాజీనామా చేశారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మద్దాలి గిరి, పొన్నూరు మాజీ ఎమ్మెల్యే కిలారి రోశయ్య సైతం ఇటీవల వైసీపీకి గుడ్ బై చెప్పారు. 2019లో ఎమ్మెల్యేగా గెలిచిన మద్దాలి గిరి వైసీపీకి మద్దతు తెలిపారు. 2014 ఎన్నికల్లో జగన్ ఆయనకు ఎమ్మెల్యే సీటు కేటాయించలేదు. మనస్తాపం చెంది పార్టీని వీడారు. పొన్నూరు మాజీ ఎమ్మెల్యే కిలారి రోశయ్య సైతం ఈ మధ్యనే ఫ్యాన్ పార్టీకి రాజీనామా చేశారు. రోశయ్య ఇటీవల గుంటూరు లోక్‌సభ స్థానానికి పోటీ చేసి ఓడిపోయారు. కూటమి భారీ సీట్లు గెలుచుకోవడంతో ఆయన కూడా కూటమి వైపు చూస్తున్నట్లు తెలుస్తోంది.

## కక్షసాధింపు రాజకీయాలు పనికిరావు

మొదటిపేజీ తరువాయి..

కసి ఉన్నా చట్టపరంగానే వెళదామని చెప్పారు. చేయని తప్పుకు అక్రమ కేసుల్లో అరెస్ట్ అయి జైలుకెళ్లిన బాధితుల్లో తానూ ఉన్నానని గుర్తించాలన్నారు. ఏపీ ఎన్నికల్లో జరిగింది నిశబ్ద విప్లవమైతే ...బంగ్లాదేశ్‌లో వైలెంట్ విప్లవం చూశామన్నారు. మనది ప్రజాస్వామ్య దేశం కాబట్టి ఓటు రూపంలో ప్రజలు తీర్పు ఇచ్చారన్నారు. బంగ్లాదేశ్‌లో ప్రజా తిరుగుబాటు ఫలితం చూశామన్నారు. నియోజకవర్గాల అభివృద్ధిపై నిర్ణయాలు తీసుకునేటప్పుడు ప్రజల మధ్యే చర్చ పెట్టి, వారి అభిప్రాయాలకు తగ్గట్టు నిర్ణయాలు తీసుకోవాలని కేబినెట్ సమావేశం అనంతరం మంత్రులకు సీఎం చంద్రబాబు నాయుడు సూచనలు చేశారు.ఏపీ మంత్రి వర్గ సమావేశం ముగిసిన అనంతరం రాజకీయ అంశాలపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. మద్యం తయారీకి 16 శాతం ఖర్చు అవుతుంటే, 84 శాతం ఆదాయం తమ జేబుల్లోకి వచ్చేలా అమ్మకాలు జరిపారని మండిపడ్డారు. ఆదాయం ప్రభుత్వానికి రాకుండా వైసీపీ నేతలు దోచేశారన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని కూడా పణంగా పెట్టి నాసిరకం బ్రాండ్లు తెచ్చారన్నారు. 2014 - 2019 మధ్య అన్ని బ్రాండ్ల్ అందుబాటులో ఉంచామన్నారు. నేతల జేబులు నింపుకునేందుకే ఎక్కడా డిజిటల్ పేమెంట్లు చేయలేదన్నారు. రాష్ట్రంలో అక్టోబర్1 నాటికి ఉత్తమమైన మద్యం విధానం అందుబాటులోకి తీసుకొద్దామని సీఎం అన్నారు. ఈలోపు యూపీ, తెలంగాణ, కర్ణాటక, , రాజస్థాన్, కేరళ తదితర రాష్ట్రాల్లో మద్యం విధానాలు అధ్యయనం చేసి ఉత్తమమైనది రూపొందించాలని.. ఇందుకు మంత్రివర్గ ఉపసంఘం కూడా ఏర్పాటు చేద్దామని అన్నారు. రీ సర్వే వివాదాలు మూడు నెలల్లో పరిష్కరించేందుకు గ్రామసభలు నిర్వహిద్దామన్నారు. రీ సర్వేకు సంబంధించి ఇతర రాష్ట్రాల్లో అమల్లో ఉన్న వాటిని కూడా అధ్యయనం చేయాలని మంత్రులకు సూచించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదుల్లో అత్యధికంగా రెవెన్యూ సంబంధించినవే ఉన్నాయన్నారు. భూముల రీ సర్వే పేరుతో గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను అస్తవ్యస్తం చేసిందని విమర్శించారు. సర్వే రాళ్లపై పేర్లు, బొమ్మలు తుడిచేసి ప్రభుత్వ అవసరాలకు వినియోగిద్దామన్నారు. నదుల అనుసంధానం, సాగు తాగుకి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేద్దామన్నారు. నీటిని సద్వినియోగం చేసుకుని చెరువులు నింపుకునేలా మంచి ప్రణాళికలు రూపొందిద్దామని చెప్పారు. రానున్న రోజుల్లో కరవు వచ్చినా ఎలాంటి ఇబ్బందులు లేకుండా నీటి వినియోగ చర్యలు చేపడతామన్నారు. నదుల అనుసంధానానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని.. ఇందుకనుగుణంగా ప్రజలతో మమేకమవుతూ జలహారతుల కార్యక్రమాలు నిర్వహిద్దామని వెల్లడించారు. అవసరాలకు తగ్గట్టుగా ఉద్యోగుల బదిలీలు చేద్దామన్నారు.



## వినేశ్ ఫోగత్‌పై అనర్హత

మొదటిపేజీ తరువాయి..

నిర్వాహకులు 100 గ్రాములు అదనంగా ఉన్నట్లు గుర్తించారు. దీంతో వినేశ్‌పై అనర్హత వేటు వేస్తూ ఒలింపిక్ కమిటీ, రెజ్లింగ్ కమిటీ నిర్ణయం తీసుకున్నాయి. ఫైనల్ పోరులో పసిడి పతకం సాధిస్తుందన్న ఆశల వేళ ఈ వార్త కోట్లాది మంది భారతీయుల హృదయాలను ముక్కలు చేసింది. ఈ క్రమంలోనే అనర్హతపై ప్రధాని మోదీ స్పందిస్తూ వినేశ్‌ను ఓదార్చారు. వినేశ్.. నువ్వు ఛాంపియన్లకే ఛాంపియన్! నీ ప్రతిభ దేశానికి గర్వకారణం. భారతీయులందరికీ నువ్వు స్ఫూర్తిదాయకం. ఈ రోజు నీకు తగిలిన ఎదురుదెబ్బ ఎంతో బాధించింది. దీన్ని వ్యక్తం చేయడానికి నా దగ్గర మాటల్లేవు. కానీ,ఈ బాధ నుంచి బయటపడి నువ్వు బలంగా తిరిగి రాగలవని నేను నమ్ముతున్నా. సవాళ్లను ఎదిరించడం నీ నైజం. నీకు మేమంతా అండగా ఉన్నాం అని మోదీ భరోసానిచ్చారు. తాజా పరిణామాల వేళ భారత ఒలింపిక్ సంఘం అధ్యక్షురాలు పీటీ ఉషతో ప్రధాని మోదీ ఫోన్‌లో మాట్లాడినట్లు తెలుస్తోంది. వినేశ్‌పై అనర్హతకు దారితీసిన పరిస్థితులపై ఆరా తీసిన ప్రధాని.. దీన్ని సవాల్ చేసేందుకు భారత్‌కు ఉన్న అవకాశాల గురించి అడిగి తెలుసుకున్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. వినేశ్‌కు ఉపయోగపడుతుందనుకుంటే అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ వద్ద భారత్ నిరసనను బలంగా వ్యక్తపర్చాలని పీటీ ఉషకు సూచించినట్లు సమాచారం. . దీనిపై భారత ఒలింపిక్ సంఘం అధ్యక్షురాలు పీటీ ఉష స్పందించారు. ఒలింపిక్ క్రీడాగ్రామంలోని పాలీక్లినిక్‌లో వినేశ్‌ను కలిశాను. భారత ఒలింపిక్ సంఘం, భారత ప్రభుత్వం, దేశం మొత్తం ఆమెకు అండగా ఉందని హామీ ఇచ్చాను. వినేశ్‌కు వైద్యపరంగా, భావోద్వేగపరంగా సాయం అందిస్తున్నాం. అనర్హత వేటు విషయాన్ని రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా.. 'యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్' దృష్టికి తీసుకెళ్లింది. వినేశ్‌ను ఫైనల్స్‌కు సిద్ధం చేసేందుకు ఆమె వైద్య బృందం అవిశ్రాంత ప్రయత్నం చేసింది' అని పీటీ ఉష వెల్లడించారు. ఈ అనర్హత వేటుపై కేంద్ర క్రీడాశాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ లోక్‌సభలో ప్రకటన చేశారు. వందగ్రాముల అధిక బరువు కారణంగా అనర్హతకు గురికావడంతో రెజ్లింగ్ 50 కేజీల విభాగం ఫైనల్ నుంచి వైదొలగాల్సి వచ్చిందని మాండవీయ వెల్లడించారు. ఈ వ్యవహారంపై 'యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్' వద్ద భారత ఒలింపిక్ సంఘం తీవ్ర నిరసన వ్యక్తం చేసినట్లు తెలిపారు. దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని భారత ఒలింపిక్ సంఘం అధ్యక్షురాలు పీటీ ఉషను ప్రధాని మోదీ ఆదేశించిన విషయం తెలిసిందే.

## నేడు బంగ్లాలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటు

మొదటిపేజీ తరువాయి..

గురువారం సాయంత్రం 8 గంటలకు యూనస్ ప్రమాణస్వీకారం ఉంటుందన్నారు. ప్రభుత్వ ఏర్పాటుకు సంబంధించి విలేకరులతో మాట్లాడిన ఆర్మీ చీఫ్ జనరల్ వకార్ ఉజ్ జమాన్.. 15 మందితో ప్రభుత్వ సలహా మండలి ఏర్పాటు కానుందని చెప్పారు. పార్లమెంటును రద్దు చేసి, యూనస్ సారథ్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఉద్యమకారులు చేసిన డిమాండ్ నేపథ్యంలోనే ఈ పరిణామాలు చోటుచేసుకున్నాయి. నోబెల్ శాంతి పురస్కార గ్రహీత మహమ్మద్ యూనస్ 2012 నుంచి 2018 వరకు స్కాట్లాండ్‌లోని గ్లాస్గో కాలెడోనియన్ విశ్వవిద్యాలయానికి కులపతి (ఛాన్సలర్)గా ఉన్నారు. చిట్టగాంగ్ విశ్వవిద్యాలయంలో ఆర్థికశాస్త్ర ఆచార్యునిగా సేవలందించి, బంగ్లాదేశ్‌లోని పేదల అభ్యున్నతి కోసం కృషిచేశారు. చిట్టగాంగ్‌లో 1940లో జన్మించిన ఆయన ఓ సామాజిక కార్యకర్త, బ్యాంకర్, ఆర్థిక వేత్త. మైక్రో÷నాన్స్ బ్యాంక్ ద్వారా లక్షల మంది ప్రజలను పేదరికం నుంచి విముక్తి కలిగించిన ఘనతను సాధించారు. అందుకు 2006లో నోబెల్ శాంతి బహుమతి అందుకున్నారు. అనేక ప్రతిష్ఠాత్మక అవార్డులూ ఆయన్ను వరించాయి. బంగ్లాదేశ్‌లో జరిగిన హింసాకాండలో ఇప్పటికే వందల మంది ప్రాణాలు కోల్పోయారు. ఇంకా కోల్పోతు న్నారు. ఆందోళన కారులు హసీనా అనుచరులను, అక్కడి హిందువులను లక్ష్యంగా చేసుకుని ఊచకోతకు దిగుతున్నారు. ఇది చాలా ఆందోళన కలిగించే విషయం ఈ విషయంలో ప్రముఖ ఆధ్యాత్మకవేత్త జగ్గీవాసుదేవ్ ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మాజీ ప్రధాని షేక్ హసీనా పార్టీ అవామీ లీగ్ నేతలకు మృత్యుపాశమైంది. ఆ నేతలను ఆందోళనకారులు వెంటాడి, వేటాడి ఊచకోత కోశారు. దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఆ అవామీ లీగ్ నేతల మృతదేహాలు లభ్యమవుతుండటమే అందుకు నిదర్శనంగా కనిపిస్తోంది. స్థానిక మీడియా కథనాల ప్రకారం.. బంగ్లాదేశ్ వ్యాప్తంగా 29 మంది మృతదేహాలను గుర్తించారు. అందులో 20 అవామీ లీగ్ నేతలవేనని మీడియా వెల్లడించింది. సాత్ఖిరా ప్రాంతంలో 10 మంది, కొమిల్లాలో 11 మంది దాడుల్లో ప్రాణాలు కోల్పోయారు. అశోక్తలాలో ఒక మూక మాజీ కౌన్సిలర్ ఎండీ షా ఆలం ఇంటికి నిప్పు పెట్టిందని ఒక ప్రత్యక్ష సాక్షి వెల్లడించారు. దాంట్లో ఐదుగురు టీనేజర్లతో పాటు మొత్తం ఆరుగురు సజీవ దహనమయ్యారు. నటోరె ప్రాంతంలో ఒక ఎంపీ ఇంటికి నిప్పుపెట్టారు. ఆ ఇంట్లోని పలు గదులు, బాల్కనీలు, పైభాగంలో తాజాగా మృతదేహాలు లభ్యమయ్యాయి. ఆదివారం నుంచి తీవ్ర ఆగ్రహంతో ఊగిపోయిన ఆందోళనకారులు అవామీ లీగ్‌తో సంబంధాలు ఉన్నవారిపై విరుచుకుపడ్డారు. వెంటాడి మరీ వారిని ఊచకోత కోశారు. సోమవారం కూడా ఈ హింసాకాండ కొనసాగింది. షేక్ హసీనా ప్రధాని పదవికి రాజీనామా చేశారని తెలియగానే.. ఆమె మద్దతుదారులపై దాడులకు పాల్పడ్డారు. ఈ ఘటనల్లో యువ నటుడు శాంతో, దర్శకుడైన అతడి తండ్రిని అతికిరాతకంగా చంపేశారు. నిరసనకారులు వీరిని చుట్టుముట్టి కర్రలతో కొట్టి చంపినట్లు స్థానిక పోలీసులు ధ్రువీకరించారు. ఈ నటుడు గతంలో హసీనా తండ్రి షేక్ ముజిబుర్ రెహమాన్ బయోపిక్‌లో నటించడం గమనార్హం. ఢాకాలోని ప్రముఖ బంగ్లాదేశీ జానపద గాయకుడు రాహుల్ ఆనందో నివాసానికి ఆందోళనకారులు నిప్పు పెట్టారు. నిరసనకారులు దాడి చేయగానే రాహుల్ కుటుంబం అక్కడినుంచి పారిపోవడంతో వారు ప్రాణాలతో బయటపడ్డారు. ప్రస్తుతం వారు రహస్య ప్రాంతంలో తలదాచుకున్నట్లు తెలుస్తోంది. జషోర్ జిల్లాలో అవామీలీగ్ నేతకు చెందిన హోటల్‌కు అల్లరిమూకలు నిప్పుపెట్టిన ఘటనలో 24 మంది సజీవ దహనమయ్యారు. మూడు వారాల ఆందోళనల్లో ఇప్పటివరకు ప్రాణాలు కోల్పోయినవారి సంఖ్య 440కి చేరుకుంది. సోమవారం ఒక్కరోజే 109 మంది మృతి చెందారు. ఇదిలాఉంటే.. రాజకీయ సంక్షోభం తలెత్తిన బంగ్లాదేశ్‌లో తాత్కాలిక ప్రభుత్వానికి మహమ్మద్ యూనస్ నేతృత్వం వహించనున్నారు. ఆయన నోబెల్ శాంతి పురస్కార గ్రహీత. ప్రధానిగా ఉన్న షేక్ హసీనా వైదొలగాల్సి రావడంతో అధ్యక్షుడు మొహమ్మద్ షహబుద్దీన్ మంగళవారం ఉదయం పార్లమెంటును రద్దు చేశారు. తొలుత తాత్కాలిక పరిపాలన యంత్రాంగం ఏర్పాటుకు, తర్వాత కొత్తగా ఎన్నికలు నిర్వహించడానికి మార్గం సుగమం చేశారు. యూనస్‌ను సారథిగా నియమిస్తున్నట్లు మంగళవారం అర్ధరాత్రి సమయంలో ఆయన ప్రకటన వెలువరించారు.

# బీమాపాలసీలపై గతంలోనూ పన్నులు

మొదటిపేజీ తరువాయి..


లోక్‌సభలో ఆమె మాట్లాడారు. జీఎస్టీ విధానం అమల్లోకి రాకముందు కూడా బీమా ప్రీమియంలపై పన్ను వసూలు అయ్యేదని నిర్మలా సీతారామన్ గుర్తు చేశారు. ఇదేమీ కొత్త విషయం కాదని, అన్ని రాష్ట్రాల్లో ఇది అమలైందని పేర్కొన్నారు. జీఎస్టీ విధానం అమల్లోకి వచ్చాకా అదే విధానం కొనసాగిందన్నారు. ఇలా వసూలైన జీఎస్టీలో 75 శాతం రాష్ట్రాలకే వెళుతోందని పేర్కొన్నారు. ఇక్కడ ఆందోళన చేస్తున్న వారు ఎప్పుడైనా తమ రాష్ట్రాల్లో దీనిపై చర్చించారా అని ప్రశ్నించారు. ఒకరు లేవనెత్తిన అంశంపై ఏకంగా 200 మంది ఎంపీలు పార్లమెంట్ వేదికగా అదే పల్లవి అందుకున్నారని ఎద్దేవా చేశారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రవేశపెట్టిన బడ్జెట్‌కు సంబంధించిన ఫైనాన్స్ బిల్లు, 2024కు లోక్‌సభ ఆమోదం తెలిపింది. రియల్ ఎస్టేట్ రంగానికి బడ్జెట్‌లో ప్రతిపాదించిన దీర్ఘకాలిక మూలధన లాభాల పన్ను నిబంధనలను ఈ బిల్లులో సవరించారు. పాత, కొత్త విధానంలో ఏది ప్రయోజనకరమమైతే అది ఎంచుకునే వెసులుబాటు కల్పించారు. 2024-25 బడ్జెట్‌లో 20 శాతంగా ఉన్న ఎల్‌టీసీజీని 12.5 శాతానికి తగ్గించిన సంగతి తెలిసిందే. అదే సమయంలో ద్రవ్యోల్బణ సూచీ సర్దుబాటును తొలగించారు. రియల్ ఎస్టేట్ రంగం నుంచి వ్యతిరేకత వ్యక్తమైన వేళ.. ÷నాన్స్ బిల్లులో ఆ మేర సవరణలు చేశారు. మొత్తం 45 సవరణలతో మూజువాణి ఓటుతో బిల్లు లోక్‌సభ ఆమోదం పొందింది. తదుపరి రాజ్యసభలో దీనిపై చర్చిస్తారు. రాజ్యాంగం ప్రకారం.. ద్రవ్య బిల్లులను తిరస్కరించే అధికారం ఎగువ సభకు లేదు. కాబట్టి బిల్లు ఆమోదం పొందడం లాంఛనం కానుంది.

### ఎపిలో మూడు నెలలపాటు రిజిస్ట్రేషన్లు

# నిలిపివేత

మొదటిపేజీ తరువాయి..

చర్చించారు. మంత్రివర్గం సమావేశం ముగిసిన అనంతరం మంత్రి పార్థసారథి మీడియాతో మాట్లాడారు. ఈ సమావేశంలో చర్చించిన అంశాలు, తీసుకున్న నిర్ణయాలను ఆయన వెల్లడించారు. స్థానిక ఎన్నికల్లో ఇద్దరు కంటే ఎక్కువ మంది పిల్లలు ఉంటే అనర్హత వేటు నిబంధన ఎత్తివేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఈ నిబంధన ఎత్తివేసేలా చట్ట సవరణ బిల్లుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. సర్వే రాళ్లపై జగన్ బొమ్మ, పేరు తొలగించాలని పలువురు మంత్రులు సూచించారన్నారు. బొమ్మల పిచ్చితో నాటి సీఎం రూ.700 కోట్లు వాడేశారని మంత్రులు అన్నారని తెలిపారు. మావోయిస్టులపై మరో ఏడాది నిషేధం విధించేలా క్యాబినెట్ తీర్మానం చేసింది. వైకాపా ప్రభుత్వం, గతంలో తెదేపా హయాంలో చేపట్టిన మద్యం విధానాలపై చర్చ జరిగింది. ఎక్సైజ్ విధానంలో అక్రమాలకు తావులేకుండా మార్పులు, చేర్పులపైనా చర్చించారు. అక్టోబర్ నుంచి కొత్త మద్య విధానం అమల్లోకి రానుందని అన్నారు. మత్స్యకారుల ప్రయోజనాలకు విఘాతం కలిగించేలా ఉన్న 217 జీవోను రద్దు చేస్తూ కేబినెట్ నిర్ణయించిం దని పార్థసారథి తెలిపారు. సర్వే రాళ్లపై జగన్ బొమ్మ, పేరు తొలగించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రాజముద్ర ఉన్న కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీకి నిర్ణయం తీసుకుంది. జగన్ బొమ్మలతో ఉన్న పాస్ పుస్తకాలను వెనక్కి తీసుకోనుంది. రీ సర్వేపై క్యాబినెట్‌లో రెవెన్యూశాఖ నోట్ సమర్పించింది. దీనివల్ల తలెత్తిన వివాదాలపైనా చర్చ జరిగింది. గత ప్రభుత్వ విధానం వల్ల రీ-సర్వేపై ఆందోళన ఉందని మంత్రులు తెలిపారు. భూ యజమానుల్లో ఆందోళనతో గ్రామాల్లో వివాదాలు పెరుగుతాయని మంత్రులు అభిప్రాయపడ్డారు. రీ- సర్వే ప్రక్రియను పక్కన పెట్టాలని నిర్ణయించామని తెలిపారు. గ్రామాలవారీగా రెవెన్యూ సదస్సులు నిరర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. నేషనల్ మెడికల్ కమిషన్ నిబంధనలకు అనుగుణంగా విజయనగరం, రాజమహేంద్రవరం, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాలలో 150 సీట్లతో నిర్మించిన కొత్త వైద్య కళాశాలల్లో గతంలో మంజూరైన పోస్టులకు అదనంగా మరో 380 పోస్టులు భర్తీ చేయాలన్న ప్రతిపాదనను ఆమోదించింది. ఫేజ్- 2కింద పాడేరు, మార్కాపురం, పులివెందుల, ఆదోని, మదనపల్లెలో నిర్మించిన వైద్య కళాశాలల్లో 2024-25 విద్యాసంవత్సరానికి సంబంధించి 100 సీట్లతో మొదటి సంవత్సరం ఎంబీబీఎస్ కోర్సు ప్రారంభించడానికి చేసిన ప్రతిపాదనకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. గుజరాత్‌లో ఉన్న పీపీపీ మోడల్‌ను అధ్యయనం చేయాలని సీఎం సంబంధిత శాఖల మంత్రులు, అధికారుల్ని ఆదేశించారని వెల్లడించారు. జీవో నంబర్ 40 రద్దు కోసం జలవనరుల శాఖ చేసిన ప్రతిపాదనకు ఆమోదం లభించింది. మే 11, 2023న జారీ చేసిన జీవో 40 ప్రకారం నంద్యాల జిల్లా సున్నిపెంట గ్రామ పంచాయతీకి కేటాయించిన 280.74 ఎకరాల భూమిని రద్దు చేస్తూ.. దాన్ని తిరిగి నీటిపారుదల శాఖకు బదలాయించే ప్రతిపాదనకు క్యాబినెట్ ఆమోదం. ఈ భూమిని అన్ని చట్టాలను పరిగణనలోకి తీసుకొని శ్రీశైలం దేవాలయాన్ని అభివృద్ధి చేసేందుకు రూపొందించిన మాస్టర్ ప్లాన్‌కు వినియోగించుకోవాలని సూచన చేశారు. రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు తక్కువగా ఉండటంపై చర్చించాం. రాష్ట్ర భవిష్యత్తులో యువత జనాభా తగ్గిపోనుంది. ఎక్సైజ్‌శాఖలో మెరుగైన విధానాలు ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. ఇతర రాష్ట్రాల్లో ఉన్న విధానాలను అధ్యయనం చేయాలని నిర్ణయించాం' అని మంత్రి పార్థసారథి వివరించారు. ఈ క్రమంలో ముగ్గురు పిల్లలున్న వ్యక్తులు స్థానిక సంస్థలు, సహకార సంఘాల ఎన్నికల్లో పోటీ చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు ముగ్గురు పిల్లలుంటే పోటీకి అనర్హత అనే నిబంధనను తొలగించేందుకు కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఈ మేరకు బిల్లుకు మంత్రివర్గం పచ్చజెండా ఊపింది. వచ్చే అసెంబ్లీ సమావేశంలో ఇద్దరు పిల్లలే ఉండాలన్న నిబంధనను తొలగిస్తున్నట్టుగా ప్రభుత్వం బిల్లు ప్రవేశపెట్టనుంది. నిబంధనను రద్దు చేస్తామంటూ ఎన్నికల సమయంలో కూటమి హామీ కూడా ఇచ్చింది. ఏపీలో జనాభా సంఖ్య రోజు రోజుకూ తగ్గుతోందన్నారు. జాతీయ సగటుతో పోల్చినా ఏపీలో జనాభా సంఖ్య తక్కువగానే



ఉందన్నారు.యువత తగ్గిపోతోందన్న సర్వేలు వస్తున్నాయని అన్నారు. ఇద్దరి పిల్లలకంటే ఎక్కువ మంది ఉంటే పోటీ చేయకూడదని స్థానిక సంస్థల్లో నిబంధన ఉందని.. ఇలాంటి నిబంధనలను రద్దు చేస్తూ బిల్లుకు ఆమోదం తెలిపామన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో జనాభా పెరుగదల అవసరమని చెప్పుకొచ్చారు. పిల్లల సంఖ్యపై నిషేధాలు ఉండకూడదని కేబినెట్ భావిస్తోందని మంత్రి వెల్లడించారు. మరోవైపు.. గత ప్రభుత్వంలో ఎక్సైజ్‌లో జరిగిన అవతవకలపై కేబినెట్ భేటీలో చర్చ జరిగింది. 2014-19, 2019-24 ప్రభుత్వాల్లో ఎక్సైజ్ పాలసీలపై చర్చించారు. గత ప్రభుత్వం దోపిడీకే ఎక్సైజ్ పాలసీ రూపొందించిందని కేబినెట్ అభిప్రాయపడింది. దీంతో ప్రస్తుత ఎక్సైజ్ పాలసీని తొలగించి.. కొత్త ఎక్సైజ్ పాలసీ రూపొందించేందుకు మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మరోవైపు ఎక్సైజ్ ప్రొక్యూర్మెంట్ పాలసీలో కూడా మార్పులు తీసుకురావాలని కేబినెట్ సూచన చేసింది. ఇక మత్స్యకారులకు నష్టం చేకూర్చేలా గత ప్రభుత్వం తీసుకొచ్చిన 217 జీవో రద్దు కేబినెట్ రద్దు చేసింది. మావోయిస్టులపై నిషేధం పొడిగిస్తూ కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గ్రామాల్లో చెరువులను.. కుంటలను బహిరంగ వేలం వేయాలని గత ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. మత్స్యకారుల సంక్షేమం, జీవన ప్రమాణాలు పెంచడం, మత్స్య సంపద పెంచే అంశంపై అధ్యయనం చేయాలని కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఎక్సైజ్ శాఖను ఏకీకృత పర్యవేక్షణకు నిర్ణయం తీసుకున్నామన్నారు. మెరుగైన ఎక్సైజ్ పాలసీన రూపొందిస్తామని తెలిపారు. గత ప్రభుత్వం సరఫరా చేసిన మద్యం వల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతిన్నదన్నారు. ఇకపై ప్రముఖ బ్రాండ్లను ఏపీ మార్కెట్టులోకి తెస్తామన్నారు. అక్టోబర్ నుంచి కొత్త ఎక్సైజ్ పాలసీ అమలు చేయనున్నట్లు తెలపారు. మద్యం ధరలు తగ్గిస్తామన్నారు. గత ప్రభుత్వ మద్యం విధానాల వల్ల రూ. 18 వేల కోట్ల మేర నష్టం వాటిల్లిందన్నారు. మద్యం ఉత్పత్తి నుంచి అమ్మకాల వరకు గత ప్రభుత్వం గుత్తాధిపత్యం ఉండేలా విధానాన్ని రూపొందించిందని మంత్రి వర్గం అభిప్రాయపడిందన్నారు. భూ సమస్యల పరిష్కారానికి త్వరలో రెవెన్యూ గ్రామ సభలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. వివాదంలో ఉన్న రిజిస్ట్రేషన్ల పునః పరిశీలన చేయాలని నిర్ణయించామన్నారు. ఇప్పటి వరకు 25 వేల ఎకరాలు రిజిస్ట్రేషన్లు చేశారన్నారు. మూడు నెలల పాటు అసైన్డ్, 22-ఏ రిజిస్ట్రేషన్లు విచారణ చేపడతామని తెలిపారు. మూడు నెలల పాటు విచారణ పూర్తయ్యేంత వరకు 22-ఏ భూముల రిజిస్ట్రేషన్లు నిలిపేస్తామని స్పష్టం చేశారు.

## వైఎస్ జగన్ అక్రమాస్తుల కేసు విచారణ

మొదటిపేజీ తరువాయి..

సుప్రీం కోర్టులో జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలో విచారణ జరిగింది. ఈ విచారణకు ఏఎస్‌జీ హాజరు కాకపోవడంపై ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. వెంటనే విచారణకు హాజరుకు రప్పించాలని ఆదేశాలు జారీ చేయగా విచారణను మధ్యాహ్నానికి వాయిదా వేసింది. తిరిగి కోర్టు ప్రారంభం అయిన తరువాత విచారణ ప్రారంభం కాగా అదనపు సొలిసిటర్ జనరల్ (ఏఎస్‌జీ) అందుబాటులో లేరని జస్టిస్‌కు ప్రతివాదులు వివరించారు. దీంతో కేసును నవంబర్ 11కు వాయిదా వేశారు. ఇలాంటి కేసుల విచారణలో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం చేపట్టాలని సూచించారు. ఇప్పటికే మార్గదర్శకాలు ఉన్నందున వాటిని అనుసరించాల్సిందేనని, అవే మార్గదర్శకాలు సీబీఐకి కూడా వర్తిస్తాయని జస్టిస్ సంజీవ్ ఖన్నా స్పష్టం చేశారు.

## జగన్‌కు భద్రత కుదింపుపై హైకోర్టులో విచారణ

మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. ప్రస్తుతం కండిషన్‌లో ఉన్న బుల్లెట్ ప్రూఫ్ వాహనాన్ని ఆయనకు ఇస్తామంది. జగన్ భద్రతా సిబ్బంది సమాచారం ఇస్తే జామర్ ఇస్తామని స్పష్టం చేసింది. దీనిపై కౌంటర్ వేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించిన హైకోర్టు.. తదుపరి విచారణ మూడు వారాలకు వాయిదా వేసింది. వైసీపీ అధినేత వైఎస్ జగన్ భద్రత విషయంలో ఎలాంటి రాజీ పడొద్దని ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది. తనకు జడ్ ప్లస్ కేటగిరీని కుదించడాన్ని సవాలు చేస్తూ వైఎస్ జగన్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. జూన్ 3వ తేదీకి తనకు ఉన్న భద్రతను పునరుద్ధరించాలని ఆ పిటిషన్‌లో పేర్కొన్నారు. ఆ పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు ఏపీ ప్రభుత్వానికి కీలక సూచనలు చేసింది. వైఎస్ జగన్‌కు మంచి బుల్లెట్ ప్రూఫ్ వాహనం ఎందుకు ఇవ్వడం లేదని ఏపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. జగన్‌కు మరో బుల్లెట్ ప్రూఫ్ వాహనం కేటాయించాలని సూచించింది. జామర్ ఏర్పాటుపై కూడా స్పష్టత ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇందుకు స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం.. జగన్‌కు జామర్ వెహికల్స్‌ను కూడా కేటాయిస్తామని వివరించింది. మాజీ ముఖ్యమంత్రికి ప్రభుత్వం భద్రత కల్పించాల్సిందేనని స్పష్టం చేసింది. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది. అసెంబ్లీ ఎన్నికల అనంతరం తనకు భద్రతను తగ్గించేశారని, ప్రాణహాని ఉన్నందున ఎన్నికల ఫలితాలకు ముందున్న భద్రతను పునరుద్ధరించాలని కోరుతూ వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏపీ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తనకు అందించిన భద్రత ప్రాముఖ్యతను జగన్ గుర్తుచేశారు. తన పదవికున్న సున్నితమైన స్వభావం, ప్రస్తుత రాజకీయ పరిస్థితుల దృష్ట్యా తనకు భద్రత అత్యంత కీలకమని పేరొన్నారు. సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడ్డాక ఆశ్చర్యకరంగా నెల రోజుల్లోనే తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే భద్రతను తగ్గించారని పిటిషన్‌లో పేరొన్నారు. జడ్ ప్లస్‌గా ఉన్న తన భద్రతను తగ్గించడంతో పాటు భద్రతా సిబ్బంది సంఖ్యను కూడా భారీగా తగ్గించేశారని ఆరోపించారు. ప్రస్తుతం తనకు అన్ని వేళలా కేవలం ఇద్దరు భద్రతాధికారులు మాత్రమే ఉన్నట్టు పేర్కొన్నారు. గతంలో తనకు 139 మంది భద్రతా సిబ్బంది ఉండగా.. దాన్ని 59కి కుదించారని, దీన్ని పునరుద్ధరించాలని జగన్ తన పిటిషన్‌లో కోరారు.

## మూడు నెలలకే రాష్ట్రపతి పాలనా

జగన్ వ్యాఖ్యలపై మండిపడ్డ సోము వీర్రాజు

విజయవాడ,ఆగస్ట్7(సూర్య వాస్తవం): ఏపీలో రాష్ట్రపతి పాలన విధించాలని పదే పదే వైసీపీ అధినేత వైఎస్ జగన్ డిమాండ్ చేయడంపై బీజేపీ నేత సోము వీర్రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏర్పడి మూడు నెలలు కూడా కాలేదని.. అప్పుడే రాష్ట్రపతి పాలన కోరడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ హయాంలో చాలా రాష్ట్రాల్లో రాష్ట్రపతి పాలన విధించారని గుర్తుచేసిన సోము వీర్రాజు.. బీజేపీ ఎప్పుడూ అలాంటి ఆలోచన చేయలేదని స్పష్టం చేశారు. ధర్నాలు, నిరసనలు చేయడం మానేసి రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించాలని జగన్‌ను కోరారు. ఏపీలో వైసీపీ శ్రేణులు, ప్రజలపై జరుగుతున్న దాడులపై హైకోర్టు, సుప్రీంకోర్టుకు వెళ్తామని వైసీపీ అధినేత జగన్ మంగళవారం తెలిపారు. రాష్ట్రంలోఎందుకు రాష్ట్రపతి పాలన విధించకూడదో న్యాయస్థానాలను అడుగుతామని పునరుద్ఘాటించారు. టీడీపీ నాయకుల దాడిలో గాయపడి విజయవాడ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వైసీపీ కార్యకర్తలను జగన్ పరామర్శించారు.

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in

# సంపాదకీయం

## నియంతృత్వంపై తిరుగుబాటు !

శ్రీలంక తరవాత ఇప్పుడు బంగ్లాదేశ్..ఈ రెండు దేశాలు ప్రపంచానికి ఓ పాఠం చెప్పాయి. నేతల నియంతృత్వ ధోరణలు..ప్రజల ఆకాంక్షలను పట్టించుకోని తీరును ప్రపంచానికి తెలియచేశాయి. చరిత్ర తిరగేస్తే..నియంతలకు స్థానం లేదని ఎప్పుడూ నిరూపిస్తూనే ఉంది. బంగ్లా ప్రధాని షేక్ హసీనా నియతృత్వ పోకడలు ఆమెనే గద్దె దించాయి. దేశ విముక్తి పోరాటంలో పాల్గొన్న వారికి రిజర్వేషన్ల పేరుతో తన పార్టీ వారికి లబ్ది చేకూర్చే విధంగా చేసిన యత్నాలు బెడిసికొట్టాయి. ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను గుర్తించకుండా మొండిగా, నిరంకుశంగా నిర్ణయాలు తీసుకున్నారు. బంగ్లా సుప్రీంకోర్టు రిజర్వేషన్ల కోటాను తగ్గించినా ప్రజల్లో ఆగ్రహం చల్లారలేదు. దీనికితోడు నేతు విలాసాలకు అలవాటు పడుతున్నారు. ప్రజల సొమ్ముతో జల్సాలు చేస్తున్నారు. ఇది ప్రజల్లో ఆగ్రహానికి కారణం అవుతోంది. అదే బంగ్లాదేశ్‌లో తిరుగు బాటుకు బీజం వేసింది. గత కొన్ని వారాలుగా బంగ్లాదేశ్‌లో వేగంగా మారుతున్న రాజకీయ పరిణామాలను పొరుగుదేశాలు, స్నేహితులు గమనిస్తున్నారు. బంగ్లాదేశ్ ప్రధానిగా సుదీర్ఘకాలం పనిచేసన షేక్ హసీనా గతంలో సంక్షోభాలను ఎదుర్కొన్నట్లుగానే ఈ సమస్యను కూడా పరిష్కరించగలరా అని అనుమానాలు వ్యక్తం అయ్యాయి. ఎందుకంటే పరిస్థితులు దిగజారుతున్నా పట్టించుకోకుండా ముందుకు వెళ్లారు. అందుకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పలేదు. బతుకుజీవుడా అంటే దేశం విడిచి పెట్టా పారిపోవాల్సి వచ్చింది. గతంలో శ్రీలంక ప్రధాని కూడా ఇలాగే పారిపోయారు. స్వేచ్ఛ, నిష్పక్షపాతమైన, విశ్వసనీ యమైన ఎన్నికల ద్వారా 2009లో షేకహేసీనా అధికారం చేపట్టారు. అయితే ఆ తర్వాత 2014, 2018 మరియు 2024లో ఎన్నికలు వివాదాస్పదమైనప్పటికీ.. అధికారాన్ని చేపట్టారు. తన తండ్రి షేక్ ముజీబ్ర్ రహమాన్ ప్రతిష్టను అడ్డం పెట్టుకుని ఆమె రాజ్యమేలారు. అయితే దేశంలో అనూహ్యంగా రాజకీయ పరిణామాలు మారిపోయాయి. 15 ఏళ్ల సుదీర్ఘపాలనను ముగిస్తూ సోమవారం ఆమె ప్రధాని పదవికి రాజీనామా చేశారు. ఉద్యోగాల్లో కోటాను వ్యతిరేకిస్తూ శాంతియుతంగా ప్రారంభమైన విద్యార్థుల నిరసనలు వేగంగా దేశవ్యాప్త ఆందోళనలుగా మారాయి. స్వదేశంలో విదేశాలలో షేక్ హసీనా సాధించిన ఆర్థికాభి వృద్ధిని కప్పిపుచ్చుతూ, ఆమె నిరంకుశత్వం, అవినీతి, బంధుప్రీతిపై అంసతృప్తిని బహిర్గతం చేశాయి. ఓవైపు దేశంలో ప్రజాస్వామ్య విలువలు, పౌరహక్కులను హరించివేస్తూ, మరోవైపు ఆర్థిక పురోగతి సాధించినంత మాత్రాన ఆ నేత ప్రజాదరణను పొందలేరని ఈ పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. రిజర్వేషన్ల కోటాను వ్యతిరేకిస్తూ విద్యార్థులు చేపట్టిన శాంతియుత నిరసనలు, వివాదాస్పద రాజకీయ పరిణామాలుగా మారాయి. అయితే ఈ నిరసనలను అణచివేసేందుకు ఆమె సైన్యాన్ని రంగంలోకి దింపారు. దీనిపై ప్రజాగ్రహం పెల్లుబికింది. కర్ఫ్యూ, షూట్ ఎట్ సైట్ ఆదేశాలు, ఇంటర్నెట్‌పై నిషేధం ఉద్యమాలను మరింత ఉధృతం చేశాయి. ప్రదర్శనకారులను 'రజాకార్లు' అని హసీనా పేర్కొనడం ఉద్రిక్తతలను మరింత పెంచింది. ఈ ఉద్యమాలకు విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సామాజిక సంస్థలు సహా సమాజం లోని విభిన్న వర్గాలు మద్దతు ప్ర కటించాయి. తమ డిమాండ్లు నెరవేరేంతవరకు ప్రధానితో చర్చలకు విద్యార్థులు నిరాకరించారు.ప్రజాస్వామ్య విలువలు, పౌరహక్కులను తుంగలో తొక్కి కేవలం ఆర్థికాభివృద్ధికి మాత్రమే ప్రాధాన్యత నిచ్చే నేతలకు షేక్ హసీనా పతనం ఉదాహరణగా నిలిచింది. ఆమె తండ్రి జైలు శిక్ష అనుభవించినప్పటికీ దేశం విడిచి పారిపోలేదు. హసీనా నిష్క్రమణ బంగ్లాదేశ్ రాజకీయాల్లో గణనీయమైన మార్పును సూచిస్తుంది. హసీనా తన పదవికాలంలో లిఖించదగిన ఆర్థికాభివృద్ధి ని సాధించారు. ప్రపంచం లోనే అత్యంత పేదరిక దేశంగా ఉన్న బంగ్లాదేశ్ ..ఆమె హయాంలో ఆ ప్రాంతంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థికవ్యవస్థ గా రూపాంతరం చెందింది. పొరుగునే ఉన్న భారతదేశాన్ని కూడా అధిగమించింది. దశాబ్ద కాలంలో దేశ తలసరి ఆదాయం మూడింతలైంది. గడిచిన 20 ఏళ్లలో దేశంలో 25 మిలియన్లకు పైగా ప్రజలు పేదరికం నుండి బయటపడ్డారని ప్రపంచ బ్యాంకు అంచనా వేసింది. హసీనా ప్రభుత్వం దేశీయ నిధులు, రుణాలు అభివృద్ధి నిధుల సాయంతో గంగానదిపై 2.9 బిలియన్ డాలర్ల పద్మ వంతెనవంటి ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టులను చేపట్టారు. అయితే ఈ ఆర్థికాభివృద్ధి గణనీమైన ఖర్చుతో కూడుకుంది. దీంతో 2014, 2018 మరియు 2024లో జరిగిన పార్లమెంటరీ ఎన్నికలు తక్కువ ఓటింగ్, హింస, ప్రతిపక్ష పార్టీల బహిష్కరణల మధ్య జరిగాయి. భయం,అణచివేత వాతావరణాన్ని సృష్టించి, నియంత్రణను కొనసాగించడానికి హసీనా ప్రభుత్వం పూర్తి సైన్యాన్ని వినియోగించింది. 2018లో అమలు చేసిన డిజిటల్ భద్రతా చట్టం విమర్శకుల గొంతుకను అణిచివేసేందుకు, ముఖ్యంగా ఆన్‌లైన్‌లో భావ ప్రకటనా స్వేచ్ఛను అణచివేయడానికి ప్రభుత్వానికి, అధికార పార్టీ కార్యకర్తలకు శక్తివంతమైన ఆయుధంగా మారింది. పత్రికా స్వేచ్ఛ దెబ్బతినింది. హసీనా తన అధికార స్థానాన్ని సుస్థిరం చేసుకోవడంతో పౌర హక్కులు, క్రమపద్ధతిలో అణచివేసారు. ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతున్న సమయంలోనే ప్రజలమధ్య ఆర్థిక అసమానతలు పెరిగాయి. బ్యాంకు మోసాలు పెరిగాయి. రుణ ఎగవేతదారుల జాబితా పెరిగింది. సిఎల్‌సి పవర్, వెస్ట్రన్ మెరైన్ షిప్‌యార్డ్ రెమెక్స్ ఫుట్‌వేర్ వంటి కంపెనీలు దీవాలతీసిన జాబితాలో అగ్రస్థానంలో నిలిచాయి. 965 కోట్ల నుండి 1,649 కోట్ల బంగ్లాదేశ్ టాకాల వరకు మొండి బకాయిలు పెరిగాయి. పెరుగుతున్న ఆర్థిక అసమానతలు, ప్రబలమైన అవినీతి, మొత్తం ఆర్థిక పురోగతి ఉన్నప్పటికీ ప్రజల్లో అసంతృప్తికి ఆజ్యం పోసింది. నియంతలకు ఇది గుణపాఠం కావాలి. ఒంటెద్దు పోకడలతో తీసుకునే నిర్ణయాలు ఎప్పటికైనా ప్రజల్లో తిరుగుబాటుకు కారణమవుతాయి. ప్రజల సంక్షేమాన్ని, అభివృద్ధిని కాదని తీసుకునే నిర్ణయాలు నిలబడవనడానికి బంగ్లాదేశం ప్రత్యక్ష ఉదాహరణ.

## ప్రకాశం బ్యారేజీకి భారీగా వరదనీరు

మొదటిపేజీ తరువాయి..

నీటి ప్రవాహాన్ని చూస్తుంటే ఎంతో సంతృప్తిగా ఉందంటూ ఆయన సంతోషం వ్యక్తం చేశారు. స్వయంగా ముఖ్యమంత్రి తమ దగ్గరకు వచ్చి మాట్లాడడంతో సందర్శకులు ఆశ్చర్యానికి గురయ్యారు. చాలా సంతోషంగా ఉందని అన్నారు. కృష్ణమ్మకు జలకళ రావడం చూసి ఎంతో సంతోషిస్తున్నట్లు తెలిపారు. ఈ నీటి ప్రవాహాన్ని చూస్తుంటే ఎంతో సంతృప్తిగా ఉందంటూ తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. శ్రీశైలం, నాగార్జునసాగర్, పులిచింతల ప్రాజెక్టు గేట్లు ఎత్తివేయడంతో ప్రకాశం బ్యారేజీకి వరద పోటెత్తుతోంది. దీంతో బ్యారేజీలోని మొత్తం 70 గేట్లను ఎత్తి 73,227 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. మరోవైపు కాల్వల ద్వారా 13,477 క్యూసెక్కుల నీటిని విడిచిపెడుతున్నారు. సాయంత్రం లేదా రాత్రికి లక్షన్నర క్యూసెక్కులకు చేరుకునే అవకాశముందని అధికారులు అంచనా వేస్తున్నారు. గేట్లు ఎత్తిన నేపథ్యంలో కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల అధికారులు సమన్వయంతో వ్యవహరిస్తున్నారు. దిగువ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు. కాల్వల ద్వారా విడుదల చేసే వరదనీరు పూడిక ప్రభావంతో రోడ్లపైకి చేరుకోకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.



# అంగన్‌వాడీ సెంటర్లకు పిల్లలు వంద శాతం హాజరయ్యేటట్లు చూడాలి

- పిల్లలు ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు అంగన్‌వాడీ కేంద్రంలో ఉండాలి
- పిల్లలకు పౌష్టికాహారంతో పాటు నాణ్యమైన భోజనం ఇవ్వాలి - ఎత్తు, బరువు తక్కువ ఉన్న పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలి
- బాల్యవివాహాల నిర్మూలనపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

అన్నమయ్య జిల్లా(సూర్య వాస్తవం): అంగన్‌వాడీ సెంటర్లకు పిల్లలు వంద శాతం హాజరయ్యేటట్లు చూడాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అంగన్‌వాడీ సిబ్బందికి సూచించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, సీడీపీఓలు,




సూపర్వైజర్లు, బీసీపీ, డీపీసీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ.. అన్నమయ్య జిల్లాలో ఉన్న అన్ని అంగన్‌వాడీ సెంటర్లలో పిల్లలు తప్పకుండా 100% హాజరయ్యేటట్లు చూడాలని అంగన్వాడీ సిబ్బందికి సూచించారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పిల్లలు అంగన్వాడీ కేంద్రంలో ఉండేటట్లు చూడాలన్నారు. చిన్నారులకు ప్రభుత్వం ఇచ్చే పౌష్టికాహారంతో పాటు నాణ్యమైన భోజనం ఇవ్వాలన్నారు. చాలామంది పేద పిల్లలు అంగన్వాడీ కేంద్రాలకు వస్తుంటారని అంగన్వాడీ



టీచర్లు, ఆయాలు మానవతా దృక్పథంతో ఆలోచించి ప్రతి చిన్నారి అంగన్వాడీ కేంద్రానికి వచ్చే విధంగా చూపాలన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులందరికీ మంచి విద్య నేర్పించి వారు బాగా చదువుకునేటట్లు చూడాలన్నారు. ప్రతి ఒక్కరు విద్యావంతులైతేనే రాష్ట్రం దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో ఆయా మొదలుకుని సూపర్వైజర్ వరకు చిన్నారుల హాజరుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. పిల్లలు అంగన్వాడీ కేంద్రానికి రాకపోయినా హాజరు వేసినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అంగన్‌వాడీ కేంద్రంలో చదివే చిన్నారులందరికీ ఆధార్ కార్డు ఉండటట్లు తగు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అంగన్‌వాడీ కేంద్రాల బలపటానికి ప్రత్యేక శ్రద్ధ చూపడం జరుగుతోందని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించి బాధ్యతగా తమ విధులు నిర్వహించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలలో ఎత్తు, బరువు తక్కువగా ఉన్న పిల్లల సంఖ్య ఎక్కువగా ఉండటానికి గల కారణాలను గుర్తించి వారిని వైద్యాధికారి వద్దకు తీసుకెళ్లి బరువు, ఎత్తు తగ్గడానికి గల కారణాలను తెలుసుకొని తగు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో రక్తహీనత ఉన్న గర్భిణీలు, బరువు తక్కువ ఉన్న పిల్లల సంఖ్యను జీరో శాతానికి తీసుకురావడానికి తగు జాగ్రత్తలు చెప్పటాలన్నారు. బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరమని, బాల్య వివాహాలను ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగినట్లయితే ఎఫ్ఐఆర్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరు బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలన్నారు. బాల్య వివాహాల వల్ల అమ్మాయి, అబ్బాయి జీవితం నాశనం అవుతుందని తల్లిదండ్రులు గుర్తించాలన్నారు. ఇక నుంచి మన జిల్లాలో ఒకటి కూడా బాల్య వివాహం జరగకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ డీపీ శశికళ, సీడీపీఓలు, అంగన్వాడీ సూపర్వైజర్లు, బీపీసీలు, డీపీసీలు, తదితరులు పాల్గొన్నారు.

# చేనేతకు అని విధాలుగా అండగా ఉంటా

మొదటిపేజీ తరువాయి..

అండగా ఉన్నారు. స్థానిక సంస్థల్లో మళ్లీ రిజర్వేషన్లు తెస్తాం. చేనేత రంగంలో సమగ్ర విధానం తీసుకొస్తాం. చేనేతకారుల్లో నైపుణ్యం పెంచి ఆధునిక శిక్షణ ఇప్పిస్తాం. వారికి ఆరోగ్యబీమా కల్పిస్తాం. చేనేత కార్మికులకు జీఎస్టీ తొలగించేందుకు ప్రయత్నిస్తాం. జీఎస్టీ తొలగించకుంటే రియంబర్స్ చేస్తాం అని ప్రకటించారు. నేతన్నలకు రూ.67 కోట్లు ఇచ్చి న్యాయం చేస్తాం. నేతన్నలు సామూహికంగా



పనిచేసే విధానానికి శ్రీకారం చుడతాం. చేనేత మగ్గాల కోసం రూ.50వేలు సాయం చేస్తాం. ప్రజలంతా చేనేత వస్త్రాలు ధరించాలి. చేనేత పరిశ్రమను కాపాడటం మన బాధ్యత. నెలకు ఒకరోజైనా చేనేత వస్త్రాలు ధరించాలని పిలుపునిస్తున్నానని అన్నారు. చేనేత వస్త్రాలకు ఆన్‌లైన్ మార్కెటింగ్‌ను ప్రోత్సహిస్తాం. చేనేత మరమగ్గాల కార్మికులకు, సౌర విద్యుత్ ప్యానెళ్ల ద్వారా ఉచిత విద్యుత్ అందిస్తాం. చేనేత కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తాం. పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా చేనేతలో సహజ రంగులను ప్రోత్సహిస్తాం అని చంద్రబాబు తెలిపారు. ఏపీలో ఏ శాఖలో చూసినా దోపిడీ, విధ్వంసం, అవినీతి, వ్యవస్థల నిర్వీర్యమే కనబడుతోంది. గతంలో ఎన్నడూ ఇలా జరగలేదు. ఏనాడూ ఇన్ని ఇబ్బందులు చూడలేదు. వ్యవస్థ పూర్తిగా భ్రష్టుపట్టి.. నిర్వీర్యమైంది. ఇబ్బందులు ఉన్నాయని ఇచ్చిన హామీలను వదిలిపెట్టలేదు. తొలి రోజే ఐదు సంతకాలు పెట్టాను. క్యాబినెట్‌లో పెట్టి నిర్ణయాలు చేసి అమలు చేస్తున్నాం. వైకాపా నేతలు ఐదేళ్లలో ప్రజల భూములు, ఆస్తులు కొట్టేశారు. రికార్డులు తారుమారు చేసి పేదలను అనేక ఇబ్బందులు పెట్టారని చంద్రబాబు మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్లు తీసుకొస్తామని చెప్పారు. అట్టడుగు వర్గాలను ఆర్థికంగా, రాజకీయంగా , సామాజికంగా అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. చట్టసభల్లో వెనుకబడిన తరగతుల వారికి 33శాతం రిజర్వేషన్ల కోసం పార్లమెంట్‌లో చట్టం కోసం ప్రయత్నిస్తామని అన్నారు. రాబోయే నామినేటెడ్ పోస్టులోనూ బీసీలకు న్యాయం చేస్తామన్నారు.మెగా డీఎస్సీలో 16347 ఉద్యోగాలు ఇవ్వబోతున్నామని తెలిపారు. ల్యాండ్ అండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేశామని తెలిపారు. ఈనెల 15న 100 అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తున్నామని తెలిపారు. అన్నదానం చేసే దాతలు అన్న క్యాంటీన్లు ఉపయోగించుకోవాలని సూచించారు. యువత నైపుణ్యం పెంచడానికి స్కిల్ సెంటర్లు ప్రారంభిస్తామని అన్నారు. ప్రయత్నాలతో ఆర్థిక అసమానతలు తొలగించడం సాధ్యమేనని అన్నారు. చేనేత కార్మికుల ఆరోగ్య బీమా కోసం రూ.10 కోట్లు మంజూరు చేస్తానని అన్నారు. అతిపెద్ద అసంఘటిత రంగాల్లో ఒకటైన చేనేత పరిశ్రమను ఆదుకోవడానికి ఏపీ కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. బుధవారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. చేనేత రంగానికి జీవం పాయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని అన్నారు. చేనేత వస్త్రాలకు బ్రాండ్



ధరించాలని పవన్ కల్యాణ్ విజ్ఞప్తి చేశారు. ఏపీలో ఉప్పాడ, మంగళగిరి, చీరాల, పెడన, పొందూరు, ఎమ్మిగనూరు, వెంకటగిరి... చేనేత వస్త్రాలకు ప్రతీకలుగా ఉన్నాయని తెలిపారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఆయన చేనేత కార్మికులందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ ఓ ప్రకటన విడుదల చేశారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో చేనేత వస్త్రాలు అనే మాట ప్రజల్లో ఒక భావోద్వేగాన్ని నింపింది. అలాంటి చేనేత రంగానికి జీవంపోయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. రాష్ట్రంలోని ఎన్.డి.ఎ. ప్రభుత్వం కచ్చితంగా చేనేత పరిశ్రమకు, ఈ రంగంపై ఆధారపడ్డ నేతన్నలకు భరోసా ఇస్తుంది. అదే విధంగా ప్రజలు సైతం ఈ రంగానికి ప్రోత్సాహమివ్వాల్సిన అవసరం ఉంది. కొన్నేళ్ల కిందట నేను చేనేత వస్త్రాలకు బ్రాండ్ అంబాసిడర్‌గా ఉంటాను అని చెప్పాను. ఆ క్రమంలోనే నేత వస్త్రాలను ధరిస్తున్నాను. అదే విధంగా యువత, ఉద్యోగులు వారంలో ఒక రోజైనా చేనేత వస్త్రాలను ధరిస్తే ఈ రంగంపై ఆధారపడ్డవారికి ధీమా కలుగుతుందని అన్నారు.

అంబాసిడర్‌గా ఉంటానని గతంలోనే చెప్పానని, చెప్పినట్లే చేనేత వస్త్రాలు ధరిస్తున్నానని వెల్లడించారు. యువత, ఉద్యోగులు కూడా చేనేత వస్త్రాలు ధరించాలని సూచించారు. నేతన్నలు, చేనేత పరిశ్రమకు మా ప్రభుత్వం భరోసా ఇస్తుందని వివరించారు. చేనేత శాఖల్లో సంస్కరణలు తీసుకొచ్చి ఆదుకుంటామని పేర్కొన్నారు. ఏపీలో చేనేత కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపేవరకు అండగా ఉంటామని అన్నారు. వారంలో ఒక్కరోజైనా ప్రజలు చేనేత వస్త్రాలు

## ఒంటిమిట్ట సీఐగా మోహన్ కుమార్ బాధ్యతలు స్వీకరణ

ఒంటిమిట్ట(సూర్య వాస్తవం): ఒంటిమిట్ట సీఐగా మోహన్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం సీఐల బదిలీలు చేపట్టింది. ఇందులో భాగంగా ఒంటిమిట్ట సీఐగా పనిచేస్తున్న పురుషోత్తం రాజు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో మోహన్ కుమార్ కు ఒంటిమిట్ట సీఐగా నియమిస్తూ పోలీసు అధికారులు ఆదేశాలు జారీ చేశారు. నూతన సీఐ మోహన్ కుమార్ కు సిద్దవటం, ఒంటిమిట్ట ఎస్సై లు పెద్ద ఓబన్న, మధుసూదన్ లు పూల మొక్క ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.



## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ప్రతిష్ఠా దినోత్సవం సందర్భంగా పూజలు

ప్రొద్దుటూరు(సూర్య వాస్తవం): స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరిదేవి దేవస్థానం నందు ఈనెల 11వ తేదీ ఆదివారం శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవి ప్రతిష్ఠా దినోత్సవం నిర్వహిస్తున్నామని ఆర్య వైశ్య సభ కార్యదర్శి మురికి నాగేశ్వరరావు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 5. 30 గంటలకు సుప్రభాతసేవ, మంగళ హారతి, 7గంటలకు శ్రీ గణపతి, రుద్ర, నవగ్రహ, చండీహెూమము పూర్ణాహుతి, 12 గంటలకు అవభృదస్నానము, శ్రీవాసవి కన్యకా పరమేశ్వరిదేవి వజ్ర కిరీటము డైమండ్హారీతో భక్తులకు దర్శనమిస్తారని, మహా మంగళహారతి తదుపరి ప్రసాద వినియోగము జరుగుతుందని వివరించారు. కావున భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి, అమ్మవారి కృపకు పాత్రులు కావాలని సూచించారు.



## వీఆర్డీఎస్ ఆధ్వర్యంలో తహసిల్దార్ శ్రావణి కి సన్మానం

వీరబల్లి(సూర్య వాస్తవం): మండల కేంద్రమైన వీరబల్లి తహశీల్దార్గా శ్రావణి బుధవారం బాధ్యతలు చేపట్టారు. దీంతో వీఆర్డీఎస్ సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా



శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వీఆర్డీఎస్ సురేంద్రారెడ్డి మాట్లాడుతూ.. గతంలో వీరబల్లిలో డిప్యూటీ తహశీల్దార్గా పనిచేసి ఉత్తమ అధికారిణిగా పేరు పొందారని తెలిపారు. ఇప్పుడు తిరిగి వీరబల్లిలో ఎమ్మార్వోగా బాధ్యతలు చేపట్టడం సంతోషదాయకమని మండలంలో నెలకొన్న భూ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వీరబల్లి తహశీల్దారుగా శ్రావణి

వీరబల్లి(సూర్య వాస్తవం): మండలం తాసిల్దార్గా శ్రావణి బుధవారం బాధ్యతలు చేపట్టారు గతంలో గాలివీడు తహశీల్దారుగా పనిచేయడమే కాకుండా కలెక్టరేట్లో కూడా కొంతకాలం పని చేశారన్నారు. అదేవిధంగా వీరబల్లి మండలంలో గత కొన్నేళ్ల క్రితం దాదాపు మూడు సం.గా డీటీగా కూడా పనిచేసినట్లు వారు తెలిపారు. పలువురు అధికారులు ప్రజాప్రతినిధులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



## ప్రధాని మోడీకి అరుదైన కానుక

**చేనేత చిత్తరువుతో చేసిన వస్త్రం బహుకరణ**
**ప్రత్యేకతను చాటుకున్న ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు**

న్యూఢిల్లీ,ఆగస్ట్7(సూర్య వాస్తవం): జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీకి తెదేపా ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అపురూప కానుకను అందజేశారు. ప్రధానిగా హ్యాట్రిక్ విజయం సాధించిన మోదీ లఘు చిత్రాన్ని ఓ చేనేత కుటుంబానికి చెందిన దంపతులతో ప్రత్యేకంగా నేయించారు. ఈ కానుకను ప్రధానికి స్వయంగా అందజేశారు. ఎంపీ అప్పలనాయుడు సూచన మేరకు ఈ చిత్రాన్ని విజయనగరం లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని ఎచ్చెర్ల అసెంబ్లీ నియోజకవర్గం లావేరు మండలానికి చెందిన బాసిన నాగేశ్వరరావు, లక్ష్మి దంపతులు జూన్ మొదటి వారం నుంచి 40 రోజుల పాటు శ్రమించి పూర్తి చేశారు. మూడు అడుగుల వెడల్పు, ఆరు అడుగుల పొడవు కలిగిన చేనేత వస్త్రంపై మోదీ చిత్రాన్ని తీర్చిదిద్దారు.బుధవారం స్వయంగా ఎంపీ అప్పలనాయుడు మోదీకి ఈ చిత్రపటాన్ని అందజేయగా.. ఆయన చాలా సంతోషం వ్యక్తం చేశారు. చాలా చాలా ధన్యవాదాలు అన్నారు. జాతీయ చేనేత దినోత్సవం రోజున ఈ కానుక అందుకోవడం ఓ తీయని జ్ఞాపకంగా భావిస్తున్నట్లు మోదీ తెలిపారు. 40 రోజులపాటు శ్రమించి చేనేత వస్త్రంపై రూపొందించిన బాసిన నాగేశ్వరరావు, లక్ష్మి దంపతులను ప్రధాని అభినందించారని అప్పలనాయుడు తెలిపారు. అంతేకాకుండా పీవీజీ రాజు జీవిత చరిత్ర పుస్తకాన్ని కూడా మోదీకి అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు గురించి మోదీ అడిగారని తెలిపారు. అశోక్ గజపతిరాజు ఎలా ఉన్నారు? ఆయన ఆరోగ్యం ఎలా ఉంది? అని వాకబు చేశారన్నారు. పీవీజీ రాజు జీవిత చరిత్ర పుస్తకాన్ని ఇవ్వగానే నాలుగైదు పేజీలు తిరగేశారని.. ఆయన ఫొటోలను మోదీ పరిశీలనగా చూశారన్నారు. గుడ్.. గుడ్.. అని ప్రశంసించారని అప్పలనాయుడు తెలిపారు. పీవీజీ రాజు ఒక సామాజిక చైతన్యవేత్త అని ప్రధాని కొనియాడారన్నారు.

## నాగలాపురం తహశీల్దారుగా ఎం. హనుమాన్ నాయక్



నాగలాపురం ప్రతినిధి(సూర్య వాస్తవం): నాగలాపురం మండల నూతన తహశీల్దారుగా బుధవారం ఎం. హనుమాన్ నాయక్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయన ఘన స్వాగతం పలికి శాలువ కప్పి పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని రెవిన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో నాగభూషణం, మహేష్, చంద్ర శేఖర్, సుధా, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## చేనేత వస్త్రాలను ధరించి నేతలను అండగా నిలుద్దాం

తిరుపతి ప్రతినిధి(సూర్య వాస్తవం): చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి




ధరించి నేతన్నలకు అండగా నిలవాలని బీజేపీ సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు గుండాల గోపీనాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం గాంధీ రోడ్లో చేనేత వస్త్రాలను పునుగులు చేసి చేనేత కార్మికులను ఘనంగా సత్కరించిన బీజేపీ నేతలు చేనేత వస్త్రాలను కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నేత గుండాల గోపీనాథ్ మాట్లాడుతూ.. చేనేత వృత్తిని కులవృత్తిగా భావించి.. పోగులు వస్త్రంగా మలిచి.. మనిషి మానాన్ని కాపాడుతున్న వ్యక్తి చేనేత కార్మికుడని కొనియాడారు. చేనేత వస్త్రాలను కొనడం ద్వారా మన కళలు, సంస్కృతి సాంప్రదాయాలను కాపాడగలిగిన వారమవుతామన్నారు. చేనేత కార్మికులను కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటోందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం యాదవ్, ఫణిభూషణ రెడ్డి, దేవానంద్, వీరభద్రరావు, టి సుబ్రహ్మణ్యం రెడ్డి, మల్లారపు రవి ప్రసాద్, జేజి రెడ్డి పాల్గొన్నారు.

## నేడు గేట్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

తిరుపతి ప్రతినిధి(సూర్య వాస్తవం): గేట్, డిగ్రీ పీజీ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు జరుగుతాయని ఆ కళాశాల చైర్మన్ డాక్టర్ తమ్మినేని వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి భవాని నగర్ లోని గేట్ కళాశాలలో హెచ్సీఎల్, టెక్ బీ ఆధ్వర్యంలో ప్రాంగణ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 2022-23, 2023-24 విద్యా సంవత్సరంలో 75 శాతం మార్కులతో ఇంటర్ పూర్తి చేసిన సీఈసీ, హెచ్ఈసీ, బైపీసీ, ఒకేషనల్ విద్యార్థులు ఈ ఉద్యోగాలకు అర్హులన్నారు. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కళాశాల చైర్మన్ డాక్టర్ తమ్మినేని వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఈ ప్రాంగణ ఎంపికలకు హాజరయ్యే విద్యార్థులు ఈ క్రింది 6363095030, 7780323850 ఫోన్ సంప్రదించాలని కోరారు.

## కేంద్రమంత్రికి పిసి రాయల్ సత్కారం

తిరుపతి ప్రతినిధి(సూర్య వాస్తవం): తిరుపతి రేణిగుంట విమానాశ్రయం అభివృద్ధికి సహకరించాలని కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ చైర్మన్, ఎయిర్ పోర్ట్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు డాక్టర్ పీసీ రాయల్ కోరారు. ఈ



మేరకు బుధవారం కేంద్ర సహాయ మంత్రి మురళీధర్ మోహోల్ ను ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిసి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి ఎయిర్ పోర్టు అభివృద్ధిపై ప్రత్యేకంగా కేంద్ర మంత్రితో చర్చించామని తెలిపారు. విమానాశ్రయం అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని కేంద్రమంత్రి హామీ ఇచ్చారన్నారు.

## ఓబీసీల పితామహుడు బీపీ మండల్

తిరుపతి ప్రతినిధి(సూర్య వాస్తవం): కేంద్ర ప్రభుత్వ వివిధ రంగల్లో, విద్యాసంస్థల్లో 27 శాతం ఓబీసీలకు రిజర్వేషన్లు సాధించిన బీపీ మండల్ రిజర్వేషన్ల పితామహుడు అని బీసీ ఉద్యోగుల సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వంకీపురం పవన్ స్పష్టం చేశారు. బీపీ మండల్ డే ను పురస్కరించుకుని బుధవారం బీసీఎఫ్, టీటీడీ బీసీ ఉద్యోగుల ఆధ్వర్యంలో బీపీ మండల్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ



సందర్భంగా ఓబీసీ రిజర్వేషన్ల సాధనకు కృషి చేసిన బీపీ మండల్ సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా సభాధ్యక్షుడు టి. గోపాల్, బీసీ ఉద్యోగులు సునీల్ కుమార్ యాదవ్, పెరుమాళ్, కొప్పర్తి వెంకటసుబ్బయ్య, మునిప్రకాష్, మునీంద్ర, శివ, సునీల్ యాదవ్, హేమాద్రి, భూపతి, భాను ప్రకాష్, గుణశేఖర్ పాల్గొన్నారు.

# చేనేతలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం : జిల్లా కలెక్టర్

### - చేనేత రంగానికి సంపూర్ణ సహకారం: ఎమ్మెల్యే కొరుగొండ్ల రామకృష్ణ

వెంకటగిరి ప్రతినిధి(సూర్య వాస్తవం): చేనేత రంగాన్ని అన్ని విధాలా ముందుకు తీసుకు వెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. బుధవారం 10వ జాతీయ చేనేత దినోత్సవాన్ని వెంకటగిరి కూడలిలో ప్రగడ కోటయ్య భారతీయ చేనేత శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో





విద్యార్థులు చేపట్టిన ర్యాలీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం పద్మశాలీల కళ్యాణ మండపంలో నిర్వహించిన సభలో జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ.. భారతదేశంలో చేనేతల కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జాతీయ చేనేత దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చేనేత రంగాన్ని ముందుకు తీసుకుపోవాలని కట్టుబడి ఉన్నారని, అందుకే నేడు చీరాల నందు జాతీయ చేనేత దినోత్సవ సందర్భంగా కార్యక్రమంలో మధ్యాహ్నం పాల్గొంటున్నారని తెలిపారు. దేశంలో వ్యవసాయ రంగం మొదటి స్థానంలో చేనేత రంగం రెండవ స్థానంలో ఉందని వివరించారు. వర్షాకాలం సమయంలో మగ్గం గుంటలో నీరు చేరడం వల్ల చేనేతలు ఇబ్బందులు పడుతున్నట్లు దృష్టికి వచ్చిందన్నారు. ఈ మేరకు చేనేతలు ఉన్న కాలనీలో రోడ్లు, సైడ్ కాలవలు నిర్మాణానికి అధికారులతో చర్చిస్తామని వివరించారు. గతంలో చేనేతలకు అందించే రాయితీలపై బ్యాంకర్ల తో మాట్లాడి త్వరలో చర్యలు తీసుకుంటామని వివరించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న ఏకైక భారతీయ చేనేత శిక్షణ కేంద్రం అభివృద్ధికి కూడా చర్యలు చేపడతామన్నారు. . మారుతున్న కాలానుగుణంగా చేనేతలో ఆధునికతను చేరువచేసి, చేనేత రంగం అభివృద్ధి అయ్యేలా చర్యలు తీసుకుంటామని, వెంకటగిరిలో టెక్స్ టైల్స్ పార్కు ఏర్పాటు చేస్తామని వివరించారు. కొత్త పెన్షన్లు మంజూరుకు, సబ్సిడీలు రావడం కోసం సంబంధిత శాఖలతో చర్చించి వాటిని ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. శాసనసభ్యులు టిడ్కో ఇళ్ళపై సమస్యలు తెలిపారని వీటిని ప్రాధాన్యత క్రమంలో పరిష్కారం చూపుతామని తెలిపారు. అదేవిధంగా హ్యాండ్ లూం టెక్నాలజీ సెంటర్ నందు అడ్మిషన్లు పెంచే విధంగా మరింత అభివృద్ధి పరిచే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అన్ని రంగాలలో ప్రాచీన పద్దతులలో తయారు చేసేవాటికి ప్రస్తుతం డిమాండ్ అధికంగా ఉందని ప్రజల, వినియోగదారుల అభిరుచులకు తగినట్లు తయారు చేయగలిగితే డిమాండ్ అధికంగా పెరుగుతుందని తెలిపారు. తిరుపతి జిల్లాలో పరిశ్రమలకు ఎక్కువ అవకాశం కలదని చేనేతలకు ఉన్న సమస్యలు తీర్చేందుకు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ సీఎం నందమూరి తారక రామారావు గతంలో చేనేత అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. వారంలో ఒకరోజు చేనేత దుస్తులు ధరించి వారికి అండగా నిలిచారని, నేడు అదే విధంగా ధరించేలా సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళతామన్నారు. కేవలం చేనేత వర్గానికి కాకుండా ఉప కుల వృత్తులు వారికి కూడా ప్రాధాన్యత ఇచ్చేలా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామన్నారు. భారతీయ చేనేత శిక్షణా కేంద్రాన్ని కేంద్ర ప్రభుత్వానికి అప్పగించడం వల్ల మరిన్ని నిధులు వస్తాయని తద్వారా అభివృద్ధి చెందుతుందని వివరించారు. ఈ క్రమంలో పలువురు చేనేతలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా హ్యాండ్లూమ్స్ టెక్స్టైల్స్ శాఖ అధికారి పిచ్చేశ్వర్ రావు, మునిసిపల్ చైర్మన్ భాను ప్రియ మాస్టర్ వీవర్స్, పలువురు చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## నేటి నుంచి వైద్య విద్యా విధానంపై రాష్ట్ర స్థాయి సదస్సులు

తిరుపతి ప్రతినిధి(సూర్య వాస్తవం): ఆంధ్రప్రదేశ్ వైద్య విద్య అధ్యాపకులు సంఘం ఆధ్వర్యంలో ఎస్వీ మెడికల్ కళాశాలలో ఈనెల 8 నుంచి 10 తేదీ వరకు మూడు రోజులు




పాటు ప్రస్తుతం వైద్య విద్యలో చోటుచేసుకున్న పెనుమార్పులపై రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహిస్తున్నట్లు నిర్వాహక కమిటీ కోఆర్డినేటర్ డాక్టర్ కిరీటి తెలిపారు. బుధవారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుత ఆధునిక సమాజంలో అనేక విధాలుగా వైద్య విద్యారంగంలో పెను మార్పులు చోటు చేసుకున్నాయని తెలిపారు. వైద్య విద్యా బోధనలో మార్పులపై ఈ సమావేశాలలో అవగాహన కల్పించి తగిన మెలకువలను వివరించడం జరుగుతుందన్నారు. మూడు రోజులు పాటు జరిగే ఈ సమావేశాలకు దేశం నలుమూలల నుంచి ప్రముఖ వైద్య అధ్యాపకులు విచ్చేసి వైద్య విద్యలో ప్రపంచవ్యాప్తంగా సంభవించిన పునరులు గురించి విస్తృతంగా అధ్యయనం చేయడం జరుగుతుందన్నారు. అలాగే వైద్య విద్య బోధన పద్ధతుల గురించి కులం కుశంగా చర్చించి ప్రపంచంలోని వైద్యానికి దీటుగా భారతదేశ వైద్య విద్యా విధానాన్ని తీసుకెళ్లే దిశగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తులుగా ప్రముఖులు న్యూఢిల్లీ డాక్టర్ పియూస్ గుప్తా, డాక్టర్ దేవేంద్ర మిశ్రా, డాక్టర్ అనిల్, డాక్టర్ జిమ్మిర్, హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమానికి వైద్య విద్యారంగంలోని అందరూ హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సమావేశ కార్యక్రమాన్ని నిర్వాహక ఆర్గనైజింగ్ చైర్మన్ డా. శ్రీకాంత్ రెడ్డి, డా. కార్యదర్శి ప్రతిభా స్రవంతి, ఎస్వీ మెడికల్ కళాశాల పీఆర్ఓ వీర కిరణ్ పాల్గొన్నారు.

## సమాజానికి మేలు చేసే పరిశోధనలు చేపట్టాలి : డాక్టర్ పివి లలిత

తిరుపతి ప్రతినిధి(సూర్య వాస్తవం): సమాజానికి ఉపయోగపడే పరిశోధనలు చేపట్టి, తద్వారా నూతన ఆవిష్కరణలను అందుబాటులోకి తీసుకురావాలని ఇండో- జెర్మన్ సైన్స్, టెక్నాలజీ సెంటర్, న్యూఢిల్లీ చీఫ్ సైంటిఫిక్ ఆఫీసర్ డా. పివి. లలిత పిలుపునిచ్చారు. వెంకట్రామాపురంలోని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో ఫార్మాస్యూటికల్ రీసెర్చ్ ఫండింగ్ బిల్డింగ్ సక్సెస్ఫుల్ పార్ట్నర్ షిప్ ది ఇన్నోవేషన్, ఎక్సెలెన్స్ ఇన్ డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ అనే అంశంపై బుధవారం అంతర్జాతీయ వర్క్ షాప్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీపద్మావతి మహిళా పాలిటెక్నిక్ కాలేజ్ ఫార్మసీ అధిపతి డా. యం. పద్మావతమ్మ, తిరుపతి - ఐఐటీ మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి ప్రొ. ఎం. రవిశంకర్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వర్క్ షాప్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్గా హాజరైన పివి. లలిత మాట్లాడుతూ.. నాణ్యమైన పరిశోధనలు సమాజానికి ఎంత ఉపయోగపడతాయని, పరిశోధనలు చేయుటకు వివిధ సంస్థలు ఫండింగ్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. పద్మావతమ్మ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ప్రయోగాలు, పరిశోధనలు ఎంతో అవసరమన్నారు. ఈ సందర్భంగా ప్రొ. ఎం. రవి శంకర్ మాట్లాడుతూ.. నూతన ఆవిష్కరణలతో కొత్త ఔషధాల అభివృద్ధి సులభతరమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం. సిరంజన్ బాబు మాట్లాడుతూ.. కృత్రిమ మేధ, డేటా అనలిటికల్స్




వంటి డిజిటల్ టెక్నాలజీలు పరిశోధనలలో కొత్త మార్పులను తీసుకువస్తున్నాయని తెలిపారు. అనంతరం ముఖ్య అతిథులను ఘనంగా సత్కరించి జ్ఞాపకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఎం. సుమలత, బోధన సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా మూల స్థాన ఎల్లమ్మ ఆలయ మహా కుంభాభిషేకం

### - కుంభాభిషేక మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతులు

చంద్రగిరి (సూర్య వాస్తవం): చంద్రగిరి గ్రామ దేవత అయిన శ్రీ మూల స్థాన ఎల్లమ్మ పునః నూతన



ఆలయ నిర్మాణ మహోత్సవంలో భాగంగా బుధవారం మహా కుంభాభిషేకం, పునః నూతన ఆలయ యంత్ర శిఖర ప్రతిష్ట సహిత శతచండీ సహిత కలశ కుంభాభిషేకం శాస్త్రయోక్తంగా అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ మహోత్సవ కార్యక్రమానికి చంద్రగిరి ఎంఎల్ఏ పులివర్తి నాని, సతీమణి పులివర్తి సుధా రెడ్డిలకు ఆలయ అధికారులు, వేద పండితులు, ఉత్సవ కమిటీ సభ్యులు పూర్ణ కుంభముతో స్వాగతం పలికారు. ఉ. 9. 00 గం. లకు స్వస్తితో, యాగశాల ప్రదక్షిణము, భూతబలిహరణ, యాగశాలా ప్రవేశము, గణపతిపూజా, పూణ్యాహవాచనం పంచగవ్వమండపారాధన, మార్జనలు, శతచండీ పారాయణ, అఖండ దీపారాధన, అస్త్ర దేవతా మండపారాధన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతులను వేద పండితులు ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను అందజేశారు మంగళ వాయిద్యాలు, వేదమంత్రోచ్చరణలు, ఓం శక్తి నామస్మరణలు, భక్త భజనలు, కోలాటాల నడుమ కుంభాభిషేకం మొదటిరోజు అంగరంగ వైభవంగా జరిగింది. సాయంత్రం 04. 30 గం. లకు మృత్సంగ్రహణ, అంకురార్పణ, అగ్నిప్రతిష్టాపన, చతుషష్టే చండీ మండపారాధన, ఆవరణ హోమ, మూల మంత్ర హోమములు, చండీ హోమములు, భేరీతాడవాది సమస్త చూర్ణికలు, నీరాజన మంత్ర పుష్పము, చతుర్వేద, దర్బారు సేవ ఆశీర్వచనములు, ప్రసాద వినియోగము కార్యక్రమాలు నిర్వహించారు. మహా కుంభాభిషేకం సందర్భంగా విద్యుత్ దీపాలంకరణ, పచ్చని తోరణాలు, పుష్పాలతో విశేషంగా అలంకరించారు. ఈ మహా కుంభాభిషేక ఉత్సవాలకు ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా సి రామయ్య ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రామకృష్ణారెడ్డి, ఎంపీడీవో డాక్టర్ వెంకట సూరి సాయి, తహసిల్దార్ ఏ. శివరాం సుబ్బయ్య, టీడీపీ నాయకులు వి. సుబ్రహ్మణ్యం నాయుడు, ఎస్. గౌస్ బాషా, ఆర్. మునిరత్నం రాయల్, హేమాంబంధర్ రావు, రమేష్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ధనంజయ రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు కుంభాభిషేకంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, చంద్రగిరి గ్రామ దేవత అయిన శ్రీ మూలస్థాన ఎల్లమ్మ పునః నూతన ఆలయ మహా కుంభాభిషేక కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఆశీర్వదించి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ యారాశి చంద్రశేఖర్ రెడ్డి, కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, బి విజయ్ కుమార్ రెడ్డి, కోటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## భారతీయ చేనేత పరిశ్రమ ఎంతో గొప్పది : వీసీ ఆచార్య వి. ఉమ

తిరుపతి ప్రతినిధి(సూర్య వాస్తవం): భారతీయ చేనేత కళల వస్త్ర పరిశ్రమ ఎంతో గొప్పదని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య వి. ఉమ పేర్కొన్నారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని నేషనల్ సర్వీసెస్ స్కీమ్ యూనిట్ 1 ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రాచీన భారతదేశంలో చేనేత వస్త్ర పరిశ్రమ ఎంతో కీలకంగా వ్యవహరించిందని, దేశ, విదేశాలలో




కూడా మన చేనేత పట్టు పరిశ్రమకి ఎంతో ఖ్యాతి, ప్రఖ్యాతి గాంచిందని కొనియాడారు. వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఎన్. రజిని మాట్లాడుతూ.. దేశంలోని సంప్రదాయ చేనేత చేతి వృత్తాలను సంరక్షించడం పిలుపునిచ్చారు. గ్రామీణ కళాకారులను, చేనేత వృత్తి వస్తువులను ప్రోత్సహించాలని వారిని బలోపేతం చేయడంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చేయూతనివ్వాలని సూచించారు. చేతివృత్తులలో భారతదేశం గ్రామీణ సంప్రదాయం, సంస్కృతులు, వారసత్వం ఆర్థిక వైవిధ్యం గుర్తించాలని సూచించారు. ఇందులో భాగంగా భారతీయ చేనేత పరిశ్రమ వారసత్వాన్ని గొప్పదనాన్ని ప్రదర్శించడానికి విద్యార్థినీలు సాంప్రదాయ వస్త్ర దుస్తులు ధరించి, విద్యార్థినీలతో ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సైన్సెస్ డీన్ ఆచార్య సుజాతమ్మ, సోషల్ సైన్సెస్ డీన్ ఆచార్య సి. వాణి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య విద్యావతి, ఆఫీసర్లు డాక్టర్ బి. విశాలి, డాక్టర్ బి. సుజాత, డాక్టర్ కే. స్వాతి, డాక్టర్ రుక్మిణి, డాక్టర్ సుజాత, డాక్టర్ భార్గవి, అధ్యాపకులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## శిశువులకు తల్లిపాలే శ్రేయస్కరం

తిరుపతి ప్రతినిధి(సూర్య వాస్తవం): నవజాతి శిశువుల ఆరోగ్యానికి తల్లి ముర్రి పాలు ఎంతో శ్రేయస్కరమని ఐసీడీఎస్ సూపర్వైజర్ రేవతి అన్నారు. బుధవారం మండలంలోని కుప్పం బాదూరు అంగన్వాడీ కేంద్రంలో తల్లి పాల వారోత్సవాల నిర్వహించారు. ఈ సందర్భంగా



ఆమె మాట్లాడుతూ.. బిడ్డలకు తల్లి పాలే ముద్దు.. బుడ్డి పాలు వద్దు అనే నినాదాన్ని ప్రతి ఒక్కరు పాటించాలన్నారు. ముర్రిపాలు పురిటి బిడ్డలకు ఇవ్వడం వల్ల వారిలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. పురిటి బిడ్డలకు ఆరు నెలల వరకు తల్లిపాలనే అందించాలని సూచించారు. అనంతరం గర్భవతులు, బాలింతలు ఎలాంటి పౌష్టిక ఆహారాలను తీసుకోవాలనే అంశంపై వివరంగా వివరించారు. ముర్రి పాలు బిడ్డకు వ్యాధి నిరోధకట్టే కాలం లాంటిదని పేర్కొన్నారు. అనంతరం గ్రామంలోని పుర వీధులలో తల్లి పాల వారోత్సవాల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిరిజ, రాజేశ్వరి, మాలతి, కుప్పమ్మ, ఆశా వర్కర్లు, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో బాధితులు

### - మానవత్వం చాటుకున్న టాస్క్ ఫోర్స్

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి: బాకరాపేట ఘాట్ లో ప్రమాదం చోటు చేసుకుంది. వారికి సాయం అందించి టాస్క్ ఫోర్సు మానవత్వం చాటుకున్నారు. వివరాల్లోకెళితే, తిరుపతి ఎర్రచందనం టాస్క్ ఫోర్స్ ఆర్ఎస్ఐ లింగాధర్ టీమ్ బుధవారం భాకరాపేట వైపు కూంబింగ్ కు బయలు దేరింది. మార్గ మధ్యలో భాకరాపేట ఘాట్ మలుపులో ఒక లారీ ప్రమాదానికి లోనై తిరగబడి ఉండటాన్ని గమనించారు. మానవతా దృక్పథంతో వెంటనే స్పందించిన టాస్క్ ఫోర్స్ టీమ్ సహాయ కార్యక్రమాలు చేపట్టింది. అయితే అప్పటికే ఒకరు మరణించగా, మరో తొమ్మిది మందికి గాయాలయ్యి, కదలలేని పరిస్థితి లో ఉన్న వారిని అంబులెన్స్ కోసం చూడకుండా తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. వీరు ఎర్రావారి పాలెం నుంచి వడ్లు బస్తాలు వేసుకుని వస్తున్నట్లు తెలిసింది. కొందరు లారీ టాప్ పైన కూర్చుని ఉన్నట్లు స్థానికుల ద్వారా తెలిసింది. టాస్క్ ఫోర్స్ సిబ్బంది క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి వారి ప్రాణాలను కాపాడే ప్రయత్నం చేశారు. సరైన సమయానికి క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించిన సిబ్బందిని డాక్టర్లు ప్రశంసించారు.



Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in



## ముర్రు పాలతోనే చిన్నారులకు వ్యాధి నిరోధక శక్తి

మైదుకూరు(సూర్య వాస్తవం): బిడ్డ పుట్టిన వెంటనే తల్లి ముర్రు పాలు పట్టడంతో చిన్నారులకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని మైదుకూరు పదవ వార్డు సచివాలయ మహిళా పోలీస్ కే. సునంద అన్నారు. బుధవారం మైదుకూరులోని వెంకటసుబ్బయ్య కాలనీ అంగన్వాడీ



కేంద్రంలో నిర్వహించిన తల్లి పాల వారోత్సవాలలో తల్లులకు తల్లి పాలు యొక్క ఆవశ్యకతను వివరించారు. తల్లులు పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. అలాగే మహిళలకు దేశంలో ప్రవేశపెట్టిన భారతీయ న్యాయ సంహితపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఉమాదేవి, అంగన్వాడి కార్యకర్త సుమతి, సుజాత, తల్లులు, గర్భిణీలు పాల్గొన్నారు.

## అక్రమ కట్టడాలు తొలగింపు

సిద్దవటం(సూర్య వాస్తవం): మండలంలోని పెద్దపల్లి రెవెన్యూ పొలం బొగ్గిడివారి పల్లి పంచాయతీ గ్రామ సచివాలయం సమీపంలోని సర్వే నెంబర్ 870/3 కొంతమంది అక్రమార్కులు ప్రభుత్వ భూమిలో ఎటువంటి అనుమతి లేకుండా ఏకంగా ఇంటి నిర్మాణం పనులను చేపట్టడంతో



బుధవారం రెవిన్యూ అధికారులు తొలగించారు. అనుమతి లేకుండా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయన్న సమాచారం తెలుసుకున్న రెవిన్యూ అధికారులు అక్రమ కట్టడాలు జరిగిన ప్రాంతానికి వెళ్లి వాటిని పరిశీలించారు. అక్కడ ఇంటి నిర్మాణం చేపట్టడంతో ఎవరు నిర్మిస్తున్నారనే విషయంపై విచారించి, పూర్తి నివేదికను తహసిల్దార్ కు అప్పగించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ అనురాధ, పెద్దపల్లి పంచాయతీ విఆర్ఓ నాని పాల్గొన్నారు.

## గుర్రంకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

గుర్రంకొండ(సూర్య వాస్తవం): గుర్రంకొండలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పాఠశాలలో



నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకానికి చెందిన రిజిస్టర్, పాఠశాలకు సంబంధించిన స్టాక్ రిజిస్టర్, పాఠ్యాంశాల ప్లాన్ రిజిస్టర్ తదితర రిజిస్టర్లను పరిశీలించారు. పాఠశాల పిల్లలకు యూనిఫామ్, షూస్, స్కూల్ బ్యాగ్, పాఠ్యపుస్తకాలు, డిక్షనరీ, నోటు పుస్తకాలు, వంటివి వచ్చాయా లేదా అని ప్రధానోపాధ్యాయుడిని అడిగి తెలుసుకున్నారు. టాయిలెట్ మెయింటెనెన్స్ ఫండ్ ఉపయోగించి పాఠశాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం గుర్రంకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసి కళాశాల ప్రిన్సిపాల్ కళాశాల సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు.

## మినీ గురుకులంలో కొత్త సబ్ కలెక్టర్ తనిఖీ

రైల్వే కోడూరు(సూర్య వాస్తవం): మండలంలోని ఆనంతరాజు పేట పంచాయతీ మినీ గురుకులం పాఠశాలను రాజంపేట సబ్ కలెక్టర్ వైకోం నిధియా దేవి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చిన్నారులు ఆహారాన్ని వారి పరిస్థితిని క్షుణ్ణంగా వారిని అడిగి సబ్ కలెక్టర్ తెలుసుకున్నారు. అదేవిధంగా స్టోర్ రూమ్ ను తనిఖీ చేసి ఆహార వస్తువులు పరిశీలించి నాసిరకమా లేక మేలు రకమా అని అడిగి తెలుసుకున్నారు. ఎవరైనా విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖా పరమైన చర్యలు ఉంటాయని



ముఖ్యంగా విద్యార్థులకు విద్యా బోధన పట్ల శ్రద్ధ కనబరచాలని సబ్ కలెక్టర్ వైకోం నిధియాదేవి పేర్కొన్నారు. కోడూరు తహసిల్దార్ కార్యాలయం తనిఖీ: రైల్వే కోడూరు పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయాన్ని రాజంపేట సబ్ కలెక్టర్ వైకోం నిధియా దేవి తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ముఖ్యంగా ప్రతి ఒక రెవెన్యూ ఉద్యోగి రికార్డులను కట్టుదిట్టంగా భద్రపరచాలని ఏవైనా లోటుపాట్లు ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు. ఎవరైనా రికార్డుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు కఠినంగా ఉంటాయని అన్నారు. వీరి వెంట డిప్యూటీ తాసిల్దార్ రెడ్డి ప్రసాద్, ఆర్ఐ రాజశేఖర్, వీఆర్వోలు చాన్ బాషా, నిరంజన్, పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పైశాచికత్వానికి పరాకాష్ట రాష్ట్రపతి పాలన డిమాండ్

కడప ప్రతినిధి(సూర్య వాస్తవం): వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయి. కనుక, తక్షణమే రాష్ట్రపతి పాలన విధించాలని డిమాండ్ చేయడం ఆయన నేరపూరిత ఆలోచనా ధోరణికి ప్రబల నిదర్శనం. నిరాధారమైన ఆరోపణలతో, రాష్ట్ర ప్రగతిని అడ్డుకోవాలనే దురాలోచనతోనే జగన్ ఈ రకమైన విమర్శలు చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వచ్చిన 30 రోజుల్లో 36 మంది వైసీపీ నేతలు హత్యకావించబడ్డారని, ఢిల్లీ వెళ్లి ప్రచారం చేశారు. ఆ 36 మంది వ్యక్తుల పేర్లు, వివరాలు ఇవ్వమని అడిగితే సమాధానం లేదు. దీంతోనే జగన్ ఆరోపణల్లో ఎంత పస ఉందో అర్థం అవుతుంది. గత 5 ఏళ్లల్లో జరిగిన వ్యవస్థల విధ్వంసాన్ని సరిచేసి పరిపాలనను గాడిలో పెట్టి, శాంతిభద్రతలను కాపాడటం ద్వారా రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు, పరిశ్రమల్ని ఆకర్షించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రయత్నిస్తున్నారు. ఆయన ఎన్నడూ అధికారంలో ఉండి హింసా రాజకీయాలను ప్రోత్సహించలేదు. ప్రోత్సహించరు కూడా. అధికారాన్ని అడ్డుగా పెట్టుకొని విచ్చలవిడిగా బరితెగింపుగా వ్యవహరించిన చరిత్ర వైఎస్ జగన్మోహన్ రెడ్డి దే. "జై జగన్" అనలేదనే సాకుతో కత్తి చంద్రయ్య గొంతును కోసింది ఎవరు ? రాష్ట్ర ప్రభుత్వం మాస్క్ లు సరఫరా చేయాలని కోరిన డాక్టర్ సుధాకర్‌ను నడిరోడ్డు మీద ఒంటిమీద బట్టలు ఊడదీయించి చిత్రహింసలకు గురిచేసి చివరకు చంపివేసిందెవరు.?





సుబ్రమణ్యం అనే దళిత యువకుడు, పేద కారు డ్రైవర్ను చంపి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీపై జగన్ ఏం చర్యలు తీసుకున్నారు ?. 5 ఏళ్లపాటు జగన్ పాలనలో గంజాయి ప్రభావంతో అన్ని చోట్లా రౌడీలు పుట్టుకొచ్చారు. వారికి ఆనాటి అధికార పార్టీ అండదండలు అందించి ప్రతిపక్ష తెలుగుదేశం నేతలపై దాడులు చేయించారు. సీనియర్ నేతలపై అక్రమ కేసులు బనాయించారు. నర్సాపురం ఎంపీగా ఉన్న రఘురామ కృష్ణంరాజును స్వయంగా పోలీసుల చేత చిత్రహింసలకు గురి చేశారు. తమ ప్రభుత్వాన్ని విమర్శించారనే కారణంగా సోషల్ మీడియా నిర్వాహకుల్ని అక్రమంగా అరెస్ట్ చేశారు. కేవలం ఓ పోస్ట్ను ఫార్వర్డ్ చేశారనే కారణంగా రంగనాయకమ్మ అనే మహిళను అరెస్ట్ చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. చివరకు జర్నలిస్టును కూడా వదలకుండా వారినీ ఇబ్బందులకు గురి చేశారు. నాటి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన శాసనసభ్యులు, మంత్రులు తొడలు గొట్టి అంతు చూస్తామంటూ చేసిన హెచ్చరికలు ఇప్పటికీ యూట్యూబ్లో ఉన్నాయి. వైఎస్ జగన్ చేసిన దుర్మార్గపు పరిపాలన వల్లనే ఆంధ్రప్రదేశ్లో అసాంఘిక కార్యకలాపాలు పెరిగిపోయాయి. అధికారం పోయిందిగానీ, వైఎస్సార్సీపీ నేతల దౌర్జన్యాలు ఆగడం లేదు. నేరస్థులకు, హంతకులకు కొమ్ముకాసే ప్రవృత్తి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే ఉందన్న వాస్తవం సొంత బాబాయి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులోనే రుజువైంది. రాష్ట్రంలో శాంతిభద్రతలు మెరుగ్గా ఉన్నాయి కనుకనే వైఎస్ జగన్ క్షేమంగా తాడేపల్లి ప్యాలెస్లో ఉండగలుగుతున్నారు.

జగన్ తన మనుషుల్ని రెచ్చగొట్టి తెలుగుదేశం కార్యలయం పైకి పంపి విధ్వంసం సృష్టించినట్లుగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తన కార్యకర్తల్ని తాడేపల్లి ప్యాలస్‌కు పంపే నీచ సంస్కృతికి దూరంగా ఉంటారు. రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన కోరడం జగన్ పైశాచికత్వానికి పరాకాష్ట. అధికారం పోవడంతో ఆయనకు మెంటల్‌గా బ్యాలెన్స్ తప్పినట్లుగా ఉంది. తక్షణం ఓ మంచి సైకియాట్రిస్టు చూపించుకొంటే మంచిదని హితవు చెబుతున్నాం.

## చెన్నూరులో ఓ మోస్తారు వర్షంరైతులకు ఊరట

### - పెన్నా నదిలో పెరుగుతున్న నీటి ప్రవాహం

చెన్నూరు(సూర్య వాస్తవం):
చెన్నూరు మండల వ్యాప్తంగా మంగళవారం రాత్రి 10 గంటల నుంచి బుధవారం తెల్లవారుజామున ఐదు గంటల వరకు మోస్తారు ఓ మోస్తారు వర్ష కురిసింది. చెన్నూరు మండల రెవిన్యూ అధికారులు 29. 8. మిల్లీమీటర్లు వర్షపాతంగా నమోదు చేశారు. రాత్రంతా ఓ మోస్తారు వర్షం కురవడంతో మండల వ్యాప్తంగా ఖరీఫ్ సాగులో రైతులు సాగు చేసిన మినుము ఇతర పంటలకు వర్షం మేలు చేకూర్చింది. వర్షం కారణంగా చెన్నూరులోని భవాని నగర్, కడప, కర్నూల్ జాతీయ రహదారిలోని కొత్త రోడ్డు వద్ద రోడ్లలో వర్షపు నీరు నిలిచిపోయింది. దీని కారణంగా ప్రజలు ఇబ్బందులు పడ్డారు. చెన్నూరు వద్ద పెన్నా నది ఉధృతి పెరిగింది. శ్రీశైలం జలాశయం పోతిరెడ్డిపాడు రెగ్యులేటర్ నుంచి వరద నీరకుందున్నది కిందకు వదలడంతో, కుందూ నది నుంచి ఆది నిమ్మాయిపల్లి ఆనకట్ట వద్ద పెన్నా నదిలో చేరడంతో, అక్కడ నుంచి చెన్నూరు మీదుగా దిగవనున్న సోమశిల జలాశయం లోకి నీరు పరుగులు పెడుతుంది. ఆది నిమ్మాయిపల్లి ఆనకట్ట వద్ద పెన్నా నదిలో 9 వేల 400 క్యూసెక్కులు వరద నీరు ప్రవహిస్తుండగా కడప కేసీ కెనాల్ కు, చెన్నూరు, బుడ్డాయిపల్లి, ముళ్లపల్లి, కేసి ఉప కాలవలకు 150 క్యూసెక్కుల నీరు కెనాల్ అధికారులు వదులుతున్నారు. చెన్నూరు వద్ద సెంట్రల్ వాటర్ కమిషన్ అధికారులు కొండపేట పెన్నా నది వంతెనపై నుంచి నీటి



ప్రవాహాన్ని అంచనా వేస్తున్నారు. అలాగే ఆదినిమాయపల్లి ఆనకట్ట వద్ద నీటి ప్రవాహాన్ని కేసీ కెనాల్ అధికారులు పరిశీలిస్తున్నారు.

## మండల స్థాయి స్టాక్ గోడౌన్ ను కురబలకోట తాసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా సంయుక్త కలెక్టర్

మదనపల్లి(సూర్య వాస్తవం): అన్నమయ్య జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, మదనపల్లి లోని మండల స్థాయి స్టాక్ గోడౌన్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్, స్టాక్ గోడౌన్ కు సంబంధించిన రిజిస్టర్ లను



పరిశీలించారు. అనంతరం గోడౌన్ లోని నిత్యావసర వస్తువుల నాణ్యతను పరిశీలించి తగు సూచనలు చేశారు. గోడౌన్ కు వెళ్లే దారిపై సర్వే అధికారులతో మాట్లాడి, త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ తనిఖీలో పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శివరాం మదనపల్లి తాసిల్దార్ లు పాల్గొన్నారు. అనంతరం కురబలకోటలోని తాసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ కార్యాలయ రికార్డు రూమును పరిశీలించి, తాసిల్దార్ కార్యాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ కార్యాలయ సిబ్బందికి వివిధ అంశాలపై తగు ఆదేశాలు జారీ చేశారు.

## మైసూరావారిపల్లి నందు రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

రైల్వే కోడూరు(సూర్య వాస్తవం): రైల్వే కోడూరు మండలంలోని మైసూరా వారి పల్లి పంచాయతీ రాజా నగర్ నందు బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కిరణ్ కుమార్ రెడ్డి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. బుధవారం ఉదయం స్కూల్లో పిల్లలను వదిలి తిరిగి మాధవరం కొడుకు వెళుతున్న సందర్భంలో ఎదురుగా వస్తున్న



వాహనాన్ని ఢీ కొట్టడంతో మృతుడు కిరణ్ కుమార్ రెడ్డి, అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ముఖ్యంగా గత రెండు రోజుల క్రితమే మృతుడు కువైట్ నుండి మాధవరం పోడుకు వచ్చినట్లు మృతిడి బంధువులు తెలిపారు. సమాచారం తెలుసుకున్న వైసీపీ నాయకులు కొల్లం గంగిరెడ్డి, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డిలు మృతిడి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## 6 మంది జూదరులు అరెస్టు

### - నగదు 13660 స్వాధీనం

వీరబల్లె(సూర్య వాస్తవం): మండలంలోని పుల్లగూర గండి సమీపంలో జూదం ఆడుతుండగా సమాచార నిమిత్తం సంఘటన స్థలానికి ఎస్సై చంద్రమోహన్ సిబ్బందితో అక్కడికి వెళ్లి ఆరు మంది జూదరులను అరెస్టు చేసి వారి వద్ద నుండి 3660 రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా జూదం మట్కా వంటివి ఆడుతుంటే తమకు సమాచారం అందించాలని, అందించిన వారి పేర్లు గోపి గోప్యంగా ఉంచుతామన్నారు. ముఖ్యంగా ఎర్ర చందనం పై గట్టిగా ఉంచామని ఆయన తెలిపారు. ఈ దాడుల్లో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బ్రౌన్ గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేయాలి

### - పాలకమండలి సభ్యుడు యోగి వేమన విశ్వవిద్యాలయం ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి

మైదుకూరు(సూర్య వాస్తవం): సీపీ బ్రౌన్ భాషా పరిశోధనా కేంద్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని, అందుకు ఆచార్య జి. పార్వతి తగిన సమర్థురాలని, యోగివేమన విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు




ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక సీపీ బ్రౌన్ భాషా పరిశోధనా కేంద్రంలో గ్రంథాలయ సంచాలకుడిగా బాధ్యతలు స్వీకరించిన పార్వతిని వైఎస్సార్ జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ.. జానమద్ది హనుమచ్ఛాస్త్రి మొదలు తర్వాత బాధ్యులు, సంచాలకుడిగా వచ్చిన వారందరూ గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేశారని, అందుకు తగినట్లుగా విశ్వవిద్యాలయ అధికారులు సహకరించారని అన్నారు. మొదట నూతన భవన నిర్మాణం జరగాలని, ప్రతి సంవత్సరం గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహించాలని, పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు తగిన పుస్తకాలు అందుబాటులో ఉంచాలని, ఇప్పటికే మన జిల్లా చరిత్ర, సాహిత్యంపై అనేక పుస్తకాలు ప్రచురించామని, జిల్లాకు సంబంధించి మరిన్ని ముఖ్యమైన పుస్తకాలను ప్రచురించుకోవాల్సిన అవసరం ఉందని, నెలల సీమ సాహిత్య సదస్సులతో పాటు, మన రాయలసీమకు సంబంధించిన కవులు, కళాకారుల జయంతులు, వర్ధంతులు నిర్వహించాలని అన్నారు. ఆచార్య పార్వతి ఈ కార్యక్రమాలన్నింటినీ సమర్థవంతంగా నిర్వహించగలదనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో యోగివేమన విశ్వవిద్యాలయం ఇన్చార్జి వీసీ ఆచార్య కే. కృష్ణారెడ్డి, ఇన్చార్జి రిజిస్టార్ ఆచార్య పుత్తా పద్మ, వైఎస్సార్ జిల్లా రచయితల సంఘం ఉపాధ్యక్షులు డా. చింతకుంట శివారెడ్డి, డా. వెల్లాల వెంకటేశ్వరాచారి, రచయిత కొత్తపల్లి రామాంజనేయులు పాల్గొన్నారు.

## జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ

### - ఒకల్ ఫర్ లోకల్" అనే నినాదంతో ప్రజలందరూ చేనేత ఉత్పత్తులను ప్రోత్సహించాలి : జిల్లా కలెక్టర్

అన్నమయ్య జిల్లా(సూర్య వాస్తవం): బుధవారం, ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేతపై అవగాహన కల్పించేందుకు అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని ఉదయం 9:30 గంటలకు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ కలెక్టరేట్ ఆవరణ నుంచి జెండా ఊపి ప్రారంభించారు. రాయచోటి కలెక్టరేట్ నుంచి సాయి ఇంజనీరింగ్ కళాశాల, అక్కడ నుంచి తిరిగి కలెక్టరేట్ వరకు ఈ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ.. "ఒకల్ ఫర్ లోకల్" అనే నినాదంతో ప్రజలందరూ చేనేత ఉత్పత్తులను ప్రోత్సహించాలన్నారు. దేశీయ పరిశ్రమలను ప్రోత్సహించడానికి ఆగస్టు 07, 1905న స్వదేశీ ఉద్యమాన్ని ప్రారంభించడం జరిగిందని, ఆ రోజును పురస్కరించుకొని 2015 నుంచి ప్రతి సంవత్సరం ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. చేనేత రంగం యొక్క ప్రాముఖ్యతను గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి చేనేత మీద ఆధారపడి జీవిస్తున్న ఎంతోమంది నేతన్నల సేవలను గుర్తించడం కోసం ఈరోజు 10వ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీని చేపట్టామన్నారు. అనంతరం కలెక్టరేట్లో చేనేత తో తయారుచేసిన మదనపల్లి సిల్క్ చీరలను అమ్మే స్టాల్ ని రిబ్బన్ కట్ చేసి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ప్రారంభించారు. 2023 సంవత్సరంలో ఒక జిల్లా ఒక ఉత్పత్తి (ఓడిఓపి) కార్యక్రమంలో భాగంగా మన రాష్ట్రంలో విశేష ఆదరణ కలిగిన మదనపల్లి సిల్క్ చీరలకు జాతీయ స్థాయిలో గుర్తింపు



లభించిందన్నారు. మదనపల్లి సిల్క్ చీరలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచారం చేయడం కోసం ఈ స్టాల్ ని ఏర్పాటు చేసినట్లుగా తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా చేనేత వస్త్ర శాఖాధికారి శ్రీదేవి మాట్లాడుతూ చేనేత పరిశ్రమపై ఎన్నో కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని వారందరి సేవలను గుర్తించుకోడానికి జాతీయ చేనేత దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, జిల్లాలోని వివిధ చేనేత సంఘాలు, చేనేత కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రీ హెూల్డ్ భూముల రికార్డులను రీ వెరిఫికేషన్ చేయాలి

లక్కిరెడ్డిపల్లి(సూర్య వాస్తవం):
ఫ్రీ హెూల్డ్ భూముల రికార్డులు రీ వెరిఫికేషన్ చేయాలని రాయచోటి ఆర్డీఓ రంగస్వామి పేర్కొన్నారు. బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ నిర్వహించి వీఆర్వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2003వ సంవత్సరం అంతకుముందు అసైన్మెంట్లో ఇచ్చిన భూములను వీఆర్వోలు గ్రామాలలో రీ వెరిఫికేషన్ చేయాలని సూచించారు. డీకేటి భూములను అమ్మిన, కొనిన వారి వద్ద నుంచి సరైన రికార్డులు ఉన్నాయా లేదా అని పరిశీలించి రైతు అనుభవంలో ఉంటే గ్రామంలో పంచనామా చేసి భూమి హక్కుదారునికి దక్కేటట్లు చూడాలన్నారు. ఫ్రీ హెూల్డ్ భూములు 3431 సర్వే నంబర్లో ఉన్నాయని అన్ని నంబర్లను పరిశీలించి అందులో 5409 ఎకరాల భూములకు పట్టాలు అందేటట్లు చూడాలన్నారు. ప్రతి గ్రామంలో మండల, గ్రామ



సర్వేయర్లు, వీఆర్ఓలు కలిసి ఫ్రీ హెూల్డ్ భూముల రికార్డులు పరిశీలించాలన్నారు. అలాగే చుక్కల భూముల రికార్డులు కూడా పరిశీలించి ఆర్ హెచ్ పేజీ నందు కొనుగోలుదారులు అమ్మినవారి నుంచి సరైన రికార్డులు పొందారా లేదా అనే వాటిని కూడా పరిశీలించాలన్నారు. ఫ్రీ హెూల్డ్ భూముల వివరాలు పక్కాగా ఉండాలన్నారు. రైతు సాగు అనుభవంలో ఉంటే ఎన్ని సంవత్సరాల నుంచి ఆ రైతు అనుభవంలో ఉందో పరిశీలించి నివేదికలు ఉన్నతాధికారులకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ తాసిల్దార్ రెడ్డన్న, ఆర్ఐ సమ్మత్ ఖాన్, మండల సర్వేయర్ కరిముల్లా వీఆర్వోలు, పుష్పరాజు, విజయ్, సిద్దయ్య, వెంకోజి, తదితరులు పాల్గొన్నారు.

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in



# చేనేతకు చేయూత : జాతీయ చేనేత దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి

కడప బ్యూరో(సూర్య వాస్తవం): అతివురాజా, జాతీయ చేనేత దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి ప్రాచీన సంప్రదాయ కల అయిన టువంటి చేనేత రంగాన్ని ప్రతి ఒక్కరూ సంరక్షించుకోవాల్సిన అవ సరం ఉందని ఆ దిశగా చేనేతకు కూడా ప్రభుత్వం విశేష ప్రాధాన్య తనిచ్చి చేయూతనిస్తుందని జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ పేర్కొన్నారు.



చేనేత, జౌళిశాఖ ఆధ్వర్యంలో ఈరోజు జాతీయ చేనేత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత నగరంలోని స్టేట్ గెస్ట్ హౌస్ వద్ద చేనేత అవగాహన ర్యాలీని జిల్లా జాయింట్ కలెక్టర్ అధితి సింగ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ వన్ పోలీసు స్టేషన్ గాంధీ విగ్రహం వద్దకు సాగింది. అనంతరం గాంధీ విగ్రహానికి జేసీ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కలెక్టరేట్ లోని సమస్యల పరిష్కార వేదిక సమావేశ మందిరంలో కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో జిల్లాలో చేనేత రంగ అభివృద్ధికి విశేషంగా పాటుపడతామన్నారు. జిల్లాలో వేలాది మంది చేనేత కార్మికుల సంక్షేమం మరింతగా కొత్త ప్రభుత్వంలో జరుగుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ప్రొద్దుటూరులో తయారయ్యే దూపియానా సిల్క్ వస్త్రం, మాధవరంలో తయారయ్యే పట్టు చీరెలకు మరింత ప్రచారం కల్పించి ప్రాధాన్యం ఇస్తామన్నారు. చేనేత రంగ అభివృద్ధికి పలు సూచనలు, సలహాలు తనకు ఇస్తే చేనేత రంగానికి చేయూతనిస్తామన్నారు. ఈ సందర్భంగా పలువురు చేనేత కార్మికులను కలెక్టర్ ఘనంగా సత్కరించారు. 300 మంది చేనేత కార్మికులకు ముద్ర యోజన రుణాలను అందజేసి ఆర్థికాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించి సాంస్కృతిక కార్యక్రమాలు అలరించారు. జిల్లాలో ప్రతి సోమవారం జాతీయ చేనేత దినోత్సవంగా జరుపుకుంటామని ఆ రోజు ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలు ధరిం చాలని, అలాగే ప్రతి నెల 7వ తేదీన చేనేత జౌళిశాఖ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత, జౌళిశాఖ ఏడీ నాగరాజరావు, యూనియర్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ తులసి, జాతీయ చేనేత ఐక్య వేదిక నాయకుడు అవ్వారు మల్లికార్జున, లీడ్ డిస్ట్రిక్ మేనేజర్ జనార్ధన్, తొగటవీర క్షత్రియ సంక్షేమ సంఘం కడప నగర శాఖ అధ్యక్షుడు కళ్యా సుధాకర్, పలువురు చేనేత సహకార సంఘాల ప్రతినిధులు, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## తల్లి పాలు బిడ్డకు ఆరోగ్యకరం

– హెల్త్ సూపర్వైజర్ శాంతకుమారి
– మహిళా సంరక్షణ కార్యదర్శి పి. మాధవి

దువ్వూరు(సూర్య వాస్తవం): తల్లి పాలు బిడ్డకు ఎంతో ఉపయోగకరమని, పుట్టిన బిడ్డకు గంటలోపు తల్లి పాలు పట్టించాలని ముర్రు పాలలో రోగ నిరోధక శక్తి అధికంగా ఉంటుందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ శాంతకుమారి, కాన గూడూరు సచివాలయ మహిళ సంరక్షణ కార్యదర్శి పి.



మాధవి లు పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని కాన గూడూరు గ్రామములో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ శాంత కుమారి, మహిళా సంరక్షణ కార్యదర్శి మాధవిలు మాట్లాడుతూ.. తల్లి పాలు అనేవి బిడ్డకు సహజమైన ఆహారం, బిడ్డ పెరిగే కొద్ది సరిపడు సూక్ష్మ, స్థూల పోషకాలు తల్లి పాలల్లో ఉన్నాయన్నారు. బిడ్డ ఎదుగుదలలో సహాయపడును. తల్లి ఆరోగ్యం బాగా ఉన్నంత కాలం! బిడ్డలకు చను పాలు పట్టవచ్చునున్నారు. తల్లి పాలు బిడ్డకు ఎంతో ఆరోగ్య కరం. కానీ కొంతమంది ఉద్యోగం లేదా ఇతర కారణాలతో పిల్లలకు డబ్బా పాలను పట్టిస్తుంటారు. తల్లి పాల ఆవశ్యకత గురించి మహిళల్లో అవగాహన కల్పించాలని ఉద్దేశంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతి సంవత్సరం ఆగస్టు ఒకటి నుంచి ఏడవ తేదీ వరకు తల్లి పాల వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా గ్రామంలో తల్లి పాల వారోత్సలపై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం శాంతకుమారి, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా కార్యకర్తలు, గర్భవతులు, బాలింతలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకుడి మనవరాలు ఓణీ కార్యక్రమంలో పాల్గొన్న కడప నగర మేయర్

సిద్దవటం (సూర్య వాస్తవం): మండలంలోని మాధవరం 1, 2, 3 వ వార్డు పంచాయతీ వైసీపీ నాయకులు చేపూరి ఓబయ్య మనవరాలు ఓని కార్యక్రమంలో కడప నగర మేయర్ సురేష్ బాబు, రాజంపేట వైసీపీ ఇంచార్జ్ ఆకేపాటి అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. మాధవరం శివారులోని



కనకదుర్గ ఫంక్షన్ హాల్ నందు బుధవారం వైసీపీ నాయకుడు చేపూరి ఓబయ్య మనవరాలు ఓని కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు రాజంపేట కౌన్సిలర్లు, మాధవరం -1 సర్పంచ్ అవ్వారు జానకిరామయ్య, సిద్దవటం మండల వైసీపీ నాయకులు కే. వి సుబ్బయ్య, మేరువ ప్రసాద్, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు

– టూ టౌన్ సీఐ యుగంధర్

ప్రొద్దుటూరు(సూర్య వాస్తవం): అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని టూ టౌన్ సీఐ యుగంధర్ తెలిపారు. బుధవారం టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఆయన సీఐగా బాధ్యతలు స్వీకరించారు. ప్రొద్దుటూరు ట్రాఫిక్ సిఐగా వున్న ఆయన బదిలీపై వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన



అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారం వేగవంతం అయ్యేందుకు కృషి చేస్తానన్నారు. అసాంఘిక కార్యక్రమాల నిర్మూలనకు చర్యలు చేపడతామన్నారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, ప్రజలు కూడా వారికి అసాంఘిక కార్యక్రమాల నిర్వహణపై సమాచారం తెలిస్తే తమ దృష్టికి తీసుకు వచ్చి అసాంఘిక కార్యక్రమాల నిర్మూలనకు సహకరించాలని పిలుపునిచ్చారు.

## జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత సోదరులకు సన్మానం

ప్రొద్దుటూరు (సూర్య వాస్తవం): 10వ జాతీయ చేనేత దినోత్సవ సందర్భంగా బుధవారం ప్రొద్దుటూరు పట్టణంలోని 39, 40, వార్డులలోని చేనేత సోదర సోదరీమణులు గుర్రప్ప, శ్రీనివాసులు, లక్ష్మయ్య, సుబ్బమ్మ, వెంకట సుబ్బమ్మ లను భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా పాల్గొన్న బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. చేనేతలకు గౌరవాన్ని కల్పించడంతో పాటు, చేనేత రంగాన్ని ప్రాచుర్యంలోకి తీసుకువచ్చేందుకు 2015లో కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ఆగస్టు 7వ తేదిని చేనేత దినోత్సవంగా ప్రకటించిందని వివరించారు. కావున చేనేతలు అధికంగా ఉన్న ప్రొద్దుటూరు పట్టణంలో తాము చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని పలువురు చేనేత సోదరులను సన్మానించామని వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర కోశాధికారి సివి. జయలక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షుడు భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నరేంద్ర రావు, పట్టణ ప్రధాన కార్యదర్శి పరమేశ్వర రావు, ఓబీసీ మోర్చా పట్టణాధ్యక్షుడు చెన్న మోహన్, ప్రధాన కార్యదర్శి హరికృష్ణ, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు కుమారి, బీజేపీ సీనియర్ నాయకులు యాదవ్, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.



## సీబీఎన్ ట్రస్ట్ చైర్మన్ అభినేత్ర కి నామినేటెడ్ పదవి ఇవ్వాలని ముఖ్య మంత్రి కి వినతి పత్రం

రాజంపేట(సూర్య వాస్తవం): ముఖ్య మంత్రి నారా చంద్రబాబ ని కలిసిన సీబీఎన్ ట్రస్ట్ చైర్మన్ అభినేత్ర ఈ సందర్భంగా నామినేటెడ్ పదవులలో తమకి న్యాయం చేయాలనీ తాను పార్టీ కోసం అనేక కార్యక్రమాలు చేశానని, వాటిలో ముఖ్యంగా జన్మభూమి కార్యకలాపాలలో చంద్రబాబు పుట్టినరోజు



తెలుగుదేశం పార్టీ నేతలు పుట్టినరోజు సందర్భంగా అన్నదానాలు హెల్పింగ్ హాండ్స్ ద్వారా విద్యార్థులకు విద్యా సామాగ్రి, అప్పటి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను చైతన్యం చేయడం 10000 మందికి సభ్యత్వాలు చేయడం, 24 గంటలకు పార్టీ కోసం సేవ చేస్తూ అదే పనిగా పెట్టుకుని, పార్టీ కోసం కష్టపడ్డాడు 2009 నుంచి 2024 వరకు అ రోజు నుంచి ఈ రోజు వరకు తథానంతరం సాయం చేస్తూ.. పార్టీ కోసమే చంద్రబాబు అరెస్టుపై నిరసన కార్యక్రమాలు చేపట్టి తన బంధువులు మిత్రుల శ్రేయోభిలాషులు అందరినీ ఏకం చేసి, చిన్నపాటి కార్యకర్తలకు అండగా నిలిచారు. తెలుగుదేశం పార్టీ ప్రతి కార్యక్రమాలతో నిత్యం ప్రజల మధ్యలో మెలగడం ప్రతి కార్యక్రమంలోనూ పాల్గొనడం, అదే పనిగా పార్టీ కోసమే కష్టపడుతూ కుటుంబాన్ని వదిలి తెలుగుదేశం పార్టీ కోసమే సేవ చేస్తూ.. చంద్రబాబు కోసమే సేవ చేస్తూ.. చంద్రబాబు నాయుడుపై తనకున్న అభిమానాన్ని అభినేత్ర వర్గానికి తెలియజేస్తూ.. కడప జిల్లాలో ముఖ్యంగా రాజంపేట రైల్వే కోడూరు తన వంతు ప్రజలకు చెప్పి ఓట్లు వేయించాడు. తాజాగా 2024 ఎన్నికల్లోను తనదైన రీతిలో ఇంటింట ప్రచారం నిర్వహించి తెలుగుదేశం పార్టీ గెలుపు సాధనగా కృషి చేశారు. చంద్రబాబు వీరాభిమానిగా రైల్వే కోడూరు నియోజకవర్గం రాజంపేట అన్నమయ్య జిల్లా ఉమ్మడి కడప జిల్లాలలో పేరుగాంచిన అభినేత్ర పలు మార్లు చంద్రబాబును కలిసి రైల్వే కోడూరు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని, 2009 సంవత్సరంలో 2014 సంవత్సరంలో 2024 సంవత్సరంలో అడిగాను. కొన్ని పరిస్థితుల వల్ల కుదరలేదు ఆకాంక్షను అప్పటికి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని చంద్రబాబు అభినేత్రకు చెప్పడంతో చంద్రబాబు సూచనతో పార్టీ గెలుపు కోసం కృషి చేశాడు. తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు జి. అభినేత్ర కి తగిన పదవి ఇచ్చి ప్రజలకు సేవ చేయాలన్న అభినేత్ర ఆకాంక్షను అధినాయకత్వం చంద్రబాబు లోకేష్ బాబు అచ్చం నాయుడు పరిశీలించి, తగిన పదవి ఇవ్వాలని బహుజనులలోని అభినేత్ర అభిమానులు, అభినేత్ర బంధువర్గం స్నేహితులు కోరుచున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి తెలుగుదేశం పార్టీకి ఈ రోజు వరకు విధేయులుగా ఉంటున్న నాకు పార్టీలో తగిన స్థానం ఇవ్వాలని వినతి పత్రం అందజేశారు. తమ నాయకుడు మీద అభిమానం తో చేతికి వేసుకున్న తాటుని చూసి బాబు సంతోషం వ్యక్తం చేయడం జరిగింది అన్నారు. తప్ప కుండా న్యాయం చేస్తానని అభినేత్రకి బాబు హామీ ఇవ్వడం జరిగింది అన్నారు.

## ఈ పంట నమోదు డిజిటల్ క్రాప్ బుకింగ్ సమన్వయంతో సూక్ష్మ ప్రణాళికలు పూర్తి చేయాలి

– బద్వేల్ సహాయ వ్యవసాయ సంచాలకుడు నాగరాజ

సిద్దవటం(సూర్య వాస్తవం): ఈ పంట నమోదు డిజిటల్ క్రాప్ బుకింగ్ ను రెవిన్యూ, వ్యవసాయశాఖ సిబ్బంది సమన్వయంతో సూక్ష్మ ప్రణాళికలు



పూర్తి చేయాలని బద్వేల్ సహాయ వ్యవసాయ సంచాలకులు నాగరాజ తెలిపారు. మండల కేంద్రమైన సిద్దవటం తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం ఈ - పంట జాయింట్ అజమాయిషీ పై రెవిన్యూ, వ్యవసాయశాఖ సిబ్బందితో సమన్వయ సమావేశం నిర్వహించారు. తహశీల్దార్ మురాషావలి, మండల వ్యవసాయ అధికారి రమేష్ రెడ్డి, ఉద్యాన అధికారి భరత్ రెడ్డి, సహాయ గణన అధికారి, గ్రామ రెవెన్యూ అధికారులు, బద్వేల్ సహాయ వ్యవసాయ సంచాలకులు పాల్గొన్నారన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ పంట నమోదు డిజిటల్ క్రాప్ బుకింగ్ రెవిన్యూ, వ్యవసాయ అధికారులు, సమన్వయంతో సూక్ష్మ ప్రణాళికతో సకాలంలో పూర్తి చేయాలన్నారు. సాంకేతిక అంశాలపై అవగాహన కల్పించామన్నారు. సందేహాలను నివృత్తి చేయడం జరిగిందన్నారు. సామాజిక తనిఖీ ఉంటుందన్నారు. వీఆర్వో, వీఏఏ అథంటికేషన్ సజావుగా సకాలంలో పూర్తి చేయాలని



సిబ్బందికి సూచించామన్నారు. పంటలు సాగు చేసిన ప్రతి ఎకరా, సర్వే నంబర్లో ఈ పంట నమోదు చేయాలని సూచించడం జరిగిందన్నారు. ఏ పంట సాగు చేశారో ఆ పంటను మాత్రం, రకం పేరు కూడా నమోదు అత్యంత జాగ్రత్తగా చేయాలన్నారు. అనంతరం ఏపీ వ్యవసాయ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, వ్యవసాయ ప్రత్యేక కమిషనర్ నిర్వహించిన రాష్ట్ర స్థాయి దృశ్య మాధ్యంలో పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.


# ఖరీఫ్ సీజన్ పంటల నమోదు తప్పనిసరి

– మండలం వ్యవసాయ అధికారి. పి. అమర్నాథ్ రెడ్డి

దువ్వూరు(సూర్య వాస్తవం): ఖరీఫ్ సీజన్2024 సంవత్సరం గాను పంటల నమోదు ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని మండలం



వ్యవసాయ అధికారి పి. అమర్నాథరెడ్డి తెలిపారు. ఖరీఫ్ సీజన్లో పంట వేసిన రైతులందరూ ఈ - పంట ద్వారా ఆయా పంటలను నమో చేసుకోవాలని రైతులకు సూచించారు, దీని కొరకు మీ గ్రామం పరిధిలో రైతు సేవ కేంద్రాలను సంప్రదించాలని తెలియజేశారు, మినుము పంట వేసిన రైతులు పంట 45 - 50 రోజుల వయసులో ఉన్నందున త్వరితిగతిన పంట నమోదు చేసుకోగలరని తెలిపారు. మండలంలో ఇరవై ఒక్క రెవిన్యూ గ్రామాల పరిధిలోని రైతులు వేసిన పంటను నమోదు చేసుకోవాలన్నారు. పంట నమోదు చేసుకోవడం వలన రైతులు పంట నష్టం. పరిహారం, అలాగే సున్నా వడ్డీ, వంటి పంట రుణాలు పొందవచ్చని తెలిపారు, కావున రైతులు దగ్గర్లో ఉన్న రైతు సేవ కేంద్రాల్లో ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం తీసుకెళ్లి ఏఈఓ లను సంప్రదించాలని రైతులను కోరారు. అలాగే వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్




సెక్రెటరీ బూడితి రాజశేఖర్, కమిషనర్ ఢిల్లీ రావు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్లో మండలంలోని వ్యవసాయ శాఖ అధికారులు అందరూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉన్నతాధికారులు ఈ పంట నమోదు గురించి క్లుప్తంగా వివరించారని వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి తెలిపారు.

## నూతన ముఖద్వారం, సపటను ప్రారంభించిన ఎమ్మెల్యే వరద

ప్రొద్దుటూరు(సూర్య వాస్తవం): స్థానిక పాత మార్కెట్లోని శ్రీ మహాలక్ష్మి సమేత చెన్నకేశవ స్వామి ఆలయ ప్రాంగణం నందు సపట పూర్తిగా దెబ్బతిన్నందున ఆలయానికి వచ్చిపోయే భక్తులకు అసౌకర్యంగా ఉన్నదని పట్టణంలోని పలువురు



దాతల నుండి చందాలను వసూలు చేసి 50లక్షల రూపాయలతో దసరా ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన ముఖద్వారం, సపటను బుధవారం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరె డ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన దాతలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి, నాయకులు మెట్టుపల్లె రామచంద్రారెడ్డి, మార్తల లక్ష్మిరెడ్డి, వద్ది బాలుడు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్డీఏ ముస్లిం జేఏసీ ఏర్పాటు

- రాష్ట్ర అధ్యక్షుడిగా సయ్యద్ ఖలీఫాతుల్లా బాషా ఏక గ్రీవ ఎన్నిక

కడప ప్రతినిధి(సూర్య వాస్తవం): విజయవాడ కేంద్రంగా హెూటల్ ఐలాపురంలో ఎన్డీఏ (తెలుగుదేశం, బీజేపీ, జనసేన) రాష్ట్ర స్థాయి ముస్లిం నాయకులు జరిపిన సమావేశం నందు రాష్ట్ర ముస్లింలు గతంలో 2019 నుంచి 2024 ఏప్రిల్ వరకు



వైఎస్ఆర్సీపీ సంక్షేమ పథకాలు ఎలక్షన్లకు ముందు తమ మేనిఫెస్టోలో ముస్లింల కొరకు భారీగా ప్రకటించి ఏ ఒక్క పథకము ఇవ్వకపోగా, 2019 తర్వాత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉండి ముస్లింల కోసం ఏర్పాటు చేసినటువంటి పథకాలకు మించి ఇస్తానని వాగ్దానం చేసి అప్పట్లో ఉన్న పథకాలు కూడా తీసివేసి ముస్లింలకు తీరని అన్యాయం చేయడం జరిగింది. ముఖ్యంగా విద్య వైద్యం యువతకు మహిళలకు సంబంధించిన అభివృద్ధి పథకాలు ఇవ్వకపోగా తాను ఇస్తానన్న పథకాలు కూడా ఎక్కడా లేని నిబంధనలు పెట్టడం ముస్లింలకు అర చేతుల వైకుంఠం చూపించడం జరిగింది తప్ప, ఎటువంటి అభివృద్ధి కార్యక్రమం చేయలేదు దీనివల్ల ముస్లిం సమాజం చాలా నష్టపోయింది అంతేకాక ముఖ్యంగా విద్యార్హత లేని యువతీ యువకులు సంక్షేమ పథకాలు అందుకోలేక పోవడం ముస్లింలకు పూర్తిస్థాయి మొండి చేయి చూపించడం 2024లో జరిగిన ఎన్నికల్లో వైఎస్ఆర్సీపీకి ముస్లింలు గుణపాఠం చెప్పడం జరిగింది. ఇప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ జనసేన కూటమిగా ఏర్పడి అత్యధిక ఆధిపత్యంతో ఎన్డీఏ విజయ డంక మోగించి అధికారంలోకి వచ్చింది. ఈ సందర్భంగా ఎన్డీఏ కూటమి పార్టీలలో ఉన్న ముస్లిం నాయకులు కొద్ది మంది సమీక్ష జరిపి, రాష్ట్రంలో ఎన్డీఏ పార్టీలకు అనుబంధంగా వారు చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో ప్రజల్లో తీసుకెలుతా. ఎన్డీఏ కూటమి 2024 ముస్లిం మైనార్టీలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని స్నేహపూర్వక వాతావరణంలో సాధించుకుంటుందని, త్వరలో ఎన్డీఏ కూటమి నియమిస్తున్న నామీనేటేడ్ పదవులు జానాభా ప్రాతిపదికన పార్టీలలో సభ్యత్వం కలిగి పార్టీల గెలుపు కోసం మైనార్టీ శాఖలో అహర్నిశలు కష్టపడినటువంటి కార్యకర్తలకు, నాయకులకు విస్మరించకుండా వారికే పదవులు ఇవ్వాలని, పార్టీకి సంబంధం లేని సంస్థల వారు సూచించే వారికి కాకుండ పార్టీని నమ్ముకుని పార్టీ కోసం పని చేసిన వాళ్లకి ఇవ్వాలని కూడా ఇండియన్ ముస్లిం జాబ్ డిమాండ్ చేయడమే కాకుండా, త్వరలో ఎన్డీఏ పార్టీల కూటమి అధిష్టాన నాయకులతో కలిసి చర్చించి వినతిపత్రం ఇవ్వడం జరుగుతుందని, రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన షేక్ ఖలీఫతుల్లా భాష పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నవాబ్ జాకీర్ హుస్సేన్, షేక్ ఇమామ్ బాషా, ఆలీ అహ్మద్, షేక్ రఫీ, షేక్ తాజోద్దీన్, అయూబ్ ఖాన్, ఆరిఫుల్ల, ఎండీ. ఫజల్, ఎండీ. సాజిద్, మౌలాబేగ్, నజీర్, ఖయ్యూమ్, మీర్జాబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రక్క రాష్ట్రాలలో మాదిరిగా ఏపీలో నేతన్నలను ఆదుకోవాలి

ప్రొద్దుటూరు(సూర్య వాస్తవం): ప్రక్క రాష్ట్రాలలో మాదిరిగా ఏపీలో నేతన్నలను ఆదుకోవాలని బీజేపీ ప్రొద్దుటూరు అసెంబ్లీ కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. బుధవారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా స్థానిక బీజేపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేనేత కార్మికుల సంక్షేమం, అభివృద్ధి కోసం, వారి నేర్పరితనం ప్రపంచానికి చాటి చెప్పే ఉద్దేశ్యంతో 2015వ సంవత్సరంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆగస్టు 7ను జాతీయ చేనేత దినోత్సవంగా గుర్తించిందన్నారు. మన రాష్ట్రం నుండి తమిళనాడు, కేరళ లకు చేనేత ఉత్పత్తులు ఎగుమతి అవుతున్నాయని, అక్కడ చేనేత పరిశ్రమలకు ప్రభుత్వాలు అందించే మారిటోరియంతో అభివృద్ధి చెందారని, కర్నాటకలో పవర్ లూమ్ కొనుగోలుకు రాష్ట్ర ప్రభుత్వం 6 నుండి 8 లక్షల సబ్సిడీ, మిగిలిన మొత్తం వడ్డీ లేకుండా అందజేసి వారిని అందుకుంటున్నాయన్నారు. ఏపీలో చేనేతల సంక్షేమం, అభివృద్ధి కోసం ఏ అభివృద్ధి కార్యక్రమం, పథకాలు అమలు కావటం లేదన్నారు. జిల్లాలోని నాయకులకు చేనేత పట్ల అవగాహన లేకపోవటం దురదృష్టకర మన్నారు. చేనేతలు అవసాన దశలో కూడా జీవనాన్ని సాగిస్తున్నారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీ ఇవ్వటం వలన చేనేత రంగం మెరుగు పడుతుందని వివరించారు. ప్రొద్దుటూరు నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న నాయకులు చేనేతలను ఆదుకోవటానికి ముందుకు రావాలన్నారు. కూలీ కుడా గిట్టుబాటు కాని పరిస్థితులలో చేనేత కార్మికులు ఉన్నారన్నారు. పవర్ లూమ్స్ వలన అప్పులు పెరిగాయే తప్పా ఆదాయం మాత్రం తగ్గిందన్నారు. దేశంలో వ్యవసాయ రంగం తర్వాత అధిక జనాభా ఆధారపడి వున్న ఈ చేనేత రంగాన్ని ప్రోత్సహిస్తే మరింత మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా జనరల్ సెక్రెటరీ నాగమల్ల నాగరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి వద్ది వెంకటసుబ్బయ్య, సీనియర్ బీజేపీ నాయకులు శరత్ కుమార్ బాబు, పల్లా శ్రీనివాసులు, పల్లా వెంకటసుబ్బయ్య, రామచంద్ర, తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ చే క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

కుప్పం, ఆగస్టు 7(సూర్య వాస్తవం): కుప్పం మునిసిపాలిటీ పరిధిలోని పరమ సముద్రంలో క్రికెట్ టోర్నమెంట్ ను బుధవారం టీడీపీ కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ యువతతో కలిసి క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నేటి యువత చరవాణిలో క్రీడలు




ఆడుతున్నారని, అది మానసికంగా కృంగదీస్తుంది తప్ప శారీరక పటుత్వానికి చరవాణిలో ఆడే ఆటలు ఉపయోగపడవని అన్నారు. అలా కాకుండా ప్రతి ఒక్కరూ మానసిక, శారీరక, ఆరోగ్యం కోసం క్రీడలు ఆడాలని సూచించారు. క్రీడలు ఆడటం వల్ల మానసికంగా, ఆరోగ్యంగా ఉంటారన్నారు. క్రీడల్లో రాణిస్తే పై చదువుల తర్వాత క్రీడా కోటాలో ఉద్యోగ అవకాశాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తాయన్నారు. అందుకే యువత క్రీడలపై దృష్టి సారించి ఆరోగ్యాన్ని పెంచుకోవాలని, శారీరకంగా దృఢంగా ఉండాలని కోరారు. ఉదాహరణకు ఇప్పుడు ప్యారిస్లో జరుగుతున్న ఒలింపిక్ క్రీడలలో మన దేశానికి పేరు ప్రఖ్యాతలు తెస్తున్న విజేతలు ఎందరో ఉన్నారని అలాంటి విజేతలను స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షుడు రాజ కుమార్, కుప్పం మాజీ సర్పంచ్ పి. గోపీనాథ్, పరమ సముద్రం గ్రామస్తులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నేతలు పాల్గొన్నారు.

## నియోజకవర్గ సమస్యలు పరిష్కరించండి

### – సీఎంకు ఎమ్మెల్యే ఆరణి వినతి

తిరుపతి ప్రతినిధి(సూర్య వాస్తవం): నియోజకవర్గంలోని సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు. ఈ మేరకు బుధవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గ సమస్యలను సీఎం



దృష్టికి తీసుకెళ్లారు. స్మార్ట్ సిటీ కార్పొరేషన్ కు రాష్ట్ర వాటా నిధుల విడుదల, నగర అభివృద్ధి, మాస్టర్ ప్లాన రోడ్ల కారణంగా భూమి కోల్పోయి పరిహారం అందని వారికి టీడీఆర్ బాండ్ల మంజూరు నిధులు విడుదల చేయాలని కోరారు. శెట్టిపల్లి భూ సమస్య, టీటీడీ అభివృద్ధి పనులు, తిరుపతి – తిరుమలకు నీటి సరఫరా పెంపు, అన్నా క్యాంటీన్ ల పెంపు ప్రతిపాదనలను తెలియజేశారు. అలాగే అధికారుల పోస్టింగ్, బదిలీలు, గత ఐదేళ్లలో ఎన్డీ ఏ కూటమి నేతలపై పెట్టిన కేసులను ఎత్తివేత్తపై సీఎంతో సుదీర్ఘంగా చర్చించారు. వీటిపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కృతజ్ఞతలు తెలిపారు.

## యాదవుల సంక్షేమానికి నిరంతర కృషి చేస్తా

### – రాష్ట్ర అధ్యక్షుడు శంకర యాదవ్

తిరుపతి ప్రతినిధి(సూర్య వాస్తవం): రాష్ట్రంలోని యాదవుల సంక్షేమమే లక్ష్యంగా నిరంతర కృషి చేస్తా, యువత అభ్యున్నతికి సైతం తన వంతు కృషి చేస్తానని ఏపీ అఖిలభారత యాదవ్ యువజన మహాసభ రాష్ట్ర



అధ్యక్షుడు శంకర్ యాదవ్ తెలిపారు. బుధవారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యాదవ యువజన మహాసభ జిల్లాస్థాయిలో సంఘం బలోపేతానికి, తాను చేసిన కృషిని గుర్తించి జాతీయ రాష్ట్రస్థాయి నాయకులు తనకు రాష్ట్రస్థాయి బాధ్యతలు ఇవ్వడం సంతోషకరమన్నారు. తన నియామకానికి సహకరించిన జాతీయ రాష్ట్ర స్థాయి నాయకులకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మహాసభ బలోపేతంతో పాటు యాదవ సామాజిక వర్గం అభ్యున్నతి కోసం చేపట్టే కార్యక్రమాలకు యాదవులందరూ సాకారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా యాదవ యువజన సంఘం నేతలు శంకర యాదవ్ ను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ్ మహాసభ ప్రతినిధులు రాజేష్ యాదవ్, సుబ్బు యాదవ్, హరి యాదవ్, సునీల్ యాదవ్, ఉదయ్ యాదవ్, పూర్ణ యాదవ్, చిరంజీవి యాదవ్, మోహన్ యాదవ్ పాల్గొన్నారు.

## సాయిబాబాకు వెండి ఆభరణాలు, నగదు వితరణ

తిరుపతి ప్రతినిధి(సూర్య వాస్తవం): కొంకా వీధిలో వెలిసిన శ్రీ ద్వారకామాయి శ్రీ షిర్డి సాయిబాబా సేవా సమాజ వారు సాయిబాబా మందిరంకు కేతి రెడ్డి, పద్మ, పల్లవి కుటుంబం రెండు లక్షలు విలువ చేసే వెండి ఆభరణాలను వితరణ చేశారు. అలాగే బి. గుండాల రెడ్డి కుటుంబ సభ్యులు సాయి మందిరానికి రూ. 1, 00, 116లు విరాళంగా బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సాయి బాబా మందిరం గౌరవాధ్యక్షుడు మబ్బు దేవనారాయణ రెడ్డి, కార్పొరేటర్ కుడితి సుబ్రమణ్యం, బాలకృష్ణ, దుర్గం శ్రీను, మర్ధం శివ, పి. విజయలక్ష్మి, సి. రమేష్, కె. హరిబాబు, బి. కళావతి, కె. ప్రభాకర్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## శిశువుకు తల్లి పాలు ఆరోగ్యామృతం : స్విమ్స్ డైరెక్టర్ డా. ఆర్ వి కుమార్

తిరుపతి ప్రతినిధి(సూర్య వాస్తవం): నవ జాత శిశువుకు తల్లి పాలు అమృతం లాంటిదని, పుట్టిన వెంటనే శిశువుకు తల్లి పాలు పట్టించడంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్ వి కుమార్ తెలిపారు. తల్లి పాలు వారోత్సవాల్లో భాగంగా రోటరీ క్లబ్, సిమ్స్ పీడియాట్రిక్స్, గైనకాలజిస్ట్ విభాగాల ఆధ్వర్యంలో బుధవారం తల్లి పాలపై అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రిన్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్ వి కుమార్ మాట్లాడుతూ.. పుట్టిన వెంటనే గంటలోపు శిశువుకు తల్లి పాలు పట్టడంతో సంపూర్ణ ఆరోగ్యం, వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. మొదట ఆరు నెలలు శిశువుకు తల్లి ముర్రి పాలు సంపూర్ణ ఆహారమన్నారు. తద్వారా శిశువుకు నిమోనియా, అతిసార వంటి ప్రమాదకరమైన వ్యాధుల నుంచి కాపాడుకోవచ్చునని తెలియజేశారు. పిడియాట్రిక్స్ విభాగాధిపతి డా. పునీత్ మాట్లాడుతూ.. తల్లి పాలే బిడ్డకు మొట్టమొదటి వ్యాక్సిన్, బిడ్డకు అమ్మ పాలు వరం – సురక్షితం, పౌష్టికాహారం, అన్ని పోషకాలు అందించి




రోగాల నుండి రక్షించే అమృతం అని, పోతపాలకంటే తల్లి పాలు త్రాగే పిల్లలు బలంగా తెలివిగా ఉంటారని పేర్కొన్నారు. గైనకాలజీ విభాగాధిపతి డా. మాలతి మాట్లాడుతూ.. పాలు ఎక్కువగా ఉండి ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేని తల్లులకు పాల దానంపై అవగాహన కల్పించి వారి నుండి పాలను సేకరించి, సురక్షితమైన పాలుగా నిర్ధారించిన తరువాత తల్లి పాలు లేని ఇవ్వలేని చిన్నారులకు ఉచితంగా అందించాలని పిలుపునిచ్చారు. రోటరీ క్లబ్ ప్రాజెక్టు చైర్మన్ టి. దామోదరం మాట్లాడుతూ.. తిరుపతి రోటరీ తల్లి పాల నిధి ద్వారా ఇప్పటి వరకు 321 మంది తల్లుల ద్వారా పాలను సేకరించి, వీటిని దాదాపు 600 మంది పిల్లలకు పట్టించామని తెలిపారు. తల్లులు బిడ్డలకు పాలు ఇవ్వగ మిగిలిన పాలను దానం చేయడం ద్వారా తల్లి పాలు అవసరమైన చిన్నారులకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ ఆర్ఎంఓ డా. కోటి రెడ్డి, గైనకాలజి డా. మృదుల, డా. సాగరిక, డా. శిల్పా, డా. ఇందుజ. డా.సన, డా. సువృతి, డా. సుమన, డా. రామ్ మోహన్ రెడ్డి. సీనియర్ రోటరియన్ టి. శేషయ్య రోటరి క్లబ్ సభ్యులు, స్విమ్స్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల సహకారంతో నగర పరిశుభ్రత

### – అన్నా క్యాంటీన్లు పరిశీలించిన కమిషనర్ మౌర్య

తిరుపతి ప్రతినిధి(సూర్య వాస్తవం): నగర ప్రజల సహకారంతో మరింత పరిశుభ్రతగా ఉండేందుకు ప్రజలు తమ వంతుగా సహకరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ నారపరెడ్డి



మౌర్య కోరారు. బుధవారం నగరంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన అందికారిక ఫ్లెక్సీ లు, హోర్డింగ్స్ ను టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి పరిశీలించి, అనుమతులు ఏ మేరకు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. డివైడర్ల పై, అనదికారిక బోర్డులు వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. పునః ప్రారంభోత్సవానికి సిద్దం చేస్తున్న అన్నా క్యాంటీన్లు పరిశీలించి, పెండింగ్ పనులు సాయంత్రం లోపు పూర్తి చేయించాలని ఆదేశించారు. నగరంలో ఖాళీ స్థలాలు చాలా అపరిశుభ్రంగా ఉన్నాయని, వీటి వలన ప్రజలకు వ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. వెంట ఆ స్థలం యజమానులకు నోటీసులు ఇచ్చి శుభ్రం చేయించాలని, లేకుంటే వారికి గడువు ఇచ్చి ఆలోపు చేయకపోతే జరిమానాలు విధించాలని అధికారులను ఆదేశించారు. నగరం పరిశుభ్రంగా ఉండాలంటే ప్రజలు కూడా తమవంతు సహకరించాలని ఎక్కడబడితే అక్కడ చెత్త వేయకుండా మే ఇంటి వద్దకు వస్తున్న తమ సిబ్బందికి ఇచ్చి సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. కమిషనర్ వెంట అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, మునిసిపల్ ఇంజినీర్ వెంకట్రామి రెడ్డి, డిఈ. శ్రావణి, డీసీపీ శ్రీనివాసులు రెడ్డి, ఏసీపీ బాల సుబ్రమణ్యం, హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్ రెడ్డి ఉన్నారు.

## రేపు మహతిలో రంగస్థలి కళోత్సవాలు

తిరుపతి ప్రతినిధి(సూర్య వాస్తవం): రాయలసీమ రంగస్థలి 34వ వార్షికోత్సవంలో భాగంగా మహతి కళాక్షేత్రంలో ఈనెల 9వ తేదీ నుంచి 11వ తేదీ వరకు శాస్త్రీయ, జానపద నృత్య కళోత్సవాలను మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు రంగస్థలి కార్యదర్శి కేఎన్. రాజా తెలిపారు. బుధవారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసి మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కళోత్సవ నృత్య పోటీలు ప్రతి రోజు ఉదయం 10 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు కళోత్సవాలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ, ఆంధ్ర రెండు




తెలుగు రాష్ట్రాల నుంచి వందలాది మంది కళాకారులు హాజరై శాస్త్రీయ, జానపద నృత్య ప్రదర్శనలు చేపడతారని తెలిపారు. అలాగే ప్రతి రోజు శ్రీకృష్ణ దేవరాయ కళా దర్బార్ పేరుతో నిర్వహించే సమావేశానికి పలువురు ప్రముఖులు హాజరై శ్రీకృష్ణ దేవరాయల పాలన వైభవాన్ని, విశిష్టతను గురించి తెలియజేయడం. జరుగుతుందన్నారు. అలాగే సంగీత, సాహిత్యం వంటి సేవా రంగాలలో నిష్ణాతులైన వారికి శ్రీకృష్ణదేవరాయ పురస్కారాలతో సత్కరించనున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు నగదుతో పాటు జ్ఞాపికలను అందజేయడం జరుగుతుందన్నారు. మూడు రోజుల పాటు జరిగే రంగస్థలి కళోత్సవాలకు కళాకారులు, కళా పోషకులు, కళాభిమానులు, ప్రజలందరూ హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో రంగస్థలి చైర్మన్ గుండాల గోపినాథ్ రెడ్డి, ప్రతినిధులు కొత్తపల్లి మునిరత్నం, జగన్నాథం, సుబ్రమణ్యం రెడ్డి, రామారావు, చెంగారెడ్డి పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికులపై వేధింపులు మానుకోవాలి : సీఐటీయూ

తిరుపతి ప్రతినిధి(సూర్య వాస్తవం): ప్రాంతీయ వ్యవసాయ కళాశాల కాంట్రాక్ట్ కార్మికులపై వేధింపులు మానుకోవాలని సీఐటీయూ డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని బుధవారం కళాశాల మెయిన్ గేటు వద్ద నుంచి కార్మికులతో ర్యాలీగా వెళ్లి ఏడిఆర్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు జి. బాల సుబ్రమణ్యం, జిల్లా కార్యదర్శి ఎస్. జయచంద్ర మాట్లాడుతూ.. పని ప్రదేశాల్లో మహిళా కార్మికులపై వేధింపులు అధికమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. పనిచేస్తున్న కార్మికులకు మధ్య వ్యత్యాసాలు చూపిస్తూ కార్మికులను తొలగించే ప్రయత్నాన్ని యాజమాన్యం చేస్తున్నదని ఆరోపించారు. సీనియార్టీ లేకుండా ఎవరికి పడితే వారికి పని ఇవ్వడం జరుగుతున్నదని, ఇదేమని ప్రశ్నించినటువంటి వాళ్ళపై దూషణలతో కొనసాగుతున్నదని విమర్శించారు. గత నాలుగు నెలల నుంచి వేతనాలు ఇవ్వడం లేదని, ఆకలితో అలమటిస్తున్నటువంటి పరిస్థితిని ఉందని అన్నారు. ఒకరోజు వేతనం కేవలం 345 రూ. మాత్రమే ఇస్తున్నారని, దాదాపు 175 మంది కూలీలు (వర్కర్లు) చాలీచాలని జీతాలతో తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. జాతీయ సెలవులు ఉన్నప్పటికీ యాజమాన్యం వాటిని అమలు చేయడం లేదని, యూనివర్సిటీ పరిధిలో పనిచేస్తున్న వర్కర్స్ అందరికీ గుర్తింపు కార్డును మంజూరు చేస్తామని గతంలో హామీ ఇచ్చారని, వాటిని అమలు చేయడం లేదని విమర్శించారు. వీటన్నిటిని ప్రశ్నించిన వారిపై దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని, ఇది మంచి పద్ధతి కాదన్నారు. పని ప్రదేశాల్లో మహిళలపై వేధింపులు మానుకోవాలని, సీనియారిటీ ప్రకారం వర్కర్స్ కు పనులు లోకి



తీసుకోవాలి, కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పెండింగ్ ఉన్న జీతాలు ఇవ్వాలని, జాతీయ సెలవులు కల్పించాలని డిమాండ్ చేశారు. నాయకులు ఏడిఆర్ కి వినతి పత్రాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు వేణుగోపాల్, చినబాబు, జి. నాగ వెంకటేష్, మునిరాజ, బుజ్జి, వ్యవసాయ కళాశాల యూనియన్ అధ్యక్షుడు పి. వరలక్ష్మి, మునిలక్ష్మీ, చంద్రమ్మ, అనురాధ, శుభ, రత్నమ్మ, సుబ్బు, నాగరాజు, చక్రి పాల్గొన్నారు.

## ఢిల్లీ ధర్నాను జయప్రదం చేయండి

### – బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజు పిలుపు

తిరుపతి ప్రతినిధి(సూర్య వాస్తవం): బీసీ కుల గణన చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఈనెల 9వ తేదీన ఢిల్లీలోని జంతర్ మంతర్లో చేపట్టే ధర్నాకు జిల్లాలోని బీసీలందరూ తరలి వచ్చి జయప్రదం చేయాలని ఏపీ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కల్లూరి నాగరాజ గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏళ్ల తరబడి బీసీ కుల గణనను ప్రభుత్వాలు పట్టించుకోకపోవడంతో బీసీలు అన్ని విధాల తీవ్ర స్థాయిలో నష్టపోతున్నారన్నారు. ప్రస్తుతం కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం తక్షణమే బీసీ కుల




గణన చేపట్టి జనాభా ప్రాతిపదికన వారికి అందాల్సిన సంక్షేమ ఫలాలు. సీజర్వేషన్ల కల్పనకు తోడ్పడాల్సిన అవసరం ఉందన్నారు. ఈమేరకు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసిన శంకర్రావు పిలుపు మేరకు ఢిల్లీలో ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా నుంచి సుమారు 250 మంది బీసీ నేతలు హాజరవుతారని తెలిపారు. బీసీ కుల గణననే లక్ష్యంగా చేపడుతున్న ధర్నాలో జిల్లాలోని బీసీలందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సోమశేఖర్, ప్రతినిధులు రామ్ కుమార్ నాడార్, మధు మార్గచారి, జగదీష్ పాల్గొన్నారు.

## చేనేతకు పూర్వ వైభవం తీసుకురావాలి

### – చేనేత కార్మికుడు యెర్రా మునికృష్ణయ్యకు సత్కారం

వరదయ్యపాలెం ప్రతినిధి(సూర్య వాస్తవం): భారతీయ సంప్రదాయ వృత్తి చేనేతను పరిరక్షించాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని, ఆదేశిగా చేనేత రంగానికి పూర్వ వైభవం తీసుకురావాలని చేనేత రంగాల ప్రతినిధులు కోరారు. వరదయ్యపాలెం మండలం, చావాలిలింగమనాయుడుపల్లిలో జాతీయ చేనేత దినోత్సవంను



ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చేనేతలు, సీనియర్ చేనేత కార్మికుడు యెర్రా మునికృష్ణయ్య ను చేనేతలు ఘనంగా సత్కరించారు. చేనేత కార్మిక యూనియన్ రాష్ట్ర కార్యదర్శి గులపల వెంకట రమణయ్య మాట్లాడుతూ భారతీయ సంప్రదాయ వృత్తి చేనేతను పరిరక్షించాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. జాతీయ చేనేత నాయకులు గుత్తి త్యాగరాజు మాట్లాడుతూ.. చేనేత సమస్యల పరిష్కారం కొరకు, చేనేత కార్మిక సంఘాలు, సహకార సంఘాల ప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేసి, చేనేత రంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కొరకు కృషి చేయాలన్నారు. చేనేత సహకార సంఘాలు ఎన్నికలు జరిపించాలని, ఆప్ కో సంస్థను అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. 2015 న ఆగస్టు 7వ తేదీన నరేంద్ర మోదీ మొదటిసారి జాతీయ చేనేత దినోత్సవం జరిపించడంతో, ప్రపంచ స్థాయిలో మరో సారి చేనేత వస్త్ర పరిశ్రమకు ప్రపంచ ఖ్యాతి దక్కిందన్నారు. చేనేత వాటి ఉప వృత్తులను గుర్తించి, అందరికి చేనేత సంక్షేమ పథకాలు అందజేయాలన్నారు. చేనేత వృత్తిలో జీవితాలు సాగించలేక అనేక మంది కనీస వేతనం కూడా గిట్టని సెక్యూరిటీ గార్డ్ లు, పెట్రోల్ పంపులు, హౌస్ కీపింగ్, కాంట్రాక్టు కార్మికులుగా మారి జీవనం సాగిస్తున్నారని, తిరిగి చేనేతకు పూర్వ వైభవం తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జీలగ రేవతి, జి మల్లీశ్వరి, సజ్జ విజయభాస్కర్, గులపల చంద్ర శేఖర్, యెర్రా ముని చంద్రయ్య, సజ్జ కిషోర్ పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

తిరుపతి ప్రతినిధి(సూర్య వాస్తవం): భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా తిరుపతి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో



బుధవారం జాతీయ చేనేత దినోత్సవాన్ని త్యాగ రాజ కళ్యాణ మండపంలో చేనేత కళాకారుల వస్త్రాల విక్రయ కేంద్రం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు యల్లాల మంజుల మాట్లాడుతూ.. దేశంలోని కొన్ని లక్షల చేనేత కుటుంబాలకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మరమగ్గాల కొనుగోలుకు వడ్డీ లేని రుణాలు చేనేత కార్మికులకు ఉచిత వసతి గృహాల నిర్మాణం, చేనేత కళాకారుల స్వయం సహాయక అమ్మక కేంద్రాలు వయోవృద్ధ చేనేత కార్మికులకు పెన్షన్ వంటి అనేక కార్యక్రమాలను గత పది సం.గా అమలు చేస్తుందని తెలియజేశారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు ప్రశాంతి మాట్లాడుతూ దేశంలో స్వదేశీ వస్తువుల కొనుగోలును ప్రోత్సహించే దాంట్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం చేనేత వస్త్రాల తయారీకి అవసరమయ్యే ముడి సరుకులపై పన్నుల శాతాన్ని కూడా తగ్గించిందన్నారు. చేనేత కార్మికులకు ముడి సరుకులు సులువుగా లభిమయ్యతట్లుగా చర్యలు చేపట్టిందని, దేశంలోని ప్రజలందరూ కూడా చేనేత వస్త్రాలను విరివిగా కొని చేనేత కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు కవిత, మహిళా మోర్చా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పట్టాలు ఇచ్చిన పేదలకు వెంటనే భూములు ఇవ్వాలి : సీపీఐ ఎంఎల్

తిరుపతి ప్రతినిధి(సూర్య వాస్తవం): నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇస్తామని పట్టాలిచ్చి 16 సం. అవుతున్నా ఇప్పటివరకు స్థలాలు ఇవ్వలేదని, ప్రభుత్వం స్పందించి పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వకపోతే సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ లబ్ధిదారులకు స్థలాలను కేటాయిస్తామని ఆ పార్టీ తిరుపతి నగర కార్యదర్శి పి వెంకటరత్నం స్పష్టం చేశారు. బుధవారం నారాయణపురంలోని ఐఎఫ్టియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలకులు ఓట్ల కోసం నిరుపేదలను ఇంటి స్థలాల పేరుతో మోసం చేస్తున్నారని మండిపడ్డారు. పేరుకు పట్టాలివ్వడం భూములు మాత్రం ఇవ్వకుండా దగా చేయడం రాజకీయ పార్టీలకు అలవాటుగా మారిందన్నారు. రాజీవ్ నగర్ పంచాయతీలోని 1286 మందికి రేణిగుంట మండలం, తండ్లం గ్రామం, సర్వే నెంబర్ 360 నుంచి 389 వరకు ఒక్కొక్కరికి 1. 5 సెంట్ల భూమిని కేటాయించారన్నారు. అయితే ఈ సర్వే నెంబర్లలో లేఅవుట్లు వేసినా పేదలకు స్థలాలు మాత్రం కేటాయించక పోవడం దుర్మార్గమని ఆయన మండిపడ్డారు. నిరుపేదలు సొంత ఇల్లు లేక అద్దె ఇంట్లో ఉంటూ అద్దెలు చెల్లించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. జిల్లా కలెక్టర్ దీనిపై సానుకూలంగా స్పందించి అర్హులైన నిరుపేదలకు ఇప్పటికైనా ఇంటి స్థలాలు ఇవ్వాలని లేకుంటే లబ్ధిదారులను వెంటబెట్టుకుని తామే వెళ్లి స్థలాలను కేటాయిస్తామని స్పష్టం చేశారు. రుద్ర గోపి మాట్లాడుతూ 2008లో అప్పటి మంత్రి ధర్మాన ప్రసాదరావు




మహతి ఆడిటోరియంలో పేదలకు ఇందిరమ్మ గృహాల పేరిట పట్టాలు ఇచ్చారన్నారు. 2009లో ఇంటి స్థలాల కోసం పెద్ద ఎత్తున పోరాటం చేయడం జరిగిందన్నారు. దీంతో అప్పటి కలెక్టర్, ఆర్డీఓ త్వరలోనే లబ్ధిదారులకు స్థలాలు కేటాయిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. అయితే ఆ హామీ ఇప్పటికే అమలు కాలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పట్టాదారులందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలని లేకుంటే ఆ స్థలాలను పేదలకు తమ పార్టీ ఆధ్వర్యంలో కేటాయిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు కే. రత్నమ్మ, రాణి, గౌరీ, రాములమ్మ పాల్గొన్నారు.

## పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో గేమ్ ఛేంజర్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో రూపొందుతోన్న భారీ బడ్జెట్ చిత్రం 'గేమ్ చేంజర్' మూవీ మీద ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్ బ్యానర్స్‌పై దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తోన్న ఈ సినిమాలో బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వాని హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఇప్పటికే వదిలిన పోస్టర్స్, 'జరగండి జరగండి..' సాంగ్ మినహా సరైన అప్డేట్ మాత్రం ఇప్పటి వరకు మేకర్స్ నుంచి రాలేదనే చెప్పుకోవాలి. ఈ విషయంలో నిరాశలో ఉన్న ఫ్యాన్స్‌కు.. ఇకపై అప్డేట్స్ బీభత్సంగా ఉంటాయనేలా హింట్ వచ్చేసింది. అవును.. ఈ సినిమాకు సంబంధించి తాజాగా మేకర్స్ ఓ అధికారిక అప్డేట్‌ను ఇచ్చారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ ముగించుకుని డబ్బింగ్ కార్యక్రమాలను జరుపుకుంటున్నట్లుగా.. అందుకు సంబంధించిన ఫొటోలతో మేకర్స్ శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ సంస్థ అధికారిక ప్రకటనను విడుదల చేసింది. దీంతో ఇప్పటి వరకు ఫ్యాన్స్‌కు ఉన్న అనుమానాలు తొలగినట్లయింది. ఇంత వరకు సినిమా షూటింగ్ ఏ స్టేజ్‌లో ఉందో తెలియందు. డిసెంబర్ రిలీజ్ అంటున్నారా? డిసెంబర్‌కి నిజంగా 'గేమ్ చేంజర్' విడుదల ఉంటుందా? అనే మెగాభిమానులకు ఈ అప్డేట్ కాస్త క్లారిటీని ఇచ్చినట్లయింది. దీంతో.. 'గేమ్ చేంజర్' ట్యాగ్‌ని వారు వైరల్ చేస్తూ.. ట్రెండింగ్‌లోకి తీసుకొచ్చారు. విలక్షణ నటుడు ఎస్.జె. సూర్య కూడా ట్విట్టర్ వేదికగా ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు యమా జోరుగా జరుగుతున్నట్లుగా వెల్లడించారు. రీసెంట్‌గా హీరోయిన్ కియారా అద్వానీ పుట్టినరోజును పురస్కరించుకుని 'గేమ్ ఛేంజర్' నుంచి ఆమె లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు మేకర్స్. చూపు తిప్పుకోవటం కష్టం అనేంత బ్యూటీగా కియారా ఈ లుక్‌లో కట్టి పడేసింది. ఇక లార్జర్ దేన్ లైఫ్ చిత్రాలను అబ్బురపరిచే రీతిలో తెరకెక్కించే శంకర్ ఇప్పటి వరకు తెరకెక్కించిన సినిమాలను మించేలా 'గేమ్ ఛేంజర్'ను రూపొందిస్తున్నట్లుగా మేకర్స్ చెబుతున్నారు. 'గేమ్ చేంజర్' సినిమాకు మ్యూజిక్ డైరెక్టర్ తమన్ సంగీత సారథ్యం వహిస్తున్నారు.



## రాజ్‌తో రిలేషన్‌షిప్... త్వరలోనే పెళ్లి


'ధూత'వెబ్ సిరీస్‌తో తెలుగు ప్రేక్షకులకు చేరువైన నటి ప్రియా భవానీ శంకర్ తాజాగా తన పెళ్లి గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాజ్ అనే వ్యక్తితో తాను దాదాపు పదేళ్ల నుంచి రిలేషన్‌లో ఉన్నానని తెలిపారు. వివాహ బంధంలోకి అడుగుపెట్టాలని ఎప్పటినుంచో అనుకుంటున్నామని.. వచ్చే ఏడాది తప్పకుండా పెళ్లి చేసుకుంటామన్నారు. సినీ పరిశ్రమలోకి రాక ముందునుంచే రాజ్‌తో నేను ప్రేమలో ఉన్నా. మేమిద్దరం విడిపోయామంటూ ఇప్పటికే ఎన్నోసార్లు వార్తలు వచ్చాయి. వాటిని పెద్దగా పట్టించుకోలేదు. ఇప్పటివరకూ నేను చాలామంది నటులతో కలిసి వర్క్ చేశా. వారితో ఉన్న స్నేహం కారణంగా.. పుట్టినరోజు, లేదా ఏదైనా స్పెషల్ డే వచ్చినప్పుడు వారికి విషెస్ చెబుతూ సోషల్‌మీడియాలో పోస్ట్ పెట్టేదాన్ని. అలా, పెట్టడమే ఆలస్యం.. వారితో నేను రిలేషన్‌లో ఉన్నానంటూ వార్తలు వచ్చేవి. అదృష్టంకొద్దీ ఇప్పుడు ఆ తారలకు పెళ్లి కూడా అయింది అని ఆమె నవ్వుతూ చెప్పారు. చెన్నైకు చెందిన ప్రియా భవానీశంకర్.. 'మేయాద మాన్'తో నటిగా తెరంగేట్రం చేశారు. 2023లో విడుదలైన 'కళ్యాణం కమనీయం'తో ఆమె తెలుగులోకి ఎంట్రీ ఇచ్చారు. సంతోష్ శోభన్ హీరోగా నటించిన ఆ సినిమా మిశ్రమ స్పందనలకే పరిమితమైంది. అనంతరం ఆమె 'ధూత'లో నాగచైతన్య సతీమణిగా కనిపించి ప్రేక్షకులను అలరించారు.






## సహాయక చర్యల కోసం పలువురు సినీతారలు

కష్టాల్లో ఉన్నవారికి చేయూత అందించడానికి నటుడు ప్రభాస్ ఎప్పుడూ ముందుంటారు. తాజాగా ఆయన మరోసారి తన గొప్ప మనసును చాటుకున్నారు. కేరళలోని వయనాడ్ జిల్లాలో చోటుచేసుకున్న విషాదాన్ని దృష్టిలో ఉంచుకుని భారీ విరాళాన్ని ప్రకటించారు. ఈమేరకు కేరళ సీఎం రిలీఫ్ ఫండ్‌కు ప్రభాస్ రూ.2 కోట్లు విరాళం ఇస్తున్నట్లు ఆయన టీమ్ తెలిపింది. దీనిపై సినీ ప్రియులు హర్షం వ్యక్తంచేస్తున్నారు. టాలీవుడ్ నుంచి అంత మొత్తంలో విరాళాన్ని చెల్లించిన హీరో ఆయనే కావడం విశేషమని నెటిజన్లు అనుకుంటున్నారు. ఆయన గొప్ప మనసుని మెచ్చుకుంటున్నారు. వయనాడ్ జిల్లాలో కొండచరియలు విరిగిపడి వందలాది మంది ప్రాణాలు కోల్పోయిన ఘటన అందరినీ కలచివేస్తోంది. సహాయక చర్యల కోసం పలువురు సినీతారలు ముందుకొచ్చి ఆపన్న హస్తం అందిస్తున్నారు. ఆ విషాద ఘటనపై స్పందించిన చిరంజీవి, రామ్‌చరణ్ రూ.కోటి విరాళంగా ప్రకటించారు. అల్లు అర్జున్ రూ.25 లక్షలు కేరళ సీఎం సహాయ నిధికి అందిస్తున్నట్లు తెలిపారు. హీరో సూర్య, ఆయన భార్య జ్యోతిక, సోదరుడు కార్తి సంయుక్తంగా రూ.50 లక్షలు, నయనతార – విఘ్నేశ్ శివన్ దంపతులు రూ.20 లక్షలు మలయాళ నటులు మమ్ముట్టి, ఆయన తనయుడు దుల్కర్ సల్మాన్ కలిపి రూ.35 లక్షలు, ఫహాద్ ఫాజిల్ రూ.25 లక్షలు, కమల్ హాసన్ రూ. 25 లక్షలు, విక్రమ్ రూ.20 లక్షలు, రష్మిక రూ.10 లక్షల విరాళం ప్రకటించారు. మరోవైపు నటుడు మోహన్‌లాల్ స్వయంగా సహాయక చర్యల్లో పాల్గొన్నారు. తాను వ్యవస్థాపకుడిగా ఉన్న విశ్వశాంతి ఫౌండేషన్ ద్వారా రూ. 3 కోట్ల విరాళం బాధితుల కోసం ఇస్తున్నట్టు తెలిపారు.




## భారత్‌లో ప్రసారం లేకుండా.. మరోమారు ఓటిటిలోకి అన్నపూరణి

అగ్ర కథానాయిక నయనతార ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'అన్నపూరణి' నీలేశ్ కృష్ణ దర్శకత్వంలో తెరకెక్కింది. ఈ సినిమాలోని కొన్ని సన్నివేశాల విషయంలో వివాదం తలెత్తడంతో ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్ నుంచి దీనిని తొలగించిన విషయం తెలిసిందే. దాదాపు ఏడు నెలల తర్వాత ఇప్పుడీ చిత్రం తిరిగి ఓటీటీ స్ట్రీమింగ్‌కు సిద్ధమైంది. సింప్లీ సౌత్ అనే ఓటీటీ ప్లాట్‌ఫామ్ వేదికగా ఆగస్టు 9 నుంచి ఇది స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ సదరు సంస్థ సోషల్‌మీడియాలో పోస్ట్ పెట్టింది. 'అన్నపూరణి ఈజ్ బ్యాక్. భారతదేశాన్ని మినహాయించి ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులకు ఆగస్టు 9 నుంచి ఇది అందుబాటులో ఉండనుందని పేర్కొంది. అయితే, ఇక్కడ రిలీజ్ చేయకపోవడానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. నయనతార 75వ చిత్రంగా 'అన్నపూరణి' విడుదలైంది. 'ది గాడెస్ ఆఫ్ ఫుడ్' అనేది ట్యాగ్ లైన్. లేడీ ఓరియెంటెడ్ మూవీగా తెరకెక్కిన ఈ చిత్రంలో సత్యరాజ్, జై కీలక పాత్రలు పోషించారు. సంప్రదాయ కుటుంబంలో జన్మించిన అమ్మాయి.. చెఫ్‌గా ఎదగాలనే తన కలను ఎలా సాకారం చేసుకుంది? అనే కథాంశంతో దీనిని రూపొందించారు. థియేటర్లలో మిశ్రమ స్పందనలు సొంతం చేసుకొంది. జనవరి నెలలో నెట్‌ఫ్లిక్స్‌లో విడుదల కాగా.. ఇందులోని కొన్ని సన్నివేశాలు మత విశ్వాసాలను దెబ్బతీసేలా ఉన్నాయంటూ పలువురు అభ్యంతరాలు వ్యక్తంచేశారు.



## సీనియర్ ఆటగాడిని నెత్తిన పెట్టుకున్నారు

### కేఎల్ రాహుల్ పై మాజీ క్రికెటర్ల విమర్శలు

శ్రీలంకతో టి20 సిరీస్ గెలిచిన టీమ్ ఇండియా.. ప్రస్తుతం వన్డే సిరీస్ ఆడుతోంది. తొలి వన్డే టై అయింది. రెండవ వన్డే లో ఓటమిపాలైంది. దీంతో భారత్ చేతిలో నుంచి సిరీస్ తప్పిపోయే ప్రమాదం పొంచి ఉంది. ఈ నేపథ్యంలో బుధవారం జరిగే మూడో మ్యాచ్ లో టీమిండియా కచ్చితంగా గెలవాల్సిన అవసరం ఉంది. గెలిస్తేనే రోహిత్ సేనకు పరువు దక్కుతుంది. లేకుంటే శ్రీలంక టి20 సిరీస్ లో ఎదురైన ఓటమికి బదులు తీర్చుకున్నట్టవుతుంది. అయితే ఈ మ్యాచ్లో టీమిండియా గెలవాలి అంటే కీలకమైన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. ముఖ్యంగా జట్టుకు భారమైన ఆటగాళ్లను దూరం పెట్టాల్సి ఉంది. ఈ మ్యాచ్లో టీమిండియా గెలవాల్సిన అవసరం ఉంది కాబట్టి.. కచ్చితంగా జట్టులో కీలక ఆటగాడు కేఎల్ రాహుల్ కు ఉద్వాసన పలకాల్సిందేనని సీనియర్ ఆటగాళ్లు అంటున్నారు. కేఎల్ రాహుల్ రెండవ వన్డేలో 0 పరుగులకే అవుట్ అయ్యాడు. అభిమానుల ఆశలు నిరాశ చేస్తూ పెవిలియన్ చేరుకున్నాడు. దీంతో ఆ మ్యాచ్లో భారత్ ఓడిపోవాల్సి వచ్చింది. వాస్తవానికి రాహుల్ కనుక మెరుగైన ఇన్నింగ్స్ ఆడి ఉంటే భారత జట్టు పరిస్థితి మరో విధంగా ఉండేది. కేఎల్ రాహుల్ మొదటి వన్డేలో 31 రన్స్ చేశాడు. రెండవ వన్డేలో గోల్డెన్ డక్ గా వెనుతిరిగాడు. వాస్తవానికి రాహుల్ చాలా కాలం తర్వాత జట్టులోకి పునరాగమనం చేశాడు. ఐపీఎల్ లో ఆశించినంత స్థాయిలో అతడు ప్రదర్శన చేయలేకపోయాడు. దీంతో అతనికి టి20 వరల్డ్ కప్ లో అవకాశం లభించలేదు. శ్రీలంకతో జరిగిన టి20 సిరీస్ కి అతనికి ఎంట్రీ దొరకలేదు. వన్డే సిరీస్ లో మాత్రం అతడికి అవకాశం లభించింది. మొదటి వన్డేలో 31 రన్స్ చేసిన అతడు, రెండవ వన్డేలో 0 పరుగులు చేసి తీవ్రంగా నిరాశపరిచాడు. అయితే అతడిని మూడవ వన్డే నుంచి తప్పించాలని సీనియర్ క్రికెటర్లు అంటున్నారు. శివం దుబే కూడా రెండవ వన్డేలో సున్నా పరుగులకే అవుట్ కావడంతో.. అతడి స్థానంలో రియాన్ పరాగ్ ను తీసుకుంటున్నారని వార్తలు వస్తున్నాయి. ఇదే సమయంలో కేఎల్ రాహుల్ ను కూడా పక్కనపెట్టి అతడి స్థానంలో మరో ఆటగాడికి అవకాశం కల్పించాలని సీనియర్ క్రికెటర్లు కోరుతున్నారు. కేఎల్ రాహుల్ స్థానంలో స్థిరంగా ఆడగలిగే బ్యాటర్ కు అవకాశం ఇవ్వాలని మాజీ క్రికెటర్లు కోరుతున్నారు." అతడు స్పిన్ బౌలింగ్ లో తడబడుతున్నాడు. మెరుగ్గా బ్యాటింగ్ చేయలేకపోతున్నాడు. మిడిల్ ఆర్డర్ అంటే జట్టుకు వెన్నెముకలాగా ఉండాలి. రోహిత్ మెరుగైన ఆరంభాలు ఇస్తున్నప్పటికీ.. వాటికి స్థిరత్వం తీసుకురావడంలో రాహుల్ విఫలమవుతున్నాడు. మిగతా ఆటగాళ్లు విఫలమవుతున్నప్పటికీ రాహుల్ నిలబడాల్సి ఉండేది. కానీ అతడు కూడా తడబడుతున్నాడు. అంతటి సీనియర్ ఆటగాడు రెండవ వన్డేలో 0 పరుగులకు అవుట్ కావడం నిరాశ కలిగించింది. అతడు గనుక ఆడి ఉంటే బాగుండేదని" మాజీ క్రికెటర్లు అంటున్నారు. రాహుల్ వల్ల రిషబ్ పంత్ ను జట్టుకు దూరం చేశారు. అతడిని గనుక ఆడించి ఉంటే భారత్ కచ్చితంగా సిరీస్ గెలిచి ఉండేదని సీనియర్ క్రికెటర్లు అభిప్రాయపడుతున్నారు. మరో వైపు తొలి వన్డే టై కాగా, రెండవ వన్డేలో టీమిండియా 32 పరుగుల తేడాతో ఓడిపోయింది.. సిరీస్ 1–0 తో వెనుకబడిపోయింది.



## కేఎల్ రాహుల్, అర్ష్‌దీప్ సింగ్‌ను పక్కన పెట్టాం: రోహిత్ శర్మ


మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా భారత్‌తో జరుగుతున్న చివరి వన్డేలో శ్రీలంక టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. పిచ్ కండిషన్స్ నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నానని శ్రీలంక కెప్టెన్ చరిత్ అసలంక అన్నాడు. 'మేం ముందుగా బ్యాటింగ్ చేస్తాం. పిచ్ గత రెండు వన్డేల మాదిరే ఉండనుంది. జట్టులో ఒక మార్పు చేశాం. అకిలా ధనుంజయ స్థానంలో తీక్షణ వచ్చాడు. ఈ సిరీస్‌లో ఇప్పటి వరకు మా కుర్రాళ్లు అద్భుత ప్రదర్శన కనబర్చారు. ప్రస్తుతం మేం మెరుగైన స్థితిలో ఉన్నాం. ఈ వికెట్‌పై మా వాళ్లు ఎవరైనా 100 చేస్తే చూడాలని ఉంది.'అని అసలంక చెప్పుకొచ్చాడు. మరోవైపు ఈ సవాల్‌ను స్వీకరిస్తున్నామని టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తెలిపాడు. 'ఇప్పటికే ఈ వికెట్‌పై చాలా ఆడాం. గత రెండు మ్యాచ్‌ల్లో అనేక సవాళ్లను ఎదుర్కొన్నాం. బ్యాట్, బంతితో మేం చేయాలనేదానిపై మాకు స్పష్టత ఉంది. మా తప్పిదాలను మేం గుర్తించాం. మా విజయానికి కావాల్సింది ఏంటో తెలుసుకున్నాం.ప్రత్యర్థి అద్భుత ప్రదర్శన కనబర్చినప్పుడు వారికి క్రెడిట్ ఇవ్వాలి. వాళ్లు మా కంటే మెరుగైన ప్రదర్శన చేశారు. జట్టులో రెండు మార్పులు చేశాం. కేఎల్ రాహుల్, అర్ష్‌దీప్ సింగ్ స్థానాల్లో రిషభ్ పంత్, రియాన్ పరాగ్ వచ్చారు. పిచ్ కండిషన్స్ నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నాం.'అని రోహిత్ శర్మ చెప్పుకొచ్చాడు. ఈ మూడు వన్డేల సిరీస్‌లో తొలి మ్యాచ్ టై కాగా.. రెండో మ్యాచ్‌లో శ్రీలంక 32 పరుగుల తేడాతో గెలిచింది. ఈ విజయంతో 1–0తో ఆధిక్యంలో నిలిచింది. తాజా మ్యాచ్‌లో ఆ జట్టు విజయం సాధిస్తే సిరీస్ కైవసం చేసుకుంటుంది. ఓడితే మాత్రం సమం అవుతోంది.

# వినేశ్ ఫొగాట్‌పై అనర్హత వేటు

### భారత రెజ్లర్ కు చేజారిన పతకం

### అనర్హతపై ఫొగాట్ కు బాసటగా నిలిచిన ప్రధాని

పారిస్ ఒలింపిక్స్‌లో రెజ్లింగ్ ఫైనల్‌కు చేరిన భారత రెజ్లర్ వినేశ్ ఫొగాట్ అనర్హతకు గురయ్యారు. మహిళల ఫ్రీస్టయిల్ 50 కేజీల విభాగంలో ఫైనల్‌కు చేరిన వినేశ్ ఫొగాట్, అధిక బరువు కారణంగా ఫైనల్ పోటీకి అనర్హురాలిగా ప్రకటించారని ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ వెల్లడించింది. వినేశ్, మహిళల రెజ్లింగ్ ఫ్రీస్టయిల్ 50 కేజీల విభాగంలో పోటీపడుతున్నారు. ఈ వెయిట్ కేటగిరీలో ఉండాల్సిన బరువు కన్నా వినేశ్ 100 గ్రాములు అధిక బరువు ఉన్నట్లు వార్తా సంస్థ ఏఎన్ఐ తెలిపింది. మంగళవారం రాత్రి జరిగిన సెమీస్‌లో గెలిచిన వినేశ్ ఫైనల్స్‌కు చేరారు. వినేశ్ అనర్హతకు గురవ్వడంతో ఈ ఈవెంట్‌లో స్వర్ణం లేదా రజతం సాధించాలన్న భారత ఆశలకు గండిపడింది. రెజ్లింగ్ 50 కేజీ విభాగంలో వినేశ్ ఫొగాట్ అనర్హతకు గురవ్వడం విచారంగా ఉందని భారత ఒలింపిక్ సంఘం ట్వీట్ చేసింది. రాత్రంతా టీమ్ మొత్తం కృషి చేసినప్పటికీ, ఆమె ఉదయానికి 50 కేజీల కంటే కొన్ని గ్రాములు ఎక్కువ బరువు తూగారని పేర్కొంది. ప్రస్తుతానికి ఏమీ చెప్పలేమని, వినేశ్ ప్రైవసీని అందరూ గౌరవించాలని విజ్ఞప్తి చేసింది. రెజ్లర్ బజరంగ్ పునియా బుధవారం ఉదయం బీబీసీ ప్రతినిధి అభినవ్ గోయల్‌తో మాట్లాడుతూ, వినేశ్ ఫొగాట్ బరువు గురించి ఆందోళన వ్యక్తం చేశారు. "ఏ ప్లేయర్ కూడా ముందుగా సంబరాలు చేసుకోరు. ముందుగా బరువు తగ్గించుకోవాలి. 50 కేజీల లోపు బరువు తగ్గడం చాలా కష్టం. అబ్బాయిలు త్వరగా బరువు తగ్గుతారు. అబ్బాయిలకు ఎక్కువగా చెమటలు పడతాయి. బరువు తగ్గడం అమ్మాయిలకు చాలా కష్టం. బరువును 50 కేజీల కంటే తక్కువకు తీసుకురావడానికి వారు చాలా కష్టపడాలి" అని పునియా అన్నారు. "గత ఆరు నెలలుగా నిరంతరం ఆమె బరువు తగ్గడానికి కష్టపడుతున్నారు. నీళ్లు, ఒకట్రెండు రోటీలు మాత్రమే తింటున్నారు. బరువు తగ్గడం చాలా కష్టం" అని పునియా చెప్పారు.వినేశ్ ఫొగాట్ అక్కడివరకు చేరడమే మాకు పతకంతో సమానం అని బజ్‌రంగ్ పునియా అన్నారు. వినేశ్ అనర్హతపై భారత ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. "వినేశ్, మీరు చాంపియన్‌లకే చాంపియన్" అంటూ ఆయన 'ఎక్స్' (ట్విటర్)లో పేర్కొన్నారు. "మీరు భారత్‌కు గర్వకారణం. దేశంలోని ప్రతీ ఒక్కరికీ స్ఫూర్తి. ఈరోజు ఎదురైన ఎదురుదెబ్బ ఎంతో బాధాకరం. ఇప్పుడు నేను అనుభవిస్తున్న బాధను మాటల్లో చెప్పలేకపోతున్నా. అదే సమయంలో మీరు సవాళ్లకు ఎదురొడ్డి నిలుస్తారని నాకు బాగా తెలుసు. మీ స్వభావమే అది. మీరు మళ్లీ పుంజుకుంటారని నా విశ్వాసం. మేమంతా నీ వెంటే ఉన్నాం" అని పేర్కొన్నారు. వినేశ్ అనర్హతపై భారత ఒలింపిక్ సంఘం (ఐఓసీ) అధ్యక్షురాలు పీటీ ఉషతో మాట్లాడిన ప్రధాని మోదీ, ఆమె నుంచి ప్రాథమిక సమాచారాన్ని తెలుసుకున్నారని వార్తాసంస్థ ఏఎన్ఐ తెలిపింది. ఈ వ్యవహారంలో ప్రస్తుతం భారత్ ముందున్న అవకాశాలేంటో ఆమెను అడిగి తెలుసుకున్నట్లు చెప్పింది.





## నీరజ్ చోప్రా స్వర్ణం గెలిస్తే అభిమానికి 1,00,089 బహుమతిగా ఇస్తా

### రిషబ్ పంత్ సంచలన ప్రకటన

భారత గోల్డెన్ బాయ్ నీరజ్ చోప్రా మంగళవారం పారిస్ ఒలింపిక్స్‌లో తన ఈవెంట్‌ను ఘనంగా ప్రారంభించాడు. క్వాలిఫికేషన్ రౌండ్‌లో టోక్యో ఒలింపిక్స్ స్వర్ణ పతక విజేత నీరజ్ చోప్రా 89.34 మీటర్లు జావెలిన్ విసిరి ఫైనల్‌కు చేరాడు. ఈ సీజన్‌లో అతని అత్యుత్తమ త్రో ఇదే. దీనిపై భారత క్రికెట్ జట్టు స్టార్ వికెట్ కీపర్, బ్యాట్స్‌మెన్ రిషబ్ పంత్ ఓ పెద్ద ప్రకటన చేశాడు. భారత జట్టు స్టార్ క్రికెటర్ రిషబ్ పంత్ సంచలన ప్రకటన చేశాడు. ఫైనల్‌లో నీరజ్ చోప్రా భారత్‌కు బంగారు పతకాన్ని గెలిస్తే.. ఓ లక్కీ అభిమానికి 1,00,089 రూపాయల మొత్తాన్ని బహుమతిగా ఇస్తానని ప్రకటించాడు. అలాగే 10 విమానం టికెట్లు ఇస్తానని ట్వీట్‌లో రాశాడు. మ్యాచ్ అనంతరం అధికారిక బ్రాడ్‌కాస్టర్‌తో మాట్లాడిన నీరజ్.. నాతో ఎప్పటికీ ఈ చొరవ ఉంటుంది. రాబోయే తరానికి స్ఫూర్తి లభిస్తుంది.. నాకు ఇంతకంటే పెద్ద గోల్ ఏమీ లేదని భావిస్తున్నాను. నీరజ్ చేయగలిగితే.. మనం కూడా చేయగలం అని నమ్ముతారు. ఎందుకంటే నేను కూడా ఓ సాధారణ కుటుంబం నుండి వచ్చాను. నేను పారిస్‌కు వచ్చిన పని పూర్తిచేస్తానని వ్యాఖ్యానించాడు.


PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG,ON BEHALF OF IRS PUBLICATIONS.13-2-819-2 RAMBOW RESIDENCE,RTC BUS STAND ROAD. SRINIVASA NAGAR ANANTAPUR,ANDHRA PRADESH-515001. GSTIN:37AAJF15233N1ZY.TEL:7672042522.VIJ ADDRESS:SHEETAL APARTMENT,TF2 DR NO:39-2-15/IE VIJAYAWADA-10.CHIEF EDITOR MD. SHAFEE AHAMED, MOB NO:9948461699.-EDITOR-M.IRSHAD BAIG.CELL: 918500425222 (FOUNDER- N.ARIF ALI).



## ప్రవీణ్ కు సత్కారం

**తిరుపతి ప్రతినిధి(సూర్య వాస్తవం):** ఫ్రాన్స్, జర్మనీ, నెదర్లాండ్, గ్రీస్, స్పెయిన్, ఇటలీ వంటి 25 దేశాలు పర్యటించి స్వదేశానికి విచ్చేన అలిండియా క్రిస్టియన్ చర్చెస్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ ను బుధవారం కౌన్సిల్ జాతీయ అధ్యక్షుడు బిషప్ మోహన్ దాస్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సత్కరించి అభినందించారు. ఈమేరకు ఓ ప్రైవేటు హోటల్లో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఎలమంచిలి ప్రవీణ్ ను ఘనంగా సత్కరించి అభినందించారు. ఈసందర్భంగా డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ మాట్లాడుతూ తమిళనాడు సీఎం స్టాలిన్ ఆలిండియా క్రిస్టియన్ చర్చెస్ కౌన్సిల్ జాతీయ అధ్యక్షుడు బిషప్ మోహన్ దాస్ సేవలను గురించి ఆయనకు మైనారిటీ బోర్డు సభ్యుడిగా అవకాశం కల్పించడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ జరాల్డ్ ఆలిండియా మైనారిటీ అధ్యక్షుడు, ఫాస్టర్ నాథన్ మోసెస్, కో ఆర్డినేటర్ బిషప్ టైటస్ సమాధానం, ఆలిండియా లీఫ్ జాయింట్ సెక్రటరీ బిషప్ పాల్ జ్ఞానం, బిషప్ మోసెస్ పాల్గొన్నారు.

## బలహీనంగా ఉన్న వారే మత్తు పదార్థాలకు అలవాటు పడతారు : ప్రిన్సిపాల్



**తిరుపతి ప్రతినిధి(సూర్య వాస్తవం):** సమాజంలో బలహీనంగా ఉన్న వారే మత్తు పదార్థాలు అలవాటు పడతారని శ్రీ పద్మావతి డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి నారాయణమ్మ పేర్కొన్నారు. శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ కళాశాలలో యాంటీ ర్యాగింగ్ ఆంటీ టాక్స్ కమిటీ ఆధ్వర్యంలో రాజేశ్వరి మూర్తి సమావేశ మందిరంలో "మద్యపానం మత్తు పదార్థాల నిషేధం" అంశంపై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి. నారాయణమ్మ మాట్లాడుతూ విద్యార్థులు చదువుపైశ్రద్ధ వహించి ఇటువంటి దుర్వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. సిమ్స్ సైక్రియాటిస్ట్ డాక్టర్ దుర్గాంజలి మాట్లాడుతూ.. మత్తు పదార్థాలకు అలవాటు పడటానికి కారణాలు ఏవైనా దాని వలన ఎన్నో నష్టాలు, శరీరంపై సైడ్ ఎఫెక్ట్స్ ఉన్నాయని వెల్లడించారు. ఇటీవల కాలంలో కొందరు మహిళలు కూడా ఇలాంటి దుర్వ్యసనాల విషయంలో పోటీ పడుతున్నారని చెప్పడానికి ఆవేదన చెందుతున్నానన్నారు. పాస్ కౌన్సిలర్ బాలస్వామి నాయక్ మాట్లాడుతూ.. ప్రతిరోజు ఎందరో వ్యక్తులు తాగి వాహనాలు నడపడం వల్ల ఎదుటివారి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని తద్వారా కుటుంబాన్ని రోడ్డు పాలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అపర్ణాదేవి, యాంటీ ర్యాగింగ్ కమిటీ కన్వీనర్ హేమలత, భద్రమణి, ఉమా రాణి, వసుధా, జ్యోతి, విద్యుల్లత, శిరీష, సరిత, జయశ్రీ, లక్ష్మీ సంధ్యా, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## మురళికి టీడీపీ నేతల నివాళి



**తిరుపతి ప్రతినిధి(సూర్య వాస్తవం):** మండలంలోని అనుపల్లి పంచాయతీ నూతుగుం టపల్లి గ్రామానికి చెందిన బీగాల మురళి (57) మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. బీగాల మురళి చంద్రగిరి గ్రామ పంచాయతీ నందు మేస్త్రిగా పనిచేసేవారు. విషయం తెలుసుకున్న రామచంద్రాపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమల రెడ్డి పార్టీ నాయకులతో కలిసి బుధవారం ఉదయం మృతుని స్వగ్రామం నూతుగుంటపల్లి గ్రామానికి చేరుకొని మురళి భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబాన్ని ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బిందు మాధవి, బీగాల అరుణ, ఎద్దుల సుబ్రహ్మణ్యం రెడ్డి, బండి విజయ్ కుమార్ రెడ్డి, గజ్జెల మహేష్, బొడ్డు మధుసూదన్ రాయల్, పంతల వెంకటేష్ నాయుడు, జవ్వాది ప్రకాష్ను, దేవరాజు రెడ్డి, బండి రమణారెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా ఆండాళ్ అమ్మ వారి శాత్తుమొర



**తిరుపతి ప్రతినిధి(సూర్య వాస్తవం):** శ్రీ గోవిందరాజ స్వామి వారి ఆలయంలో శ్రీ ఆండాళ్ అమ్మవారి తిరువడిపురం ఉత్సవం ముగింపు బుధవారం ఘనంగా శాత్తుమొర జరిగింది. ఇందులో భాగంగా ఉదయం శ్రీగోవిందరాజ స్వామివారు, శ్రీఆండాళ్ అమ్మవారి ఉత్సవ మూర్తులకు స్నపనతిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం 4 గంటలకు శ్రీ గోవిందరాజ స్వామి వారు, శ్రీఆండాళ్ అమ్మవారిని అలిపిరికి ఊరేగింపుగా తీసుకెళ్లి అక్కడ ఆస్థానం నిర్వహించారు. అనంతరం అలిపిరి నుండి గీతా మందిరం, రామనగర్ క్వార్టర్స్, వైఖానసాచార్యుల వారి ఆలయం, ఆర్ఎస్ మాడ వీధి, చిన్న జీయర్ మఠం మీదుగా ఊరేగింపు తిరిగి ఆలయానికి చేరుకోనున్నది. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్ద జీయర్ స్వామి, చిన్న జీయర్ స్వామి, ఆలయ డెప్యూటీ ఈవో శాంతి, ఏఈవో మునికృష్ణా రెడ్డి, సూపరింటెండెంట్లు నారాయణ, మోహన్ రావు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ధనంజయ పాల్గొన్నారు.



# స్కూళ్లు, కాలేజీల వద్ద నిఘా..

**- మత్తు పదార్థాలు అమ్మకాలు నిషేధం..**
**- డిఎస్పి కొండయ్య నాయుడు...**



**మదనపల్లె క్రైమ్ సూర్య వాస్తవం :** స్కూళ్లు, కాలేజీల వద్ద నిఘా పెంచి గంజాయి మత్తు పదార్థాలు అమ్మకాలను నిషేధిస్తున్నట్లు మదనపల్లె డి.ఎస్.పి డి.కొండయ్య నాయుడు స్పష్టం చేశారు. డీఎస్పీ కార్యాలయంలో బుధవారం ఉదయం మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడుతూ.. యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మదనపల్లె లో పోలీసులు స్పెషల్ డ్రైవ్స్ నిర్వహించనున్నట్లు తెలిపారు. స్కూల్లో కళాశాలల పరిసరాలలో సిగరెట్లు గంజాయి మత్తు పదార్థాలు అమ్మకాలను పూర్తిగా నిషేధించినట్లు పేర్కొన్నారు. ఎవరైనా చట్ట విరుద్ధంగా అమ్మకాలు సాగిస్తూ పట్టుపడితే వారి పైన క్రిమినల్ కేసులో నమోదు చేస్తామని వ్యాపారులను హెచ్చరించారు. ముఖ్యంగా డ్రగ్స్ మత్తు పదార్థాలకు బానిసైన విద్యార్థులకు మొదటి దశ కౌన్సిలింగ్ రెండవ దశలో తల్లిదండ్రులను పిలిపించి వార్నింగ్ ఇప్పించడం మూడవసారి కేతువు నమోదు చేసి జైలుకు పంపించడం చేస్తామని పేర్కొన్నారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్యలను విడుదల వారీగా పరిష్కరిస్తామని చెప్పారు. మైనర్లు వాహనాలు నడప కుండా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. మీడియా ముసుగులు పోలీస్ స్టేషన్ల వద్ద దందాలు చేస్తున్నారని ఇకపై అలాంటి వాటిని ఉపేక్షించమని తెలిపారు. కొందరు కుల సంఘాలు పోలీస్ స్టేషన్లను ఆసరాగా చేసుకుని పంచాయతీలు సెటిల్మెంట్లు చేసి దంతాలు చేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు. అలాంటి వారిని పోలీస్ స్టేషన్ పరిధిలో కూడా రానివ్వమని హెచ్చరించారు. వచ్చి సెటిల్మెంట్లు దండాలు చేస్తే వారి పైన క్రిమినల్ కేసులు చేసి బొక్కలో చూస్తామన్నారు. భూ కబ్జాల పైన ప్రత్యేక దృష్టి సారించామన్నారు. సబ్ కలెక్టరేట్లో ఫైళ్ల దిద్దం అనంతరం ప్రభుత్వం సీరియస్ గా వ్యవహరిస్తోందన్నారు. భూ కబ్జాలు తంతాలపై తమ దృష్టికి వస్తే వెంటనే రెవెన్యూ అధికారులతో సంప్రదించి వాస్తవాలను సేకరించిన పితప్ప నిందితులపై కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# డబ్బు కొట్టు... సీటు పట్టు..!



**- గురుకులం సీట్లను హాట్ కేకుల్లా అమ్మేసిన డి సి ఓ..?**
**- కంప్యూటర్ ఆపరేటర్ను వారధిగా పెట్టుకుని రూ. 25 వేల నుండి 50 వేల వరకు వసూలు...**
**- చేతివాటం ప్రదర్శించిన దళారులు..**
**- విచారణ జరిపించాలని పట్టుబడుతున్న దళిత సంఘాల నేతలు**



**అనంతపురం టౌన్, (సూర్య వాస్తవం):** పేద విద్యార్థులకు మంచి వసతితో అత్యుత్తమ విద్య అందించాలన్న సంకల్పంతో ఏర్పాటుచేసిన గురుకులాలు కొందరికి ఆదాయమనరుగా మారిపోయాయి. కంచే చేను మేసిన చందంగా అదే శాఖలో పనిచేస్తున్న కొందరు అధికారులు అనర్హులకు సైతం అడ్డదారుల్లో సీట్లను కట్టబెట్టిన వైనం తీవ్ర ఆరోపణలకు దారితీస్తోంది. గురుకులాల్లో సీట్లు పొందాలంటే డబ్బు కొట్టు.. సీటు పట్టు.. ఇదొక్కటే తారక మంత్రం. అనంతపురం జిల్లాలో ఆరు ఎస్టి గురుకులాల్లో 720, 5 బీసీ 1,880, 9 ఎస్సీ 5,280, 3 ఏపీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో 1560 సీట్లు ఉన్నాయి. వీటికి ప్రవేశ పరీక్ష నిర్వహించిన అనంతరం కౌన్సిలింగ్ ద్వారా సీట్లను భర్తీ చేస్తారు. భర్తీ కాకుండా పరీక్షకు హాజరైన విద్యార్థులకు కేటాయిస్తారు. ఈ క్రమంలో తల్లిదండ్రుల ఆర్థిక స్తోమతను కూడా పరిగణలోకి తీసుకుంటారు. అయితే.. నియమ నిబంధనల ప్రకారం జరిగితే తమకేమి లబ్ధి చేకూరుతుందని అనుకుంటారు ఏమో కానీ.. డిసిఓ మురళీకృష్ణ కంప్యూటర్ ఆపరేటర్ను వారధిగా పెట్టుకుని దళారుల ద్వారా బహిరంగ వసూళ్లకు పాల్పడినట్లు దళిత సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఒక్కో సీటు రూ. 25 వేలకు పై మాటే అంటే ఎంత మొత్తంలో అవినీతి జరిగిందో అవగతం చేసుకోవచ్చు. తాజాగా భర్తీ చేసిన పైరవీ సీట్ల ను రీ కాల్ చేసి, అర్హత ప్రామాణికంగా సీట్లను భర్తీ చేయాలని దళిత సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు. మరి జిల్లా కలెక్టర్ ఈ విధమైన చర్యలు తీసుకుంటారా... అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులపై విచారణ జరిపిస్తారా లేదా వేచి చూడాలి.

# డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలి : డాక్టర్ మల్లికార్జున్




**తిరుపతి ప్రతినిధి(సూర్య వాస్తవం):** నికోటిన్, కొకైన్, బ్రౌన్ షుగర్ వంటి డ్రగ్స్ కు యువత దూరంగా ఉన్నప్పుడే ఆరోగ్యకరమైన సమాజాన్ని మనం నిర్మించుకోగలమని ఎస్వీ మెడికల్ కాలేజీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ మల్లికార్జున్ సూచించారు. ఎస్వీ సంగీత నృత్య కళాశాలలో బుధవారం పొగాకు, డ్రగ్స్ నిర్మూలన అనే అంశంపై విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. పొగాకు, గంజాయి, మద్యం వంటి డ్రగ్స్ మన దేశంలో అధికంగా వాడబడుతున్నాయని, యవ్వన దశలో ఈ డ్రగ్స్ కు బానిసలుగా మారుతున్న వారి సంఖ్య రోజు రోజుకి పెరుగుతోందని వివరించారు. ప్రతి విద్యాసంస్థలో డ్రగ్స్ నిర్మూలన పట్ల అవగాహన సదస్సులను ఏర్పాటు చేయడం ద్వారా యువతలో పరివర్తన తీసుకురావచ్చని అభిప్రాయపడ్డారు. డాక్టర్ ముకుంద నాయుడు మాట్లాడుతూ.. డ్రగ్స్ కు బానిసలైన వారిని సాధారణ స్థితికి తీసుకురావడానికి మందులతో పాటు మానసిక వైద్యం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు డ్రగ్స్ కు బానిసలైన వారిలో పరివర్తన తీసుకురావడానికి డి అడిక్షన్ సెంటర్లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఉమా ముద్దు బాల మాట్లాడుతూ చిన్న వయస్సు నుంచి సంగీతం నేర్చుకోవడం ద్వారా ఆధ్యాత్మిక చింతన, క్రమశిక్షణ అలవడుతుందని డ్రగ్స్ కు దూరంగా ఉండే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. డ్రగ్స్ విషయంలో తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలని పిల్లలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వారు చెడు మార్గంలోకి వెళ్లకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనుసంధానకర్త, వైలన్ విభాగాధిపతి డాక్టర్ కె. వి. కృష్ణ మాట్లాడుతూ డ్రగ్స్ కు బానిసలైన వారికి మ్యూజిక్ థెరపీ చేయడం ద్వారా ముందుగా వారి మానసిక స్థితిని అదుపులోకి తీసుకురావచ్చని పేర్కొన్నారు. మృదంగ విభాగాధిపతి తిరుపతి ఎం. సుధాకర్, వీణ విభాగాధిపతి యాళ్ల శ్రీవాణి, సీనియర్ ఫ్యాకల్టీ డాక్టర్ కె. వందన, ఎస్వీ నాదస్వర, డోలు పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఎం ఆదేశాలతో హార్సిలీ హిల్స్‌లో పర్యాటకంపై ప్రత్యేక దృష్టి

**-జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**



**మదనపల్లె సూర్య క్రైమ్ వాస్తవం న్యూస్ :** మదనపల్లె లోని హార్సిలీ హిల్స్ పర్యాటక కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మరియు జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. అన్నమయ్య జిల్లాలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయుటకు ఈ రంగంలో ఎన్నో ఉపాధి అవకాశాలు ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు విజయవాడలో ఈనెల 5న జరిగిన కలెక్టర్ల సదస్సులో పర్యాటక శాఖపై కలెక్టర్లు అందరూ ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఆయన ఆదేశాల మేరకు హార్సిలీ హిల్స్ ఒక పర్యాటక హబ్‌గా తయారు చేయబోతు న్నామన్నారు. హార్సిలీ హిల్స్ లో ఏడు నక్షత్రాల హోటల్‌ను ప్రభుత్వ మరియు ప్రైవేటు భాగస్వామ్యంతో ఒబెరాయ్ గ్రూప్ ఆఫ్ హోటల్స్ వారు నిర్మాణం చేయుటకు గాను సుమారు 20 ఎకరాల భూమిని పర్యాటక శాఖకు ప్రభుత్వం కేటాయించిందన్నారు. ఈ నేపథ్యంలో ఈ హోటల్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఈ భూమిని పరిశీలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘా స్వరూప్, జిల్లా పర్యాటక శాఖ అధికారి నాగభూషణం, ఏడి సర్వే జయరాజ్, తదితరులు పాల్గొన్నారు.



## ఎన్జీవోస్ రాష్ట్ర సభకు మంత్రి సత్య కుమార్ కు ఆహ్వానం



**తిరుపతి ప్రతినిధి(సూర్య వాస్తవం):** భారతీయ మజ్దూర్ సంఘ ఆధ్వర్యంలో సెప్టెంబర్ నెలలో నిర్వహించే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల ఎన్జీవోస్ మహా సంఘ్ రాష్ట్ర మహాసభకు ముఖ్యఅతిథిగా రావాలని రాష్ట్ర వైద్య విద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ ను ఆహ్వానించారు. ఈ మేరకు బుధవారం మంత్రిని కలిసి రాష్ట్ర కార్యదర్శులు లోవరెడ్డి, బిల్లే శీనప్పా ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా వారి సమస్యలు అడిగి తెలుసుకుని పేరు పేరునా పరిచయం మంత్రి చేసుకున్నారు. స్విమ్స్ పనిచేస్తున్న ఉద్యోగులను రేగ్యులరైజేషన్ చేయాలని, మెడికల్ కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ అంశాలు అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవోస్ మహా సంఘ్ రాష్ట్ర కన్వీనర్ కన్నెగంటి మురలీకృష్ణ, స్విమ్స్ ఉద్యోగులు స్వర్ణ లత, రాణి, నెల్లూరు మెడికల్ శేషయ్య, నూజివీడు కొయ్యల రవీ కుమార్ పాల్గొన్నారు.

## ప్రపంచానికి మోదీ ఓ దిక్సూచి



**తిరుపతి ప్రతినిధి(సూర్య వాస్తవం):** ప్రపంచానికి రాబోయే రోజుల్లో భారత్ ఓ దిక్సూచిగా మోది నాయకత్వంలో ఎదుగుతోందని రాయదుర్గం మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి అన్నారు. బుధవారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మీడియాతో మాట్లాడారు. మన భారతదేశ పూర్వీకులు అందించిన యోగాను మోదీ నాయకత్వంలో ప్రపంచానికి పరిచయం చేసి మన భారతదేశం విశ్వ విఖ్యాతగా పేరుగాంచిందన్నారు. మోదీ నాయకత్వంలో కాశ్మీర్ సమస్యను, జవాన్ల పింఛన్ సమస్య, అయోధ్య రామమందిరం నిర్మాణం సాకారం చేసుకున్నామన్నారు. ఒకే దేశం నినాదంలో అందరిని ఒక తాటిపై తీసుకొస్తున్న మోది హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ద్వారా ప్రతిష్టాత్మకంగా దేశ పౌరులు ప్రతి ఒక్కరిలో మన దేశ జాతీయ భావాలను నింపడానికి శ్రీకారం చుట్టారన్నారు. రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి రాష్ట్ర ప్రజలు తమ ఓటు ద్వారా 11 సీట్లు ఇచ్చి తగిన తీర్పు తెలిపినా, ఇంకా అధికార వ్యామోహంతో సీఎం కల్పించే భద్రతను తనకు కల్పించాలని కోర్టులను ఆశ్రయించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు చంద్రప్ప, నేతలు వరప్రసాద్, పెనుబాల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## దినేష్ జైన్ ను అభినందించిన పవన్ కళ్యాణ్



**తిరుపతి ప్రతినిధి(సూర్య వాస్తవం):** జనసేన పార్టీ నాలుగోవ విడత సభ్యత్వ నమోదులో తిరుపతికి చెందిన దినేష్ జైన్ ప్రతిభ కనబరిచి 1000 మందిని పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదును చేయించడంపై రాష్ట్ర ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా దినేష్ జైన్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే జనసేన పార్టీ సత్తాను చూసి ప్రజలు ఆకర్షితులై సభ్యత్వ నమోదుకు మక్కువ చూపారన్నారు.

## ఎస్వీయూ వాణిజ్య శాస్త్ర విభాగాధిపతిగా ఆచార్య కే. జయచంద్రారెడ్డి

**తిరుపతి ప్రతినిధి(సూర్య వాస్తవం):** శ్రీవేంకటేశ్వర యూనివర్సిటీ కామర్స్ విభాగాధిపతిగా ప్రొఫెసర్. కే. జయచంద్రా రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు పరిపాలన భవనం నుంచి ఉత్తర్వులు అందాయి. బుధవారం విభాగాధిపతి చాంబర్లో ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆచార్య జయచంద్రా రెడ్డిని మేనేజ్మెంట్ కళాశాల ప్రిన్సిపల్ వాణిజ్య విభాగం ఆచార్యులు పివి. నర్సయ్య, డీన్ ఫాకల్టీ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ ప్రొ. పి. మోహన్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ ప్రొ. ఎం. వెంకటేశ్వర్లుకి పూలమాల, శాలువాతో సత్కరించారు. టీచింగ్, నాన్ టీచింగ్, యూనివర్సిటీలోని పలువురు ఆచార్యులు, సిబ్బంది, పరిశోధకులు వాణిజ్య విభాగాధిపతిగా నియమితులైన జయచంద్రా రెడ్డికి పుష్ప గుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలిపారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆచార్య జయచంద్ర రెడ్డి మాట్లాడుతూ.. వర్సిటీలో వాణిజ్య శాస్త్రం శాస్త్ర విభాగ అభివృద్ధి కోసం అధ్యాపకులు, అకడమిక్ కన్సల్టెంట్లు, పరిశోధకులు, విద్యార్థులు బోధనేతర సిబ్బంది అందరి సహకారంతో కృషి చేస్తానన్నారు. విద్యార్థులు చక్కగా తరగతులకు హాజరై వాణిజ్య శాస్త్రంలోని వివిధ స్పెషలైజేషన్లలో సబ్జెక్టులలో పట్టు సాధించి ఉన్నత రంగాల్లో రాణించేందుకు కృషి చేయాలన్నారు. విభాగం తరపున ప్రత్యేకంగా క్యాంపస్ ప్లేస్మెంట్లు నిర్వహించేందుకు కృషి చేస్తానన్నారు.




పులివెందుల, వైజాగ్, అనంతపురం, హిందూపురం పట్టణాల్లో నిర్మిస్తున్న ఏపి హౌసింగ్ గృహాలకు,
మా బ్రిక్స్ సరఫరా చేశాము. మరియు పులివెందుల మెడికల్ కళాశాల భవనాల నిర్మాణానికి మా బ్రిక్స్(ఆర్‌బిఐ) ను
సరఫరా చేశాము. గన్నవరం, రేణిగుంట ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్టు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి, మరియు
కడప ఎయిర్‌పోర్టు పార్కింగ్ టైల్స్‌కు సరఫరా చేశామని తెలుపుటకు సంతోషిస్తున్నాము. కాంక్రీట్ బ్రిక్స్,
53 గ్రేడ్ ఓపిసి సిమెంట్‌తో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో
అధునాత సాంకేతిక పరిజ్ఞాంతో కూడిన మిషనరీతో మా వద్ద రోజుకు 50 వేల నుండి లక్ష బ్రిక్స్
పటిష్టమైన (3x4x9)-(6x8x12)-(6x8x16) (4x8x12)-(4x8x16) ఇంటర్ లాకింగ్ బ్రిక్స్, పార్కింగ్ టైల్స్,
పెవర్ బ్లాక్స్, కాంపౌండ్ వాల్ ప్లేట్స్, పోల్స్ తయారు చేసి మీరు కోరిన ప్రదేశానికి సప్లై చేయబడును.
ట్రాన్స్‌పోర్టు, లోడింగ్ అన్ లోడింగ్ సౌకర్యం కలదు. ఇంకా నిర్మాణ పనులకు కావలసిన మెటీరియల్
సెంటరింగ్, బార్బెండింగ్, స్టీల్ వర్క్ మరియు మ్యాన్ పవర్ సప్లై సౌకర్యము కలదు.
బ్రిక్స్ కావాల్సిన వారు
ఈ క్రింది నెంబర్లకు సంప్రదించండి.
సెల్ : 7672042522, 8500425222,
8500425111 .
Interlocking
Pavers
RBI
BRICKS
RELIABLE BRICK INDUSTRIES
ఇట్లు మీ....
మొగల్ ఇర్షాద్ బేగ్
కదిరి
సెల్ : 76720 42522, 85004 25222,
85004 25111